# పాపాలూ బాధ్యతలూ

గంధం యాజ్ఞవల్క్యశర్మ

ఓసారి ఎక్కడ నుండో తిరిగి రాగానే...

"అయ్యో! క్షణం ముందు రాకపోతివి నాయనా!" అంది అమ్మ.

"ఏం" అన్నట్టుగా చూశాను.

"సీతను చూచేవాడివి, ఇంతకు ముందే వెళ్ళింది"

"అంతే కదా!" అన్నట్లు చూసి బూట్లిప్పుకోవటంలో వుండిపోయాను.

"ప్రొద్దుటి నుండి ఇక్కడే వుంది. క్షణం ముందొచ్చినట్లైతే ఆ అమ్మాయిని చూచి వుండేవాడివి"

"పోనీలే ఇపుడా అమ్మాయిని చూడకుంటే పోయిందేముంది కనుక?" అంటూ నా గదిలోకి వెళ్ళాను.

"అలా అంటావేమిట్రా" అంటూ అమ్మా వచ్చింది నా వెంటే గదిలోకి. టేబిలు ముందు కుర్చీని ఫైల్సులో తలదూర్చపోతున్న నా ప్రక్కనే మరో కుర్చీలో కూర్చుంటూ...

"ఆ అమ్మాయిని చూస్తే అలా అనవు... ఎంతటి వినయపు బొమ్మనుకొన్నావు... పాపం!" అంది.

అమ్మ ఈ లోకంలో ఎవరిని చూసి 'పాపం' అనదో చెప్పటం కష్టం. గాంధీ మహాత్ముణ్ణి ఎవరో కాల్చి చంపారన్నాడు "అయ్యో! ఇదెక్కడి పాపంరా..." అంటూ కన్నీరు కార్చిందట. ఆ తరువాత గాంధీని చంపినవాణ్ణి 'ఉరి' తీశారన్నవాడు - "పాపం! ఆ జీవుడెంత అల్లాడిపోయాడో" అని కన్నీరెట్టుకుందట!

ఈ మధ్య అమ్మ దినచర్యలో 'సీత' విషయం చెప్పని రోజు..' పాపం! సీత'అవని రోజు లేదు. దాదాపు రెండు నెలల క్రిందటనుకొంటా మొదటిసారిగా సీత ప్రసక్తి తెచ్చింది అమ్మ. ఆ రోజు భోజనం చేస్తున్నాను-

"ఏమో అనుకున్నాను, సీత మంచిపిల్ల" అంది.

అమ్మకు మంచి పల్ల ప్రశంస మామూలే... అయినా 'సీత' అనే క్రొత్త పాత్రను ప్రవేశపెట్టడంతో ఆ ప్రశంసను కొంత ఖాతరు చేయవలసి వచ్చింది.

"పాపం! ఇట్టే కలిసిపోయే రకం... ఎంత కలుపుగోలుతనం... ఎంత చొరవ... అలా అన్నానని వెకిలి... తకిలి రకం కాదు... ఎంతో మర్యాద... మట్టు గల పిల్ల"

ఉపోద్ఘాతం తర్వాత అసలు విషయం వుంటుంది కాబట్టి ఎలాంటి ఎదురుప్రశ్న వేయకుండా వుండిపోయాను.

"నా కెంత కాలక్షేపం అనుకున్నావు. నీ దారిన నీవు వెళతావు. ఒంటరిగా బిక్కు బిక్కు మంటూ కూచోవాలి. నిజంగానే ఆ పిల్లే లేకుండా ఎలా గడుచునో నాకు ఈ నట్టడవి లో."

'నట్టడవి' అనే పదానికి ఆంధ్ర భాషలో ఎలాంటి స్థానముందో నాకు తెలియదు. అది 'సంధో', 'సమాసమో' కూడా తెలియదు. ఆ మాటకొస్తే అమ్మకూ తెలియదనుకొంటాను. కాని రోజుకు అమ్మ ఆ పదాన్ని వీలయినన్ని ఎక్కువసార్లు పని కట్టుకొని ప్రయోగిస్తోంది ఈ మధ్య.

నేను ఉద్యోగం చేస్తున్నది 'మార్కొండు గుట్ట' అనే అడవి ప్రదేశమనీ, దీనికి నాగరిక మానవ ప్రపంచంతో అట్టే సంబంధ బాంధవ్యాలు లేవనీ... 'నేనెక్కడ మరచిపోతానో' అని అమ్మ భయం. క్షణ క్షణానికి ఈ విషయాన్ని గుర్తు చేయటానికే 'నట్టడవి' అనే పదాన్ని తరచు వాడుతూ వుంటోంది అమ్మ.

నేను ఇంటి పట్టున వున్న కొద్ది సమయంలో వీలైనన్ని ఎక్కువసార్లు ఆ పదాన్ని వాడి ఆ పదం వెనకాల నిండి వున్న కష్ట నిష్ఠూరాలను నాకు స్ఫురింపచేయాలని అమ్మ ప్రయత్నం.

నట్టడవిని గురించి నాకు అమ్మ చెప్పాలనుకొనేది మరేం లేదు. "ఎక్కడో వున్న మా 'పుసులూరు' గ్రామానికీ, ఇక్కడికీ సహస్రాంశం తేడా వుందని, కబుర్లు చెప్పుకోనటానికి పుసులూరులో వున్న కానమ్మత్త... లచ్చక్క, జయమ్మొదినా ఇక్కడ కనిపించరని, ఆ గ్రామంలో వెలసిన వేణుగోపాలస్వామి వారి దేవాలయం, ఆకుపూజల స్వామి ఆంజనేయులు వారు ఇక్కడ లేరని, కడుపునొప్పైనా, కాలు నొప్పైనా సంప్రతించటానికి పెద్దాచార్యులు గారు అందుబాటు కారని... తోచినపుడల్లా తన బంధు కోటిని దర్శించుకొనే అవకాశం లేదని...." మాత్రమే.

యాభయి ఏళ్ళ జీవితాన్ని వెళ్ళతీసిన ఆ ఊరు భూతల స్వర్గం అమ్మకు.

కానీ నా తప్పేం లేదిందులో.

ఆనాడే చెప్పాను అమ్మకు. ఇన్నీ వున్న పుసులూరు వదులుకొని... ఎక్కడో మూడు వందల మైళ్ళ అవతల వున్న మార్కొండుకు నీవెందుకు అనీ,

అక్కడ కొండ కోనల మధ్య కట్టబోయే ప్రాజెక్టు పనిలో మునిగిపోనున్న ఇంజనీరును నేనన్నీ మరీ మరీ చెప్పాను.

ససేమిరా కాదందానాడు.

"ఇవన్నీ వుండి మాత్రం నీవు నా కళ్ళ ముందు లేకుండా ఏ వంట వాళ్ళో వండి పెట్టే తిండి తింటూ ఎక్కడో వుంటే నా ప్రాణం కుదురుగా వుంటుందా నాయనా" అని ప్రశ్నించి, నా వెంట వచ్చింది మార్కొండు.

నా వెంట వచ్చినందుకు అమ్మకు విచారం లేదు. ఎలాగైనా నన్నిక్కడ నుండి బదిలీ చేయించుకొని వెళ్ళాలనే తపన తప్ప.

నాకు ఎంత బదిలీ అయితే మాత్రం మా వూరు బదిలీ అవుతుందా? అమ్మకూ అది తెలుసు. అయినా మా వూరికి 'కూత' వేటు దూరంలో అయితే సరిపోతుందని ఆమె కోరిక.

'నట్టడవి'తో పాటు ఈ మధ్య అమ్మ వాడుతున్న మరో పదం- సీత. నట్టడవి అమ్మ పాలిటి భూతల నరకమయితే, 'సీత' ఆ నరకంలో తనకు సాయంగా నిలచిన పుణ్యవతి, మార్కొండు గుట్ట ఒక చీకటి కోనేరైతే, సీత ఆ చీకటిలో తనకో 'కరదీపిక'

సీతను చాలాకాలం నేను చూడలేదు. అలాంటి అవకాశం తటస్థించింది కాదు.

'విధి లీల ఎవరికీ అర్థం కాదు' అమ్మ నిట్టూర్చి మరీ అన్నదీ మాటలు.

"ఇంతటి మంచితనాన్నీ... దొడ్డబుద్ధినీ ఇచ్చి... అంతటికంత దారిద్ర్యాన్ని ప్రోవు చేసి పెట్టాడావిధాత ఆ అమ్మాయికి"

మరోసారి నిట్టూర్చింది అమ్మ.

—ఇక లాభం లేదనిపించింది. అమ్మ ధోరణి మీదకు నా దృష్టి మరల్చి ఒక్కసారి ఆ సీతెవరో, ఏమిటో అంతా వినేసి "అయ్యో! పాపం" అనేసి అమ్మను తృప్తి పరచాలనిపించింది. చూస్తున్న ఫైలును అవతల పెట్టి "ఇంతకూ ఆ సీత ఎవరన్నావు?" అని ప్రశ్నించాను.

అమ్మ పూర్తి స్థాయిలో విస్తుబోయింది!

"అయితే ఇన్నాళ్ళ బట్టీ ఆ అమ్మాయిని గురించి నే చెపుతోంది నీవు వినటమే లేదా" అంది.

"అది కాదమ్మా... నీవు చెపుతున్నావే అనుకో... ఏదీ నా పనుల తొందరలో సరిగా వింటేనా..." అన్నాను.

"అయినా నీకు నీ కాగితాలూ, ప్రాజెక్టు పనులూ పట్టినట్టుగా మరేమీ పట్టవు లేరా" నిష్ఠూరంగా పలికింది అమ్మ.

"నీళ్ళు తోడాను... చల్లారిపోతున్నాయి బాబూ!" అన్నాడు రంగయ్య నడవాలో నుండి.

చల్లారిన నీళ్ళు నాకు ససేమిరా పడవని అమ్మ నమ్మకం. వెంటనే స్నానానికి లెమ్మంది. లేచాను.

అమ్మ ప్రస్తావించదలచిన 'సీత వృత్తాంతం' ఆగిపోయింది.

స్నానం ముగించి వచ్చేసాటికి

- "ఆ అమ్మాయి గారండి... చాలా మంచోరు" అంటూన్నాడు రంగయ్య. ఆ అమ్మాయి గారెవరో నా కిట్టే తెలిసిపోయింది, అమ్మ రంగయ్యల సంభాషణను బట్టి.

కొన్ని క్షణాల క్రితం వరకూ 'సీత'ను గురించి ఏదో కొంత వినక తప్పదనుకున్న నేను, ఆ భారం రంగయ్య మీద పడడంతో తిన్నగా దక్షిణం వైపు వరండాలో పడక కుర్చీలో మేను వాల్చి చల్లగా వీస్తున్న పైరగాలిని కొంచెం కొంచెంగా పైకి లేస్తూ వెన్నెలను మోసుకొస్తున్న చందమామను చూస్తూ, హాయిని అనుభవిస్తూ వుండిపోయాను.



నేపథ్యంలో అమ్మ మాటలు వినిపిస్తూనే వున్నాయి.

"లక్షణమైన పిల్ల రంగయ్యా! పాపం కన్నవారు కరువైన జన్మ... ఏ అయ్య చేతిలోనైనా పెట్టి రెండు అక్షింతలు వేసే నాథుడే లేడు. ఆ అక్క పెనిమిటే అంతంత మాత్రమే లాగుంది"

రంగయ్య ఏదో సమాధానం చెపుతూనే వున్నాడు. అమ్మ ధోరణి ఈ కఠినమైన కాలం మీదకూ ఆడపిల్లల పెళ్ళిళ్ళ సమస్యల మీదకూ మళ్ళింది.

ఆకాశంలోని చందమామ చల్లని కిరణాలతో పాటు చుట్టూ ఆవరించిన చల చల్లని గాలి ఒడలంతా సోకి, పగలల్లా ప్రాజెక్టు ఏరియాలో తిరిగిన బడలికకు జోల పాట పాడుతోన్నట్టుంది.

"మరి నే వెళ్ళివస్తానమ్మా" రంగయ్య బయలుదేరుతున్నట్టున్నాడు-

"ఉండు రంగయ్యా! పిల్లా జెల్లా గలవాడివి, ఇంట్లో ఏముందో, ఏం లేదో! అన్నం, కూర ఇస్తానుండు, పట్టుకెళుదువు" అమ్మా మాటలు దూరంగా విన్పించినట్టు వినిపిస్తున్నాయి.

* * * * *

ఆఫీసు ఫైల్సు చూడడం ముగించి ప్రాజెక్టు సైట్‌కు బయలుదేరాను. డ్రైవరు జీపును తీసికొని రావటానికి గ్యారేజి కేసి వెళ్ళాడు. రంగయ్య వచ్చి 'వీర నారాయణగారు మిమ్మల్ని చూడాలంటున్నారు" అన్నాడు.

"ఎవరు?"


"ప్లానింగ్ సెక్షను గుమస్తా గారండి"

"ఎందుకు?"

"వారి ఫైలు సంగతి చెప్పుకోవాలంట"

వాచీ చూసుకొన్నాను. మూడయింది. అప్పటికే ఆలస్యమయింది.






"అదేదో మేనేజరు గారితో చెప్పకోమను"

రంగయ్య బయటకు వెళ్ళాడు. డ్రైవరు కోసం ఎదురు చూస్తూ వున్నాను.

మళ్ళీ వచ్చాడు రంగయ్య.

"తమరితోనే మనవి చేసికోవాలంటున్నారండీ" అంటూ.

చిరాకు వేసింది. వీళ్ళకు కాలం విలువ తెలియదు.

"రేపొచ్చి కలవమను" అని రంగయ్యతో చెప్పబోతున్నాను.

అంతలోనే తలుపులు తెరచుకొని రానే వచ్చాడు వీరనారాయణ!

'మేనర్సు లేవ్' అనిపించింది. కోపం, చిరాకు ఉవ్వెత్తుగా వచ్చాయి.

'గెట్ అవుట్' అరవబోయాను.

"నమస్కారం సార్" అన్నాడు.

నా నోటిలోని మాటలు నోటిలోనే ఆగిపోయాయి. కానీ తిరిగి కనీసం తల పంకించడం కానీ, కూర్చోమనటం కానీ చేయలేకపోయాను.

"ఏమి"టన్నట్లు కనులు చిట్లించాను.

"నా పైన పెట్టిన చార్జెస్ ఫైలు మీ కొచ్చింది. విషయం చెప్పకోవటానికి వచ్చాను సార్"

అంతకుముందే నా దగ్గరకొచ్చిన ఫైల్సన్నీ చూచాను. అలాంటి ఫైలేమీ వున్నట్లు జ్ఞాపకం లేదు.

"నీ ఫైలేదీ నా దగ్గరకు రాలేదు" అన్నాను.

"పంపామన్నారు సార్!"

"లేదన్నానుగా... అయినా ఫైలేదైనా వస్తే చూస్తాను... మీరు చెప్పవలసిందేముం టుంది?"

"తమరు మన్నిస్తే... నా విన్నపమొకటుంది... చెప్పకోవాలి"

"టైము లేదు" అందామనుకున్నాను. కాని చటుక్కున జ్ఞాపకానికొచ్చాయి- నా డెయిరీ మీద వున్న వాక్యాలు 'నీ క్రింది ఉద్యోగులు నిన్ను వాళ్ళ అధికారిని అనుకొనే కంటే- వాళ్ళ ఆత్మీయుడవు' అనుకొనేలా ప్రవర్తించగలిగితే సార్థకత' అని.

వీరనారాయణను తేరిపార చూచాను. ఏదో చాలా ఆందోళనకు గురి అవుతున్న వాడిలా కనిపించాడు.

"అలా కూర్చొని చెప్పండి" అన్నాను.

అతను కూర్చొనలేదు.

"జీపు తెచ్చా"నంటూ డ్రైవరు వచ్చాడు. ఓ పది నిముషాలాగమని-

"కానివ్వండి" అన్నట్టు వీరనారాయణకేసి చూచాను.

"ప్లానింగు సెక్షనులో ఎల్.డి.సి.గా పని చేస్తున్నాను సార్! ... ఈ డివిజనుకు భద్రాచలం నుండి బదిలీ అయి వచ్చాను. నా సర్వీసు 15 సంవత్సరాలు. నా కంటే జూనియర్సుకి ప్రమోషను ఇచ్చారు. ఇది అన్యాయం అని పిటిషను పెట్టుకొన్నాను. ఒకటి రెండుసార్లు ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షను వారిని అడిగాను 'ఏమిటీ అన్యాయం'అని. అది తప్పట. వాళ్ళని ప్రశ్నించరాదట. నాపై అనవసరంగా ఫైలొకటి క్రియేట్ చేశారు. ఇలాంటివి ఎన్నో... ఈ ఆఫీసులో! కొందరి దయా దాక్షిణ్యాలపై తలిమా వాళ్ళందరూ జీవించాలి. మీ పేరు మీదుగా జరుగుతున్న అన్యాయాలను తల వంచుకొని అనుభవించాల్సి వస్తోంది."

ఆశ్చర్యం వేసింది!

నా ఆఫీసులో అన్యాయాలు జరిగిపోతున్నాయా! ఏమో! నేను నా దృష్టినంతా ప్రాజెక్టు పనిని దిద్ది తీర్చటంలో కేంద్రీకరించానే కాని, ఏనాడూ నా వద్ద నున్న వందల మంది ఉద్యోగుల స్థితిగతుల గురించి పట్టించుకొన్నానా... ... లేదు!

వీరనారాయణ కేసి మరోమారు తేరిపార చూచాను.

అతని ధోరణిలో అతనేదో చెపుతూనే వున్నాడు.

—"నాకో వెనుక భాగం వుందని ... అది నాకు కన్పించదని ... కానీ అధికారిగా దానిని గుర్తించవలసిన బాధ్యతను నేను విస్మరించరాదని దాని తాత్పర్యం!

తాను చెప్పదలుచుకొన్నది పూర్తి అయినట్లు - చేతులెత్తి నమస్కరించి "తమరిని న్యాయం చేయమంటున్నాను. పిల్లలుగలవాడిని—" అంటూ వెళ్ళిపోయాడు.

"న్యాయం చేయమంటున్నాను" అనే అతని మాటలు నన్ను కలవరపెట్టాయి. అధికారిగా ... మానవుడిగా నేను నెరవేర్చవలసిన కనీస ధర్మాన్ని అతడు నాకు చెయ్యెత్తి నమస్కరించి గుర్తుచేయవలసిన స్థితి ఏర్పడినదంటే... నేనున్నది నిద్రావస్థ కంటే ఘోరమయినదన్న మాట!

క్రిందటి సారి చీఫ్ ఇంజనీరు నన్ను 'సెంట్రల్ వాటర్ అండ్ ఇరిగేషన్' సంఘ సభ్యులకు పరిచయం చేస్తూ — "ఇతని వల్లే ఈ ప్రాజెక్టు ఇంత త్వరలో సర్వే, అండ్ డిజైనింగు స్టేజి నుండి, ఎగ్జిక్యూషన్ వైపు శరవేగంతో సాగిపోతోంది" అని గర్వంగా చెప్పారు. ఆ మాటలు ప్రతి క్షణం నాలో ఉత్సాహాన్నీ, విశ్వాసాన్నీ రేకెత్తిస్తున్నాయి. మూడు వందల మైళ్ళ విస్తీర్ణంలో భయంకరంగా వ్యాపించిన ఈ మార్కోడు అడవిలో ప్రతి అంగుళాన్ని జయించి మార్కోడు గుట్టపై నిలువబడి భూమ్యాకాశాలకు వారధి కట్టబోతున్నాననే గర్వంతో పూగిపోయే నన్ను ... వెనుక నుండెవరో 'మనిషిగా తోటి వారి పట్ల నీ కర్తవ్యాన్ని విస్మరిస్తున్నావు సుమీ!' అని ఎలుగెత్తి కేకవేసినట్లనిపించింది — వీరనారాయణ హెచ్చరిక.

"సార్!" డ్రైవరు వచ్చి ఎదురుగా నిల్చున్నాడు.

"ఈనాటికి క్యాంపు లేదు ... మేనేజరుగారిని పిలువు" అన్నాను.

మేనేజరు 'రంగనాథం' వచ్చారు.

"కూర్చోండి" అన్నాను. ఎలా ప్రారంభించాలో క్షణం ఆలోచించాను. ఆయనకేసి నిశితంగా పరికించాను. నా కంటే వయసులో చాలా పెద్దవారాయన. ఒకటి రెండు సంవత్సరాలలో రిటైరవనున్నారు. అనుభవశాలి. ఈ ఆఫీసు ప్రారంభమయినాడు, ఆయనిక్కడ వేస్తూ 'నీకో మంచి మేనేజర్ని వేస్తున్నాను' అన్నారు చీఫ్ ఇంజనీరు.

"పిలిచారట" అన్నారు రంగనాథం.

"అవును! పిలిచాను" అన్నాను క్లుప్తంగా. నాలో ఏదో, ఆవేశం అలముకొని వుంది. దాని నెలా ప్రదర్శించాలో'... ప్రకటించాలో తికమకగా వుంది. గతంలో 'రంగనాథం' గారితో అధికారిక దర్పంతో మాట్లాడి ఎరుగను.

ఎందుకు పిలిచానో అర్థంకాని రంగనాథంగారు చిన్నపాటి ఉత్సుకతతో ఎదురు చూస్తూ వుండిపోయారు.

"చూడండి! మనమంతా నాగరిక ప్రపంచం నుండి వందల మైళ్ళ దూరంగా ఈ అడవిలోకి వచ్చి జీవిస్తున్నాము కదూ ... ఎందుకంటారు?"

నా ప్రశ్న పట్ల తెల్లపోయినట్లు వుండిపోయారు రంగనాథంగారు.

"ఈ ప్రాజెక్టును కట్టి భవిష్యత్తరాలకు స్వర్ణ యుగాన్ని ప్రసాదించటానికే అనుకొందాము. కాని కేవలం అందుకే మన జీవితాలను అంకితం చేశామని చెప్పకొంటే అది 'పచ్చి నిజం' అవుతుందా?"

రంగనాథంగారికి నా ధోరణే కాదు, నేను ప్రస్తావిస్తున్నదేమిటో కూడా అగమ్య గోచరంగా వుందిలా వుంది. అలాగే అవాక్కయి చూస్తూ వుండిపోయారు.

"బతుకు తెరువు వెతుక్కొంటూ వచ్చామిక్కడకు. బతకటమంటే మనమే కాదు, మన చుట్టూ వున్నవాళ్ళూ బతకాలి."

ఈసారి రంగనాథంగారు 'అవునన్నట్లు' తల పంకించారు. మాటగా విషయంలోకి

# ఒరియా! నా ఒరియా!

గుమ్మాల ముందు వత్తులేసుకున్న కళ్ళు
దారి కనిపించినంతమేరా
తంగేడు పొదల్నిండా పూవులు పేర్చిన కళ్ళు
తిరిగొచ్చాక తమ కంటిపాప ఒళ్ళంతా తడిమి
కడిగి కంట్లో దాపెట్టుకోవాలన్న ఆత్రంతో కళ్ళు
ప్రతి గుడిసె ముందూ
రెపరెపలాడుతూ రెండేసి దీపాలు
పల్లెలాంటి, పసితనంలాంటి కళ్ళు

మాయామర్మంలేని మంచులాంటి కళ్ళు
పల్లెదాటి ఎల్లలుదాటి
బతుకు వెతుక్కుంటూ తట్టాపొట్టతో తరలివచ్చి
ఏరోజుకారోజు రెక్కని బుక్కెడన్నం చేసుకోడానికి
నిత్యం కంటిపాపలకి వీడ్కోలు చెబుతున్న కళ్ళు
మృత్యు శిఖరాగ్రం మీద వెలుగుపూలు కోసుకొచ్చి
రోడ్ల తల్లో తురమడం కోసం
ఆ కంటిపాప ఉల్కలా రాలిపడ్డప్పుడు
మట్టికి సౌభాగ్యం ఆపాదించడంకోసం
విషవాయువుకి కంటిపాపను పైనప్పుడు,
ఆశగా కాచుకున్న కళ్ళకేం తెలుసు
కంటిపాపని రాల్చిన కాఠిన్యం వెనుక సత్యం

బతుక్కి వెలుగు రేకవుతుందనుకున్న చిన్నీ
చీకటి చిమ్మి మసిబారిన ఆకాశంలోకి
కంటిపాప నెగరేసుకుపోతే
కళ్ళేం చేస్తాయి భళ్ళున వర్షించడం తప్ప

ఒరియా! నా ఒరియా!
కాలుష్యం ఒళ్ళో విచ్చుకున్న కలువపువ్వా!
భాషకందని గుండెకోతకి పర్యాయపదం నువ్వు, మాట పెగలని
గొంతు తపనకి మరో రూపం నువ్వు.
ఒంటరిగా చీకటి అంచున
విలపిస్తున్న కంటి రెప్పా!

ప్రతి సైరన్ కూతా రంపపుకోతౌతున్న
బలివితర్ది మీద
కన్నీళ్ళు కార్చే కడిమి చెట్టూ!

ఈ పాషాణ విషవలయంలో
ప్రాణవాయు పరిష్వంగానివి నువ్వు
కంటిరెప్ప కాంట్రాక్టు కూలి బతుకులో
ప్రశ్నార్థకానివి నువ్వు

ఈ రాకాసికోన మధ్య రాజుకుంటూ
అగ్నిశిఖలు ఎక్కుపెడుతున్న
అశ్రుకణానివి నువ్వు

— వర్ఘుల శివకుమార్

నన్నూ — 'వీరనారాయణ అనే గుమస్తాపై చార్జెస్ వున్నాయా?'' ప్రశ్నించాను.

నా ప్రశ్నతో విషయం అర్థం అయినవాడిలా గాలి పీల్చుకొన్న రంగనాథంగారు—

"అవును ... ఫైలు నా దగ్గర వుంది. రేపు మీ కొస్తుంది" అన్నారు.

"ఏమిటా చార్జెస్?"

"చాలా వున్నాయి సార్! ముఖ్యంగా అతను సోమరి ... నిర్లక్ష్యంగా వుంటాడు. అది అతడి హక్కని అతని భావన. ఆఫీసులో క్రమశిక్షణను భంగపరుస్తాడు. ఏనాడూ ఆఫీసుకు టైముకు రాడు—"

వీరనారాయణ మాటలు నా చెవులలో ఇంకా నాకు వినిపిస్తున్నట్లే వున్నాయి — "ఏనాడూ నా కష్టానికి ప్రతిఫలం సరైన టైముకు నాకుచేరలేదు, సార్!" అని.

మేనేజరుగారి కేసి చూచాను.

"ఆఫీసుకు టైముకు రాడా? పోనీ అతనికి రావలసిన ఇంక్రిమెంట్సు — ప్రమోషను అతనికి టైముకి ఇచ్చామని చెప్పగలరా మీరు?"

"వీరనారాయణ విషయం, మీకింకా పూర్తిగా తెలియదు. ఒక్కసారి ఫైలు చూడండి."

"రంగనాథంగారూ! వ్యక్తులను గురించి తెలుసుకోవటం, ఒక్క ఫైళ్ళ ద్వారానే కాదు. నాగరికమైన పద్ధతులు మరెన్నో వున్నాయి ... ఏమైనా కానివ్వండి, నా దగ్గర పనిచేసే మనిషి 'న్యాయం చేయమని చేతులెత్తి నమస్కరించి ప్రార్థించవలసి రావటం నా కవమానం, అమానుషం ... నా కతని ఫైలు వెంటనే పంపండి."

రంగనాథంగారేదో చెప్పబోయి ... మానేసి 'యస్ సర్!' అని వెళ్ళిపోయారు.

నాకు తెలియకుండానే నా మనసు విపరీతమైన వత్తిడికి లోనైనట్లుంది. తలనొప్పి ప్రారంభమయింది. కణతలు నొక్కుకున్నాను.

రంగయ్య ఫ్లాస్కులోని "టీ" కప్పులో పోసి ఇచ్చాడు.

'టీ'తో తలనొప్పి సర్దుకుంది.

అంతలోనే వీరనారాయణ ఫైలు వచ్చింది. ఫైలంతా చక్కగా ఫ్లాప్‌లతో, నోటింగులతో 250 పేజీలతో అట్టహాసంగా వుంది. ఆఫీసు వారి నోటింగు ప్రకారం 'ఫ్లాప్'లున్న పేజీలన్నీ చూచాను. సారాంశం వీరనారాయణ ఉద్యోగాన్ని వూడగొట్టేయ మని మరో మాటలో చెప్పాలంటే, 15 సంవత్సరాల జీవితాన్ని ఉద్యోగం పేరిట ప్రభుత్వానికి ధారపోసిన వీరనారాయణను — మార్కోడు గుట్టపై నుండి క్రిందకు దొర్లించివేయండి - లోయలో వున్న పులులు అనే తినేస్తాయన్నట్లుందా ఫైలు.

ఆ ఫ్లాప్ లన్ని లాగి అవతల చెత్త బుట్టలో పారవేసి మొదటి పేజీ నుండి ఫైలంతా నేనుగా చదువుకొన్నాను.

వీరనారాయణ చరిత్రంతా వ్రాసి వుందందులో. ఏనాడో అతను ఆఫీసరుతో దెబ్బలాడాడట. అది అవిధేయతట. కాని ఆ ఆఫీసరుగారి విధేయతెలాంటిదో వ్రాసి లేదు... మరేనాడో ఆఫీసుకు చెందిన కాగితాలు పారవేశాడట; మరోసారి అతని తెలివితక్కువ చర్యవల్ల ప్రభుత్వానికి అయిదు రూపాయలకు తక్కువ లేకుండా నష్టం వచ్చిందట... అతని ఇంగ్లీషులో చాలా తప్పులుండటం మూలంగా ఉత్తర ప్రత్యుత్తరాల స్థాయికి గౌరవం సన్నగిల్లిందనే రిమార్కు వచ్చిందట ... ఇలా ... ఇలా ... కానీ ఎక్కడా అతనలా ఎందుకు ప్రవర్తించాడో వ్రాసి లేదు. మరెక్కడా అతనికో ఇంక్రిమెంటు వచ్చినట్లుగానీ - అతనాదరింపబడినట్లు కానీ దాఖలా లేదు.

"అతను కోపిష్ఠి అని అనేక మంది రహస్య నివేదికలిచ్చారు - అంటే బహుశా తన హక్కును గురించి ప్రశ్నించి వుంటాడు! ఏమయితేనేం... ఉద్యోగిపై అంకుశం లాగున్న ఫండమెంటల్ రూల్సు ... కాండక్టు రూల్సు అనే పాశాలతో వీరనారాయణ సర్వాంగాలూ బిగించి ... అతనిని శిక్ష అమలుకై ఎదురుచూచే దోషిగా నిలువబెట్టారా ఫైలులో.

ఫైలంతా చదివాక క్షణం కళ్ళు మూసుకొని ఆలోచించాను. "ఇవన్నీ నిజమా... సరిగ్గా అందులో వ్రాయబడినట్లే జరిగిందా...;"

వీరనారాయణ కళ్ళ ముందు మెదిలాడు. మాసిన బట్టలు, రేగిపోయిన జుట్టు... అలసిపోయిన కళ్ళు, ఆందోళనతో ఊగిసలాడుతోన్న మూర్తి!!

ఒక వ్యక్తి దోషి ... అవును ... కాదు ... అనే దానికి అతీతంగా అతను అనుభవిస్తున్న ఆ శిక్ష చాలు" అనిపించింది.

ఆఫీసు టైమయిపోయి చాలాసేపయింది. కిటికీగుండా "కాలనీకి వెడుతోన్న ఉద్యోగులుకన్పిస్తున్నారు.

బెల్ కొట్టాను. రంగయ్య వచ్చాడు.

"వీరనారాయణను రమ్మను."

పది నిమిషాల తరువాత రంగయ్య వచ్చి — "లేరు, వెళ్ళిపోయారు" అన్నాడు.

"మేనేజరుగారున్నారా?"

"ఉన్నారు."

"ఓసారి రమ్మను."

రంగనాథంగారొచ్చారు. ఆయన్ను చూస్తూనే — "అయాం సారీ! వీరనారాయణ విషయంలో మీతో ఏకీభవించలేకపోతున్నాను" అన్నాను.

మౌనంగా వుండిపోయారాయన.

"చార్జెస్ డ్రాప్ చేస్తున్నాను. అతనికి రావలసిన ఇంక్రిమెంట్సు మంజూరు చేస్తున్నాను."

విన్నట్లు తల పంకించారు రంగనాథంగారు.

"అంతేకాదు ... అతనిని వెంటనే యు.డి.సి.గా ప్రమోట్ చేస్తున్నట్లు ఉత్తర్వులు కూడా వేస్తున్నాను."

"క్షమించండి ... అలా మీరు ఈ ఫైలు మీదే అన్ని ఆర్డర్లూ వేయకూడదు."

"ఏం?"

"సీనియారిటీ లిస్టు వుంటుంది. కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సుంటాయి. ప్రమోషను విషయమైన నిష్పత్తీ... పై నుండి వచ్చిన ఉత్తర్వులూ వుంటాయి. వాటినన్నింటినీ పరిశీలించాలి."

"రూల్సు!... వాటినడ్డం పెట్టుకొని జీవితాలతో ఆడుకోవటం నాకు నచ్చదు" నా కంఠంలోని తీవ్రతకు నాకే ఆశ్చర్యం వేసింది!

"మీరు అన్యథా భావించకండి. ఈ విషయాలలో తొందరపాటు తగదు. ఇవన్నీ న్యాయ సంబంధమైన విషయాలు. తరువాత కోర్టుల వరకూ వెళ్ళే అవకాశా లుంటాయి " అన్నారు రంగనాథంగారు.

ఆయన మాటలు నా వునికికే సవాలుగా వినిపించాయి. "అసలు ఒక చిన్న ఉద్యోగిని ప్రమోటుచేసే అధికారం నాకుందా... లేదా... చెప్పండి" సూటిగా ప్రశ్నించాను.

"అధికారం మీకుంది... కానీ..."

"కానీ అంటూ ఏమీ లేదు... ఎందరో జూనియర్సుకి వెనుకబడిన వీర నారాయణను ప్రమోటు చేయటంలో తప్పు లేదు. చేయాలి. అలా చేయాలనేది నా నిర్ణయం. అందుకు కావలసిన ఫైలేదో పెట్టండి."

రంగనాథంగారుఆలోచిస్తూ వుండిపోయారు.

"వీరనారాయణ విషయమే కాదు. మన సిబ్బందిలో ఎవరికీ అన్యాయం జరగ కూడదు. అలా చూడవలసిన బాధ్యత... మీకూ వుంది" అంటూ లేచాను.


రంగనాథంగారు సెలవు తీసుకొని వెళ్ళారు. బయటకువచ్చేసరికిరంగయ్య డ్రైవర్ని పిలుస్తున్నాడు. ఆఫీసుకూ బంగళాకూ కిలో మీటరు దూరం. నడిచి వెడదామనిపించింది. జీపు వద్దని చెప్పి నడవడం ప్రారంభించాను.

ఆఫీసు నుండి కాలనీకి వున్న మామూలు దారి వెంట కాక, కూలీలు ఉపయోగించే కొండచరియ నంటి వున్న కాలిబాటన బయలుదేరాను. వెంట రంగయ్య వున్నాడు.

శీతాకాలం... ప్రొద్దు వాలిపోయింది. జారిపోతున్న సూర్యకాంతి వృద్ధాప్యంలా నిస్సహాయంగా వుంది. ఆఫీసులన్నీ మిట్ట మీదుంటాయి. అక్కడికి కొంచెం దిగువలో కాలనీ... ఆ ప్రక్కగా లోయ. ప్రకృతి కాంత తన చీరె పైటతో ఆ లోయను మూసివేస్తున్నట్లు ఆ లోయంతా చెట్లతో నిండిపోయి వుంది.

రెండు సంవత్సరాల క్రితం వరకూనిర్మానుష్యంగా వున్న ఆ ప్రాంతం... ప్రకృతి చెప్పుచేతుల్లో వుండిపోయిన ఆ మార్కోడు అడవి ... దాని నంటిపెట్టుకొని నిరంతరగామి అయిన ఆ నదీమ తల్లి ... వీటన్నింటా ఎంతటి మార్పు?!

ఎన్నో వందల భవనాలతో కాలనీ లేచింది ... హోటల్సు ... కొట్లు ... కిళ్ళీ బంకులు ... కట్టెల అడితీలు... కూరల అంగళ్ళు, రాత్రింబవళ్ళు పనిచేసే యంత్రాలు, వర్కుషాపు ... ప్రకృతి మీద తిరగబడి మానవుడు చేస్తున్న యుద్ధం తాలూకు చిహ్నాలు కోకొల్లలు.




అక్కడో ఆనకట్ట కట్టబడబోతోంది. ఆ నదికి అడ్డు పెట్టే జల పరమ్పు నొక దానిని సృష్టించి దిగువన కొన్ని లక్షల ఎకరాల భూమిని సశ్యశ్యామలం చేసే కృషి ... భగీరథ ప్రయత్నం జరుగుతోంది.

కాలనీ రోడ్డును ... కాలి బాటను కలిపే చోటు నుండి ఒకసారి వెనుకకు చూచాను. సూర్యాస్తమయమయింది. ఒక్కొక్కటిగా లైట్లు వెలుగుతున్నాయి... దూరంగా మేనేజరు రంగనాథం నడచి వస్తున్నారు ఒంటరిగా.

మేనేజరు పట్ల దురుసుగా ప్రవర్తించానా! కర్తవ్య నిర్వహణలో ఈ చిన్నపాటి నిష్కర్షలు తప్పవు! బంగళా చేరాను. అమ్మ కనిపించ లేదు. సామాన్యంగా ఆ సమయంలో బయట వరండాలో వుండడం అమ్మకు అలవాటు. ఈ అలవాటు అమ్మకు ఈనాటిది కాదు. నా చిన్ననాట వీథి బడికి వెళ్ళి తిరిగి వచ్చేసరికి నా కోసం ఎదురుచూస్తూ వుండిపోయిన అమ్మ ... ఈనాటికి ఆఫీసు నుండో, కాంపు నుండో తిరిగి వచ్చే వరకూవరండాలో ఎదురుచూస్తూ వుండిపోతుంది.

ప్రతి సాయంకాలం అమ్మ ఓ నిరీక్షణా శిలలా వుంటుంది.

గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకొంటున్నాను.

"కాలి బాటన నడిచి వచ్చారా! ... ఇంకా జీపు మోత వినిపించలేదేమా అనుకొంటున్నాను" రంగయ్యతో అమ్మ గొంతు వినిపిస్తోంది.

"ఇంకా నయం, చీకటి పడింది కాదు. ఆ కాలిబాటంతా రాళ్ళూ, రప్పలూనట... ఏ మాత్రం కాలు జారినా మరేమైనా వుందా" అమ్మ ఆందోళన.

అమ్మ దృష్టిలో నేనింకా ఆ వీథి బడి విద్యార్థి దశ నుంచీ ఎదిగినట్లు లేను.

బట్టలు మార్చుకుని లోపలకు వెళ్ళాను. మధ్య హాలులో మంచం మీద పడుకొని వుంది. ఆవేళ కాని వేళ అమ్మ పడుకొని వుండడమూ, పరికించి చూచాను. మొహం వాడిపోయి వుంది.

'ఏమిటమ్మా' ఆదుర్దాగా అడిగాను.

'మరేం లేదు... కొంచం తలనొప్పి ... జ్వరం."

మంచం ప్రక్కనే శొంఠికొమ్ము ... వేడి నీళ్ళ కామోసు వున్నయ్.

"ఎప్పటి నుండి ... నేనాఫీసుకు వెళ్ళే ముందు బాగానే వున్నావుగా...! అయినా నా కెందుకు ఫోనుచేయలేదు...?"

"ఏముంది నాయినా... ఫోను చేయడానికి కొంచం జ్వరం... అంతే కదా" అంటూ లేచి కూర్చోబోయింది.

దగ్గరగా వెళ్ళి ఒంటి మీద చెయ్యి వేసి చూచాను. జ్వరం కాలిపోతోంది. "అదేమిటమ్మా! జ్వరం కాలిపోతుంటేను ... రంగయ్యా! వెంటనే డిస్పెన్సరీకి వెళ్ళి డాక్టరుగారిని తీసుకొని రా" అన్నాను.

అమ్మ మోములో, ఆదోవిధమైన అయిష్టత కనిపించింది. ఆమెకు ఇంగ్లీషు మందులంటే యిష్టం వుండదు. పైగా అవి రోగాన్ని వృద్ధిచేస్తాయనే అభిప్రాయం కూడా!

"వద్దులే రంగయ్యా! ఇంతకు ముందే 'లఘు లక్ష్మీ విలాస రసం' వేసికొన్నాను.

## వీరీ వీరీ గుమ్మడిపండు... ...



చందమామ రావె జాబిల్లిరావె
చంద్రుడు వెండి గిన్నె కాదు
వెన్నెల పాలబువ్వా లేదు.
తోకకు దారం కట్టి వొదిలిన తూనీగ
రెక్కల మీద లోటను మోసుకుని
ఎక్కడికో ఎగిరిపోయింది.
ఆకాశం సానరాయి
చంద్రుడు గంధం చెక్క
అరగదీయండి అరగదీయండి
ఒళ్ళంతా పుళ్ళు.
జో అచ్యుతానంద జోజో ముకుంద
అగ్గిపెట్టెలో దాచిన గొంగళి పురుగు
పంచరంగుల చీర కట్టుకుందానే
మూడో రోజుకు ముడుచుకు పోయిందా?
భూగోళాన్నంతా పిసికి పిసికీ
చేసిన మట్టి బండి
మరునాటికి పగుళ్ళు తీసిందా?
ఏడవకు ఏడవకు వెర్రి నా తండ్రీ
బంగారు నగలతో
వసంతసేన వస్తుంది.
బుగ్గలు పుబ్బించి పుబ్బించి
గాల్లోకి వొదిలిన ఆకాశపు సబ్బు బుడగ
అల్లంత దూరం వెళ్ళకుండానే
చిటుక్కుమంటుంది.
చెట్టునే పక్వానికొచ్చిన సీతాఫలాన్ని
ఎర్రటి ముక్కుతో
రామచిలుకేదో ఎంగిలి చేస్తుంది
నువ్వు తింటావా? నేను తిననా?
తేనె కోసం
పువ్వుల బోనులోకి
చొరబడ్డ తుమ్మెద
వెనక్కిరానే లేదు, కానవే వరదా!
అనగనగా వేటకెళ్ళిన రాజుకు
రోజూ ఏడు చేపలే పడతాయి.

వాన నీటిలో వొదిలిన కత్తి పడవను
వానపాము కరకరా నమిలి
క్రూరంగా మింగేస్తుంది.
నల్లా మబ్బా
యెల్లా ఏనుగూ
రెక్కల గుర్రం
మయా అద్దం!
చతికిల పడ్డావా నా తండ్రీ!
పిర్రలకు అంటిన మట్టిని
అరచేతుల్తో అటూ ఇటూ దులిపేసుకో
నిద్రించిన మత్తగజానికి
స్వప్నంలో సింహానికి బదులు
మందరాంగి దర్శనమిస్తుంది.
ఒక వేలు నోట్లోను
ఒక చెయ్యి బుల్లకాయ మీదా
ఛీ! సిగ్గులేదూ!
ఫ్రాయిడ్ మొలతాడుకి
ఎందుకాముక్కాయ కట్టేరా!
వయసు ఇంగిలాయి పిల్ల
ఒకసారి కుట్టిందా
మహాబాధానందం
అస్తమానం కుట్టమంటావు.

ఆకలి పిల్లల పాము; కరుస్తుంది జాగ్రత్త!
కోరిక బిగుసుకుపోయిన
కొత్త తలుపు.
తెరిస్తే చప్పుడు తప్పదు, సిద్ధమేనా?
పడగ్గది తలుపు
తాళం చెవి కన్నంలో
తాళానికి బదులు ఆ కన్నెవరిది?
పబ్లిక్ లావెట్రీలో
గోడ మీద మసిబొగ్గుల అనంగుడు
నిన్ను చూసి సిగ్గుపడ్డాడా?
మోహనా! మొదటి ముద్దులోని
వెల్లుల్లి రేక ఏమంటుంది?
నడిరాతిరి చివరి ముద్దులోని
ఏడు సంవత్సరాల పాత వాసన అవతలి పెదవి పసికట్టిందా?
కోటంతా నీదే —
అయినా కోటలో తూర్పువైపు
గది తలుపులు ఎప్పుడూ తెరవకు
... ... ... ... ...

— శిఖామణి

అంతగా తగ్గకుంటే రేపు చూడవచ్చు" అని వారించింది.

రంగయ్య ఆగిపోయాడు.

మా వూరి నుంచి బయలుదేరి నా వెంట వచ్చేవాడే - అమ్మ, మా వూరి వైద్యులు పెద్దాచార్యులు వారితో "దూరాభారం తరలి వెడుతున్నాం... ఏదో ఇన్నాళ్ళూ మీ చల్లని చెయ్యి ఆసరాగా వుంది... నారాయణమూర్తిలా వున్న మీ అండ అక్కడ మా కెక్కడ దొరికేను" అని విచారాన్ని ప్రకటించింది!

పెద్దాచార్యులుగారూ విచారించారు.

"మీ శరీర తత్వానికి ఆ ఇంగ్లీషు మందులు పడవు. పైగా పైత్యం చేస్తాయి. అయిన దానికీ కాని దానికీ ఆ మందులు వాడకండి. శరీర తత్వాన్ని మార్చివేస్తాయి" అంటూ పట్టెడు ఔషధాలేవో కట్టి యిచ్చి వాటినెలా వాడుకోవాలో వివరించారు అమ్మకు.

అమ్మ వాటినే వాడు కొంటుంది.

తానే కాదు... తల నొప్పిగా వుందనుకొంటేనో... రొంపను కొంటేనో యింత దిష్టి తీయటంతో పాటు తేనెలోనో, మరే దానితోనో... ఏవో నాకూ యిస్తూ వుంటుంది.

ఆ మందుల మీదా ఆ దిష్టి తీయించుకోవటాల మీదా నాకాట్టే గురి లేకపోయినా అమ్మ తృప్తి కోసం అంగీకరిస్తాను.

ఆఫీసు గదిలోకి వెళ్ళి కూర్చొన్నాను.

"రంగయ్యా! అయ్యగారికి నీళ్ళు పెట్టు స్నానానికి" అమ్మ మాటకు "మీరు విశ్రాంతిగా వుండండమ్మా! అయ్యగారి పని నేను చూసుకొంటాముగా!"

"అబ్బాయి గదిలో వున్నట్లున్నాడు... అక్కడ ఫాను వేసి వుందో లేదో చూడు."

అమ్మ చుట్టూ నేనూ, నా అవసరాలే పరిభ్రమిస్తాయి ప్రతి క్షణం!

ఆలోచనలో మునిగిపోయాను... చెవిలో సన్నగా ఫాను చేస్తున్న సన్నని ధ్వని లీలగా సుడులు తిరుగుతోంది...... ఆలోచన వెనకాల ఏదో అస్పష్టంగా వున్న సన్నని ఆందోళన... అమ్మను గురించేనేమో!

అమ్మను గురించి నేనేం శ్రద్ధ తీసికొంటున్నాను...?

ఏభయి పైబడిన వయసు, ఈ దేశంలో వృద్ధాప్యం క్రింద లెక్కే.

... అందునా ఓ పసికందును తన పాల నదలి వేసి, ఆ జీవిత రథసారథి ఏనాడో తన



అధ్యాయాన్ని ముగించుకొని పోగా, పగిలిపోతున్న ఆ గుండెను దిటవు పరచుకొని ఆ శిశువును హృదిలో పదిల పరచుకొని ఇరవయ్ ఎనిమిది సంవత్సరాల కాలం సెనగాలులు, జడివానల మధ్య ప్రయాణం చేసి, నాకో ఆకృతినీ, వ్యక్తిత్వాన్నీ చేకూర్చడంలో అలసిపోయిన అమ్మకు నేనేం చేయగల్గాను?

అమ్మ అలసి పోయిందనైనా గ్రహించానా!

శారీరకంగానే కాదు... మానసికమైన ఆమె అశాంతికి నేనేం చేయగల్గాను......?.

ఏమీ చేయలేక పోయాను. స్మృతుల యవనికలు గాలికి కదలాడినట్లు...... గడచిన నా విషాదం మసక మసగ్గా కళ్ళ ముందు ప్రత్యక్షమయింది.

యూనివర్సిటీలో చదివే రోజులు! ఇంజనీరింగు చదువుతోన్న నాతో...... ఆనర్సు చదువుతోన్న సరోజ పరిచయం; ఆ పరిచయం గాఢను రాగంగా...... జన్మ జన్మల అనుభూతిగా అల్లుకుపోవటం.

గాలి, వెలుగు... ప్రాణం సర్వం తానే అయిన ఆ ప్రేమైక మూర్తి నా సతి జీవిత భాగస్వామినిగా చేరకముందే విధి వాత బడి నిస్సహాయంగా కనులు మూయటం......

అంతా తృటిలో ముగిసిపోయి నట్లైంది. ఆ వియోగ భరిత స్మృతి నా చుట్టూ అహర్నిశలూ పరిభ్రమించి వేధించింది. క్రొత్త ఆలోచనలకు తావివ్వలేకపోయాను.

మనస్సు తిరుగులేని నిర్ణయానికొచ్చింది 'ఇక ఈ జీవితమింతే!' అని.

రాజీలేని నా నిర్ణయం అమ్మ మనసును క్షోభ పెట్టింది. ఆమెకలా శాంతి లేకుండా చేశాను.

నా ఆలోచనలను త్రెంచివేస్తూ రంగయ్య స్నానానికి పిలిచాడు.

......... లేచాను.

భోజనం విషయం జ్ఞాపకానికొచ్చింది. అమ్మే లాగూ భోజనం చేయదు... నాకేగా..., రంగయ్యను కారియర్ తెమ్మన్నాను, హోటల్ నుండి.

"అక్కర్లేదండీ, అమ్మగారు వంట చేశారంట."

"అంత జ్వరంలో వంట ఎందుకు చేశావమ్మా!..." నా ప్రశ్నలో కొద్దిపాటి విసుగు ధ్వనించింది.

"అబ్బే! లేదు నాయనా! ఆ పాడు హోటలు కూడు నీకు పడదే అనుకొంటుం డగా... పాపం! సమయానికొచ్చింది... దేవుడు పంపినట్లు సీత, వద్దు అంటున్నా వినకుండా వంటంతా చేసింది క్షణంలో"—

సీత వంట చేసిందా!

సీత వంట చేసినందుకు కాదు నా ఆశ్చర్యం! సీతకున్న చొరవను గురించి వింటూనే వున్నాను. కానీ ఆశ్చర్యమల్లా అమ్మ సీతను వంట చేయనివ్వటం గురించే.

అమ్మకు ఎవరు వంట చేసినా నచ్చదు. ఒకటి రెండుసార్లు వంట మనిషిని పెట్టటానికి నే చేసిన ప్రయత్నాలెలా విఫలమయ్యాయో చెపితే చాలు...

సేలంలో తటస్థపడిన రామయ్యర్ని తీసికొచ్చాను మార్కోడు నేనొచ్చిన కొత్తలో. ససేమిరా వంట వాళ్ళు వద్దంది.

మరో మారు ఎక్కడో వంటలు చేసికొంటున్న దూరపు బంధువు రమణమ్మ పిన్నిని తీసికొని వచ్చాను.

"ఏ నాటికైనా నిన్ను అప్పగించవలసిన వాళ్ళకే అప్పగిస్తాను. ఆ ఆశను నేను తుంచి వేసికోలేను" అంటూ అడ్డగించింది.

కాదని నేనూ మొరాయించాను.

"నా బొందిలో ప్రాణం వున్న న్నాళ్ళూ నన్నే నీకింత వండి పెట్టనివ్వు నాయనా! ఈ చేత్తో నీకు పెట్టుకొనే రోజులు చివరి కొస్తున్నాయనే ఆలోచన నాకు భయంకరమైనది" అంటూ కన్నీళ్ళెట్టుకుంది.

వంట మనుషులను తెచ్చే ప్రయత్నం మానుకొన్నాను. రామయ్యరుకు కాలనీ కాంటీన్‌లో ఉద్యోగం, రమణమ్మ పిన్ని కొడుక్కు మేస్త్రీ ఉద్యోగం వేయించింది నా చేత అమ్మ.

స్నానం ముగించే సరికి అమ్మ గదిలో డైనింగు టేబులు ముందు కుర్చీలో కూర్చొని వుంది నాకు వడ్డించటానికి.

"నేను వడ్డించుకు తింటాను - నీ వెళ్ళి విశ్రాంతి తీసుకో" అన్నాను.

"వడ్డించటం నాకేం శ్రమ నాయనా!...... అసలు తానే వుండి వడ్డించి వెళతానంది సీత...... 'ఆలస్యమవుతుంది వద్దులే' అని పంపించివేశాను-" అంటూ వడ్డించటం ప్రారంభించింది అమ్మ.

మౌనంగా భోజనం చేస్తున్నాను.

"ఎంతటి కలుపుగోలు తనమనుకున్నావు సీతది... మనిషి కూడా శుచీ, శుభ్రం తెలిసిన పిల్ల..."

నా భోజనం అయ్యేంత వరకూ చెపుతూనే వుంది అమ్మ సీతను గురించి. మధ్య మధ్య తాను చెపుతున్న విషయాలను శ్రద్ధగా నేను ఆలకించటం లేదని అమ్మ అనుమానం.

"పరధ్యానంగా వుంటున్నా వబ్బాయ్!" అంటూ ఒకటే రెండు సార్లంది.

"లేదమ్మా! నీవు చెప్పేవన్నీ నా చెవి కెక్కుతూనే వున్నాయి. కావాలంటే తిరిగి చెపుతా విను— 'సీత బీద కుటుంబంలో పుట్టిన పిల్ల. చిన్న తనాన్నే తల్లీ, దండ్రిని పోగొట్టుకొన్న అభాగ్యురాలు. ఈ మార్కోడు పట్టడినిలో నీకు లభ్యమైన ప్రాణ స్నేహితురాలు...... సుగుణాల రాశి. మట్టూ మర్యాద తెలిసిన అమ్మాయి. నీకు పురాణ గ్రంథాలను చదివి వినిపించటమే కాదు...... వంట కూడా చేసి పెడ్తు తుంది అంతేనా?"

"పోరా నీదంతా ఎగతాళి" అంది అమ్మ చిరుకోపంతో.

* * *

రాత్రి ఒకటి రెండుసార్లు లేచి అమ్మకు టెంపరేచరు చూశాను. ఆమెకు అనారోగ్యమైతే ఏమిటో మనసు మూగగా, దిగులుగా వుంటుంది నాకు. తెల్లవారు జాము వరకూసరిగా నిద్రే పట్టలేదు. ఎప్పుడు నిద్ర పట్టిందో...... లేచే సరికి బాగా ప్రొద్దెక్కింది.

లేస్తూనే అమ్మ వున్న గదిలోకి వెళ్ళాను.

రాత్రి తెల్లవార్లూ సెల సెల మంటూ కాగిపోయిన జ్వరం పూర్తిగా దిగజారి పోయింది. మొహం తేటగా వుంది.

మా వూరి పెద్దాచార్యులు వారిచ్చిన ఔషధాల ప్రశస్తిని గురించి మరో మారు అమ్మ నోట వినబోతున్నాననుకొన్న నేను ఆశ్చర్యపోయాను.

"ఆ అమ్మాయి హస్తం అమృత హస్తం. రెండు సార్లంటే రెండు సార్లు తేనెలో రంగరించి యిచ్చిందా 'లక్ష్మీ విలాస రసాన్ని — తెల్లవారే సరికి ఎంత తేలి

కిచ్చిందో..." అంది అమ్మ.

ఆ అమ్మాయి ఎవరో తెలిసి పోయింది నాకు. సీత!

"మందు ముఖ్యం కానీ... ఎవరిస్తే ఏమిటి?" అన్నాను.

"అలా అనకు! హస్త వాసి అంటే అదే మరి..."

ఎక్కడో చదివిన జ్ఞాపకం "వ్యాధులు మందుల కంటే మనసులకే ఎక్కువమాట వింటాయట."

"సరేలే! మొహం కడుక్కో... కాఫీ త్రాగుదువు గాని! గంట క్రితమే వచ్చింది సీత, నా కెలా వుందో చూసిపోవటానికి! వచ్చాను గదా అని కాఫీ పెట్టి నాకిచ్చి నీ కోసం ఫ్లాస్కులో పోసి పెట్టి వెళ్ళింది."

సీత వచ్చి వెళ్ళిందా!

మొదటిసారిగా నా ఆలోచనలు సీత వైపు మళ్ళాయి. ఎవరీ సీత? ఎందుకీ సేవా పరాయణత్వం తనకు?

ఎందుకో సీత నొకసారి చూడాలనిపించింది.

ఎలా...... ఏమో! నిన్న మానివేసిన క్యాంపుకు వెళ్ళాలి. కానీ అమ్మకు పూర్తిగా తగ్గే వరకు ఇంటి నుండి కదలాలని పించలేదు. జూనియర్ ఇంజనీరు శ్రీరావ్‌కు కబురు పెట్టి పిలిపించాను... అతడ్ని ఆ పని చూసి రిపోర్టు పంపమని పురమా యించాను.

ఆఫీసుకు వెళ్ళాలని పించలేదు. బద్ధకంగా వుంది. ఒక్కొక్కనాడంతే... మనసూ, శరీరమూ ఎదురు తిరుగుతాయి. విశ్రాంతి కోరతాయి.

గదిలో కూర్చొని ఇంగ్లీషు నవలేదో తిరగవేస్తున్నాను.

వంట ఇంట్లో నుండి వినిపిస్తున్నాయి మాటలు.

"ఈ ఒక్క పూటకు నా మాట విని విశ్రాంతి తీసికొంటూ కూర్చోండి. మీ రెంత నీరసంగా వున్నారో తెలుసా..."

"ఫరవా లేదమ్మా! లేనిపోని శ్రమ నీ కెందుకు" అని అమ్మ.

"నాకేం శ్రమ లేదు.... మీకిలా వుందని తెలిసి అక్కయ్య కూడా చాలా యిదయింది"

ఆ మాట్లాడుతున్న రెండవ మనిషెవరో నాకర్థమయింది- సీత.

'లోపలకు వెళ్ళి సీతను చూస్తేనో" అనిపించింది.

నా ఉద్యోగపు పెద్దరికం... అంతకు మించిన సభ్యత నన్ను వారించాయి. కాని బలీయమైన ఉత్సాహం నాలో సెగులాడుతూనే వుంది.

"అబ్బాయ్!" అంటూ గదిలోకి వచ్చింది అమ్మ.

"నీవు సీతను చూడలేదుగా...... అమ్మా! సీతా" పిలిచింది అమ్మ. "పిలవటం ఎందుకులే" అని అమ్మను వారించబోయాను.

సీత రానే వచ్చింది!

గడప దగ్గరే ఆగిపోయి... "నమస్కారమండీ" అంది రెండు చేతులూ కలిపి నమస్కరిస్తూ!

క్షణం తొట్రుపడ్డాను.

ఆఫీసులోనూ అంతే! ఎందరో 'నమస్కారమండీ' అంటారు. నేనేమిటో స్తంభించి పోయినట్లవుతాను. ఒకరి నుండి నమస్కారం అందుకోగల ఔన్నత్యం నాలో ఏముంది కనుక! ఆ నమస్కారాలు నా ఉద్యోగానికీ, హోదాకూ అని తెలుసు. అయినా వాళ్ళంతా ఎందుకలా నమస్కరించాలి - ఓ చిరు నవ్వు నవ్వితే సరిపోదూ......

ఒక్కొక్కసారి "నాకెవ్వరూ నమస్కారం పెట్టరాదు" అని శాసిద్దామనిపించేది.

సీత అలా నమస్కరిస్తూ నాకేసి ఓసారి చూసి కళ్ళు దించేసుకొంది.

సీత నమస్కారానికి ప్రతిగా ఏమనాలో నాకర్థం కాలేదు. ఏవైనా కుశల ప్రశ్నలు వేస్తేనో...! ఏమని ప్రశ్నించాలో అర్థం కాలేదు... చివరకు ఏమీ మాట్లాడకుండా అలా సీత కేసి చూస్తూ వుండిపోయాను. నిశ్శబ్దం నిలిచిపోయింది మా మధ్య కొన్ని క్షణాలు.

భారంగా వున్న ఆ నిశ్శబ్దాన్ని చీల్చటమెలాగో అర్థం కాలేదు... నాకు.

'స్టౌ వెలిగిస్తానండి' అని అమ్మతో అనేసి అక్కడి నుండి వెళ్ళిపోయింది సీత.

సీత వెనక్కు తిరిగినపుడు చూచాను. "ఎంతటి నిడివైన కేశరాశి" ఆ స్నిగ్ధ సౌందర్యరాశిపై "లేమి" తన ఆధిపత్యాన్ని చెలాయించాలనే విఫల ప్రయత్నం చేస్తోందా అన్నట్టున్నాయి రంగు వెలిసిన ఆ చీర - చేతికా మట్టి గాజులు.

క్షణ కాలం క్రితం నాకేసి చూసిన ఆ చూపులు - ఆ విశాల నేత్రాలలో మిలమి లాడుతున్న కాంతి రేఖలూ జ్ఞాపకానికొచ్చాయి. సీత అందమయిందే కాదు- వినయం - విధేయత కలిసిపోయిన "చారుశిల్పం-"

సీత వెళ్లిన వైపే చూస్తూ — "ఏం చేస్తాం నాయనా! మాయ కాలం అయింది. కట్నాలూ, కానుకలూ వచ్చి పడ్డాయి లేకుంటే అమ్మాయి ఏ గడపన కాలు పెడితే ఆ ఇంటికే శోభ —" అంది అమ్మ.

అమ్మ 'సీత' గుణగణాలను గురించీ... ఆమె పేదరికాన్ని గురించీ మాట్లాడడం, ఇది ఎన్నోసారో అయినా- ఈసారెందుకో వినబుద్ధయింది నాకు.

"పెంచి పోషించి కడుపులో పెట్టుకోవలసిన వాళ్ళను తీసికెళ్లిపోయాడా దేవుడు. అక్క దగ్గరేవుంటుంది. ఆవిడకు గంపెడు సంతానం, అనారోగ్యవంతురాలు" నిట్టూర్చినట్టు చెప్పింది అమ్మ.

"ఆ బావా అంత సవ్యుడనిపించడు - ఇక ఈ పిల్ల జన్మ ఎలా తెల్లవారాలో—"

అమ్మ మాటలు ఏదో ఫైలులో తల దూర్చి వింటూనే వున్నాను.

** ** **

ఆనాటికి ఆఫీసుకు వెళ్లకపోవడంతో టపా చూడవలసిన ఫైల్సు బంగళాకే వచ్చాయి.


ఫైల్సులో వీరనారాయణ ఫైలూ వుంది. అతన్ని ప్రమోట్ చేయడానికి నేను పెట్టమన్న ఫైలు. దానితోపాటు ఒక ఉద్యోగిని ప్రమోట్ చేయడానికి గమనించవలసిన విధులు, విధానాలు, అర్హతలు, వాటిపై ప్రభుత్వము వారిచ్చిన సర్క్యులర్స్ కూడా పెట్టి పంపారు.

వీరనారాయణ ప్రవర్తన, సమర్థతలను - ప్రభుత్వ నియమావళిలో సమన్వయించి ప్రమోషనుకు అతనెలా యోగ్యుడు కాడో సూచన చేసి 'అంతిమ నిర్ణయం' మీదే అన్నట్టు పంపారా ఫైలు.

వీరనారాయణ చేతులకూ కాళ్లకూ ఇనుప సంకెళ్ళు బిగించి "అతన్ని ఎలా నడిపిస్తారో నడిపించండి' అని నామీదో సవాలు విసిరినట్టుందా ఫైలు.

ఒకటికి రెండుసార్లు ఆ ఫైలంతా చూసాను. తప్పంతా ఒక్క ఆఫీసు వారిదేనా...! అనే అనుమానం కలిగించే పలు విషయాలు కన్పించాయి. ఇక్కడకు వీరనారాయణ రాకముందూ అంతకుముందూ.. అతను పని చేసిన ప్రతిచోటా అతని పని మీద- ప్రవర్తన






మీద అభిశంసపవలే-

వీటి వెనక వున్న విజాలేమిటి?

విచికిత్సలో పడిపోయాను.

దీనంగా నా ముందు నిలువబడిన వీరవారాయణ స్పందించాడు.

ఈ పదిహేనేళ్ళ సర్వీసులో అతని కెలాంటి ప్రోత్సాహం, ఆదరణ లభించలేదు- అతనలా మారిపోయి వుంటాడు." ఏమైనా ఒక వ్యక్తి స్థితిగతులు.. అదృష్టం ఎప్పుడూ ఒకేలా వుండకూడదు- మారాలి. లేకుంటే ఈ సమాజం విస్పృహకు, నిరాశకు నిలయంగా మారిపోయే ప్రమాదముంది" అనిపించింది.

ఆ ఫైలుపై ఎలాంటి ఆర్డరు పాస్ చేయాలా, అని ఎంతసేపో ఆలోచనలతో వుండిపోయాను.

"అబ్బాయ్! ఏదో వ్రాసుకొంటున్నావని వుండిపోయాను. ఒంటి గంటయింది. భోజనానికి లేవకూడదూ" అంది అమ్మ నా దగ్గరకొచ్చి.

అవును. ఆకలవుతోంది. లేచాను. డైనింగ్ టేబిలు దగ్గరకు వచ్చేసరికి అన్నీ వడ్డించి వున్నాయి. అమ్మ నాకెదురుగా కుర్చీలో కూర్చుంది. "ఈ రోజు వంటే కాదు- వడ్డన కూడా సీతదే. నానాటికీ నా ఓపిక ఇలా వుంటోంది" అంది అమ్మ. అమ్మ మాట్లాడిన దానిలో సీతపట్ల కృతజ్ఞతే కాదు... రామన్న కాలంలో నా అదృష్టం పట్ల చిన్నపాటి విషాదం కూడా వుంది.

రోజూ భోజనం దగ్గర అమ్మ కొసరటం, నేను విసుక్కోవటం పరిపాటి. ఈ రోజు అమ్మ పాత్ర సీత తీసికొంది.

అయితే సీత కొసిరినట్లే కన్పించలేదు. అదో విధమైన భాష. ఆ కనులలో "కాదనకండి" అనే విజ్ఞాపన లాంటి మౌన భాషణ- విసుక్కోలేకపోయాను.

అమ్మ మీద వున్న పాటి చనువు ప్రదర్శించలేకపోవడమే కాదు- "అసలు ఆ అమ్మాయి వడ్డించడమేమిటి?" కృతజ్ఞత లాంటి మొహమాటంలో పడిపోయాను ఆమె వడ్డన చేస్తున్నంత సేపు.

సీత మోములోనే అనుకొన్నాను ఆ వినయం, వివేకతా కాదు, ఆమె వున్న ఆ పరిసరాలలో కూడా అలముకొని వున్నాయి అవి.

భోజనం ముగించి నా గదికి వచ్చాను. ఎదురుగా వీరవారాయణ ఫైలు అలాగే తెరిచి వుంది. అతనిని ప్రమోటు చేస్తూ ఆర్డర్స్ పాస్ చేశాను.


లోపల నుండి అమ్మ మాటలు వినిపిస్తున్నాయి.

"అలా నవ్వకోను, నీవూ భోజనం చేసి వెళ్లాల్సిందే" అంటోంది అమ్మ సీతతో.

"భోజనమే కదా! తప్పకుండా చేస్తాను- కానీ మరో రోజు"

"లేదు ఈ రోజు కూడా" అమ్మ పట్టుపడుతోంది.


## COIR a delightful, Inexpensive way to add style to your life



* Coir Mattings, Carpets, Door Mats,
* Car Mats, Cricket Mattings
* Rubberised Coir Mattresses,
* Pillows, Chair Cushions
* Cinema Cushions, Bathmats etc.,

***Ideal for Houses, Offices, Guest Houses, Hotels, Bar & Restaurants, Cinema Theatres, Show Rooms etc.,***

**Phone: 34586**

# COIR BOARD SHOWROOM & SALES DEPOT

**(GOVT. OF INDIA)**

4th line, Arundelpet, **GUNTUR - 522 002**

"పోనీ నెలకింతని జీతం ఇవ్వండి. జీవితాంతం ఇక్కడే భోజనం చేస్తూ వుంటాను-"

ఆపైన చనువుతో కూడిన అమ్మ నిష్ఠూరపు మాటలు- నవ్వులతో కూడిన సీత సమాధానాలు అస్పష్టంగా వినిపించాయి.

ఏమయితేనేం సీత భోజనం చేయకుండానే ఇల్లు సర్ది వెళ్లిపోయింది.

** ** **

ప్రాజెక్టు ఇన్‌స్పెక్షన్‌కు చీఫ్ ఇంజనీరు వస్తున్నట్టు టెలిగ్రామ్ వచ్చింది. జీపులో బయలుదేరి ఒక్కసారి 'వర్కు స్పాట్' అన్నీ చూసివచ్చాను. "ప్లానింగ్", "డిజైనింగ్" సెక్షన్స్ చెక్ చేసికొని కాంట్రాక్టర్సును పెండింగు అయిటమ్స్‌ను పూర్తి చేయమని ఆదేశించాను. అందుకు కావలసిన 'ఫీల్డ్ స్టాఫ్'ను 'ఎలర్టు' చేశాను. ఇంకా ఏవో ఆలోచనలు తిరుగుతున్నాయి మదిలో. సి.ఇ. వస్తున్నారంటే అంతే! అసహనంతో కూడిన ఆతురత - బాధ్యతతో కూడిన ఆందోళన వెన్నాడుతాయి.

ప్రతి పని స్వంతగా చూసుకోవాలనిపిస్తుంది. కాని టైము చాలదు.

డ్రాయింగ్ సెక్షను నుండి అర్జంటుగా ఒక సెక్షను మ్యాపు, దానికి సంబంధించిన ఫైలు తీసికొనిరమ్మని ప్రొద్దునగా కబురంపాను. సాయంత్రానికి కూడా రాలేదది. పనులలా నత్త నడక నడిస్తే ఎలా...? చిరాకేసింది.

ఆ సెక్షను ఆఫీసరును పిలిచాను.

"ఏమండీ, ఆఫీసులో ఒక్క ఫైలు తీసుకొని రావడానికే మీకింత వ్యవధి కావల్సివస్తే ఆకలి కడుపులతో ఎదురుచూసే ఆ ప్రజలకు ఎన్ని సంవత్సరాలకు ఈ ప్రాజెక్టు పూర్తిచేసి నీళ్లిస్తాం?" ప్రశ్నించాను.

"క్షమించండి సార్! ఆ పని మీదే వున్నాను. ఆ సెక్షన్ గుమస్తా ఆఫీసుకు రాలేదు"

చిరాకుతో కూడిన ఆశ్చర్యమేసింది. "ఒకప్రక్క సి.ఇ. ఇన్‌స్పెక్షన్ పెట్టుకొని ఆ గుమస్తాకు సెలవెవ్వరిచ్చారు?"

"సెలవు పెట్టలేదతడు- వస్తాడని 11 గంటల వరకూచూసి ఆపై కబురెట్టాను ఇంటికి-"

"ఇంటిలో కూడా లేడా?"

"వున్నాడు... కానీ అతను రాలేదు. రెండవసారి నేనే వెళ్లాను" గొణుగుతున్నట్టు ఆగిపోయాడు.

"ఏమిటి విషయం?"

"మన స్పృహలో లేడు. తాగి పడున్నాడు. ఆఫీసు తాళాల కోసం పాపం ఆ యింటిలో వారందరూచాలా ఆందోళనతో వెతికారు- కనిపించలేదు-"

"తాగి పడున్నాడా" అన్న నా ప్రశ్న వెంట ఉవ్వెత్తుగా వెన్నాడిన భావం- అది ఆశ్చర్యమో, అసహ్యమో, కోపమో, జుగుప్సో నాకే అర్థం కాలేదు.

"ఎవరతను?"

'వీరనారాయణ అనే యు.డి.సి.'

"వీరనారాయణ" ఏదో చెళ్ళుమన్న ధ్వని నా చెవులను బ్రద్దలుకొట్టినట్టు వినిపించింది. నా ముందున్న గాజు తలుపులను ఏ బుల్‌డోజరో గుద్దినట్టు ఉలిక్కిపడ్డాను.

"ఈమధ్యనే అతను ప్రమోట్ అయి ఈ సెక్షన్‌కు వచ్చాడు. సార్! చాలా 'ఎరియర్స్' వచ్చాయి. ఆనాటి నుంచి ఇంక సరిగ్గా ఆఫీసుకు రాలేదు. గత మూడు రోజులుగా తాగుతూ పడి వున్నాడు."

ఇక చాలు అన్నట్టు మొహం పెట్టాను.

సెక్షను ఆఫీసరు వెళ్లిపోయాడు.

సిగరెట్టు కాల్చి పది నిమిషాల తర్వాత ఆలోచించాను వీరనారాయణ గురించి.

బ్రతుకు భారంతో నలిగిపోతున్నాడని నేననుకున్న వీరనారాయణ త్రాగి నిషాలో ఒరిగిపోతున్నాడా! నేను అతని పట్ల అవలంబించిన వైఖరి చేసిన ఉపకారం.. బూడిదలో పోసిన పన్నీరేనా?

ఆఫీసు స్టాఫ్ నాకేసి చూసి నవ్వుతున్నట్టు అనిపించింది. మేనేజరు రంగనాథం గారిని పిలిపించాను.

"వీరనారాయణ సెలవు పెట్టలేదట"

"అతనంతే సార్! ఏ వారం తరువాతో వచ్చి సెలవు కాగితం ఇస్తాడు. గ్రాంట్ చేయకుంటే గొడవ చేస్తాడు".

"అతను త్రాగుతాడా"

"త్రాగి ఆఫీసుకూ వస్తాడు"

వీరనారాయణను గురించి నాలో కొద్ది రోజులుగా వున్న రూపం నీట ముంచిన ఇసుక బొమ్మలా విచ్చిపోయింది.

"ఇలాంటి విషయాలలో మనం ఏం చేయాలి?" మేనేజరు కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయాడు.

"సెలవు లేకుండా ఉద్యోగి ఆఫీసుకు గైర్‌హాజరు అవ్వటం చాలా పెద్ద తప్పు. నిబంధనల మేరకు అతడిని సస్పెండ్ చేయవచ్చు. కాని ఆ తరువాత అతను కాళ్ల మీద పడతాడు.. చేతులెత్తి నమస్కరిస్తాడు. అందరూ తనకు అన్యాయం చేస్తున్నారంటూ ఎలుగెత్తి ఏడుస్తాడు- మనకు గతాన్ని విస్మరించే అంత జాలి కలుగచేస్తాడు"


మేనేజరు నన్ను ముద్దాయిని చేస్తున్నట్టు సమాధానం ఇచ్చాడు.


నాచీ చూసుకున్నాను. సాయంత్రం ఆరుగంటలయింది.

లేచి బయటకొచ్చి జీపులో కూర్చొన్నాను. రెండు మూడుసార్లు బరబరమని స్టార్టయి ఆగిపోయింది.

నాలో వీరనారాయణపట్ల ఆలోచనలూ అలాగే ఆగిపోతున్నాయి.

డ్రైవర్ బానెట్ ఎత్తి జీపును బాగుచేసే ప్రయత్నంలో వున్నాడు. దిగి నడడవడం ప్రారంభించాను. ఇంకా వీరనారాయణను గురించిన ఆలోచనతో సుడులు తిరుగుతున్నాయ్ నాలో - మనుషులిలా ఎందుకు ప్రవర్తిస్తారో!



"పిల్లలుగలవాణ్ణి" అన్నాడా రోజు.

పిల్లలు లేని వాడిలా ప్రవర్తిస్తున్నాడీ రోజు.

రూల్సు ననుసరించి సస్పెండ్ చేస్తేనో... వీర నారాయణ పిల్లలు నా ముందు దీనంగా నిలబడినట్టే అనిపించింది.

ఆలోచనల నుంచి తేరుకునే సరికి క్వార్టర్స్ చేరుకున్నాను. గేటు ముందే బయటకు వస్తూ కాలనీ డిస్పెన్సరీ డాక్టర్ కన్పించాడు. "గుడ్ ఈవినింగ్" అన్నారాయన.

"ఏమిటి?" కొంచెం తడపడుతూనే ప్రశ్నించాను. "మరేం లేదు... మెట్లు మీద నుంచి జారారట. కంగారు లేదు. గాయానికి కట్టు కట్టి వస్తున్నాను. నాటే సీరియస్ ఇంజరి - షి విల్ బి ఆల్ రైట్" అంటూ సాగిపోయాడు డాక్టర్.

నాకంతా అయోమయమయింది. అమ్మకు గాయమా? రెండంగల్లో గేటు దాటి వరండాలోకి వెళ్ళాను. జవాను రంగయ్య ఎదురొచ్చాడు. అతనిని ప్రశ్నించడానికి 'ఏం చెపుతాడో' అని భయం వేసింది. హాల్లోకి వెళ్ళాను.

అక్కడ నాకు కన్పించిన దృశ్యం నా ఆందోళనను ఆశ్చర్యంగా మార్చింది.

అమ్మ కుర్చీపై కూర్చొని వుంది. తల మీద కట్టుతో, కనులు మూసుకొని మంచం మీద వాలిపోయి వుంది సీత.

మబ్బు కమ్మిన చంద్ర బింబంలా వుంది ఆమె మోము.

"ఏమయింది?" ప్రశ్నించాను అమ్మను.

"ఏముంది నాయనా? ఖర్మ" మా సంభాషణకు కనులు తెరచిన సీత చటుక్కున లేవబోయింది.

అమ్మ సీతను వారిస్తూ- "నీకు పుణ్యం వుంటుంది. కదల కుండా పడుకో తల్లీ?" అమ్మ మాటలలో బయటకు విసుగు కన్పించి... ఆ విసుగు వెంటే పెట్టుకొని ఎంతటి ఆత్మీయతతో ధ్వనించింది.

ఇవతల గదిలోకి వచ్చి చెప్పింది అమ్మ.

"ఆ దౌర్భాగ్యుడికే మొచ్చిందో... ఇంట్లో అల్లరి చేసి, పెళ్ళాం పిల్లల్ని కొడుతున్నాడట. అడ్డం వెళ్ళిన సీతకూ తగిలాయి దెబ్బలు... పాపం ఎంత రక్తం పోయిందో... పిచ్చి పిల్ల బట్టలంతా రక్తంతో తూలుతూ వచ్చి పడింది. రంగయ్యను పంపించి డాక్టరుగారిని పిలిపించి కట్టు కట్టించాను."

"ఎవరతను?"

"ఇంకెవరు..! ఆ బావ. దిక్కు మొక్కు లేక తనింట పడి వుందిగా... ఏ ఆగడం చేసినా సరిపోతుంది!"

మనిషిని మనిషి కొట్టడమా... అందునా ఆడ పిల్లను... ఎంతటి దారుణం!

"అతగాడెవడో నీ ఆఫీసులోనే పని చేస్తాట్ట" అంది అమ్మ. అలా అనడంలో ఈ దౌర్జన్యాలకు ఆటపట్టు నీ ఆఫీసన్నట్టు ధ్వనించాయి అమ్మ మాటలు.

"అవునా?" అన్నట్టు అమ్మకేసి చూశాను.

"అవును... నీ ఆఫీసేనట అడిగే నాథుడుంటేగా" అంది అమ్మ మళ్ళీ.

ఈ కిరాతక చర్యలు సాగిస్తున్న దుండగీడు నా నీడన ఆశ్రయం పొంది నిర్భయంగా వున్నాడన్న ఆరోపణ వుంది అమ్మ మాటల్లో.

ఎదురుగా వున్న రంగయ్య కేసి చూసి "ఎవరతను?" ప్రశ్నించాను.

"వీరనారాయణ గారండీ" అన్నాడు.

ఎవరో చురకత్తి మొనతో గుచ్చినట్టు ఉలిక్కి పడ్డాను.

"వీర నారాయణ?" అప్రయత్నంగా వచ్చిందీ ప్రశ్న నా నుంచి.

గోవులా కన్పించిన వీరనారాయణ - కప్పుకున్న ఒక్కొక్క "ఉడుపు" లొక్కటొక్కటే తొలగి పోతూ వుంటే బయటపడుతున్న ఆ రూపు ఏ వన్యమృగానిదో అర్థం కానట్టు నిశ్చేష్టితుణ్ణయ్యాను.

* * *

"ఇంకా నిద్ర పోలేదా నాయనా!" అంటూ అమ్మ నా గదిలోకి వచ్చింది. నాచీ చూసుకున్నాను. రాత్రి ఒంటి గంట అయింది. తెల్లవారితే పి.ఇ. ఇన్‌స్పెక్షను. జరిగిన ప్రాజెక్టు పనిని గురించి తయారు చేయించిన నోట్సును సరి చూసుకుంటున్నాను.

"నీవు నిద్ర పోలేదా-" ఎదురు ప్రశ్న వేశాను.

"ఏం నిద్ర నాయనా? నాకు సీతదే ఆలోచనయింది."

'ఏమిటన్నట్టు' అమ్మకేసి చూశాను.

## మాటలు నేర్చిన చిలుక

*మనిషి మనిషికీ ఒక మాటలు నేర్చిన చిలుక వుంది.*
*పంజ్రా - గింజలతో పోషించినంత కాలం సహజంగా అది మాట్లాడదు.*
*మాట్లాడినా మన మాటే మాట్లాడ్తుంది.*
*అలా అని చిలుకను గ్రాంటెడ్‌గా తీసుకుని*
*ఏ పది మంది లోనో సాక్ష్యానికి నిలబెట్టామనుకో*
*ఉప్పు తిన్నందుకు అదెంత విశ్వాసంగా ఉందామనుకున్నా,*
*ఎందుకనో దాని బుద్ధి వక్రిస్తుంది!*
*మనల్ని 'పాపీ!' అని ముద్దుగా పిల్చినా పిల్చొచ్చు.*
*'దొంగా!' అని తీవ్రంగా తిట్టినా తిట్టొచ్చు.*
*ఆ సమయంలో అది మన మాటలను గాలికి వదిలేసి*
*పరిస్థితుల నుంచి పలుకులను అరువు తెచ్చుకుంటుంది.*
*పంజ్రా గింజల ఆశతో దాని నోర్మూయించుదామంటే*
*ఆ ఆశ అడియాసే అవుతుంది*
*పైగా ఇంకా రెచ్చిపోయి యిష్టం వచ్చినట్టు నిందిస్తుంది*
*ప్రతి నిందా నిజమే కావడంతో*
*దానిపీక నొక్కాలన్న ఆలోచనకు బదులు*
*ముఖంపైన చెరిగే చిరునవ్వును*
*రక్షించుకోవాల్సిన తప్పనిసరి బాధ్యత పడుతుంది.*
*డియర్ ఫ్రెండ్స్! ఒక అదృష్టమేమంటే*
*ఎవరి 'చిలుక' పలుకులు వాళ్ళకు మాత్రమే వినిపిస్తాయి.*

— ప్రయాణోక్ యం.వి.

'ఇదెక్కడి దురన్యాయంరా... చీటి మాటికి తాగొచ్చి అలా పెళ్ళాం బిడ్డలని కొడుతుంటే... అతగాడిని 'ఇదేం' అని అడిగే నాథుడే లేడా?"

"ఎవరేం చేస్తారమ్మా" అన్నాను నిస్పృహోయంగా.

"లదేమిటబ్బాయ్! నీవూ అలా అంటావు. నీ క్రింద పని చేస్తున్నాడు. అతగాడి ఆలనా, పాలనా నీకేం సంబంధం లేదా.. పిలిచి 'సరిగా సంసారం చేసుకో, లేకుంటే ఉద్యోగం వూడగొట్టేస్తాను... జాగ్రత్త' అని నాలుగు చీవాట్లు పెట్టలేవూ?"

"ఒకరి స్వవిషయాల్లో కల్పించుకొనే హక్కూ అధికారం నాకు లేవు..."

నా సమాధానం అమ్మకు నచ్చలేదు.

"అదేం మాట నాయనా! బరువు మోసే పెద్దకు బాధ్యత వుండదూ! బుద్ధి చెప్పవలసిన వాళ్ళే... మా కెందుకనుకొంటే ఎలా... ఏమో నాయనా వెనకటికి ఆ మహారాజెక్కడ వున్నారో. మీ తాతగారు ఊళ్ళో ఎవరైనా కీచులాడుకొన్నట్టు చివరికి మొగుడూ పెళ్ళాం అయినా సరే! తెలిసిందా పిలిచి గుడ్లెర్ర చేసి తల నాచేట్టు చీవాట్లు వేసి పంపేవారు. మళ్ళీ వాళ్ళు ఆయన కంట పడడానికి సంవత్సరాలు పట్టేది."

అమ్మ ఇంకా గత వ్యవస్థలో వుండి అలాగే ఆలోచిస్తోంది. సంఘం విడివడి ముక్కలై వ్యక్తులుగా మారిపోయిందని; సామాజిక శ్రేయస్సు స్థానే వ్యక్తి స్వార్థం పీఠం వేసికొందనే విషయం అమ్మకు తెలియదు.

ఆ కాలం హరించి పోయిందని. ఈ యాంత్రిక నాగరిక యుగం తన రంగుల వలయంలో సమాజాన్ని చుట్టివేసి ఉక్కిరి బిక్కిరి చేస్తోందని అమ్మకు ఎలా తెలియ చెప్పడం?

"ఆ రోజులూ.. పరిస్థితులూ వేరమ్మా. మరొకరి వ్యక్తిగత విషయాలలోకి చొరబడే హక్కు నాకు లేదు. నేనుగా చేయగల్గింది... ఏమీ లేదు..." అనేసి తలవంచుకుని నా ముందున్న కాగితాల లోకి మునిగిపోయాను.

ఆపై అమ్మ నిట్టూర్పులే వినిపించాయి నాకు. అక్కడ నుంచి అమ్మ లేచి వెళ్ళింది తన గదిలోకి.

రాత్రి రెండు గంటల వరకూ ఆ రిపోర్టు సరి చూసుకోవడంతో సరిపోయింది.

## పాట రెక్కలపైన

రాత్రి చీకటి మంచులో
ఒక్కో శబ్దమే చల్లగా కరిగి పోతుంటుంది
ఎక్కడా ఆకు అల్లాడదు
నేలమీద మానవ కెరటాలన్నీ విశ్రమిస్తాయి
అంతా ఒక స్పందనకి సిద్ధమైన వేళ
ఎక్కడో ఏ బాటసారిదో హృదయం విప్పుకుని
ఒక పాట రివ్వునవచ్చి నాపైన వాలుతుంది
వానగాలి సోకినట్టు శరీరం జలదరిస్తుంది
లోపలి ఎడారిలో
శిథిలమయ్యే అణువులన్నీ చిగిరిస్తాయి
శరీరం వేల స్వరాల సంగీత వ్యక్తమవుతుంది
పగటి ఆరాటాలూ అసంతృప్తులూ అబద్ధవాయు ప్రసారాలూ
సమస్తం సద్దుమణిగి
మనస్సు ఒక వృక్షం మీద నుంచి
మరో రహస్యాద్భుత లోకంలోకి రెక్క విప్పుతుంది
సన్నటి కాంతి కిరణ మేదో ఒళ్లంతా సుళ్ళు తిరుగుతుంది
వంపులొంపుల వలయవలయాల స్వరరేఖ మీదగా
అవతలి ఒడ్డున వెన్నెల పచ్చిక మైదానం మీదకి
రెండో జీవితంలోకి నడిచిపోతాను
జ్వాలా జలపాతాన్నై
మంచు మబ్బుల లోయల్లోకి
అవ్యక్త ఆనంద వేదనలోకి జారిపోతాను —పాపినేని శివశంకర్



తెల్లవారు ఝామున అయిదు గంటలకే 'మార్కోడుగుట్ట' నర్స్యాట్ హౌస్‌కు వెళ్ళి చీఫ్ ఇంజనీరును 'రిసీవ్' చేసుకోవాల్సిన ఏర్పాట్లు చూడాలి.

అలా మంచం మీద వాలాను. వీరనారాయణ విషయం మనసులో మెదలాడింది. పోనీ అమ్మ అన్నట్టు ఓసారి పిలిచి మందలిస్తేనో!

"నా పెళ్ళాం పిల్లలు.. తిట్టుకొంటాను.. కొట్టు కొంటాను నీకెందుకు" అంటేనో.. అంటాడా.. అంటాడు తాగుబోతు. హద్దేమిటి... ఇదంతా అనవసరం... రూల్సు ప్రకారం అతను ఆఫీసుకు గైర్హాజరయినందుకు చర్య తీసుకొంటే సరి.

* * *

చీఫ్ ఇంజనీర్ ఇన్‌స్పెక్షన్ అయిపోయింది. ఆయన గౌరవార్థం గెస్టు హౌస్‌లో కంట్రాక్టర్లు ఇచ్చిన 'టీ' పార్టీలో మాట్లాడుతూ, ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో సిబ్బంది చూపుతున్న శ్రద్ధ పట్ల ఆయన తన హర్షాన్ని వెలిబుచ్చారు. నాకేసి తిరిగి - సిబ్బందిలో ఇంతటి 'టీమ్ స్పిరిట్'ను రాబట్టిన 'మూర్తి'ని అభినందిస్తున్నాను- మూర్తి నాతోటి ఇంజనీరని చెప్పుకోవడానికి గర్విస్తున్నాను" అన్నారు.

కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

ఆ క్షణం నన్ను నేను మరచిపోయాను.

'టీ' పార్టీ ముగిసింది.

మధ్యాహ్నం చీఫ్ ఇంజనీర్ తిరిగి వెళ్ళబోతూ వుండగా వెళ్ళి కలిసాను. "ఆయనా" "స్టెనో" మాత్రమే వున్నారా గదిలో.

"మిస్టర్! మూర్తీ... మీకో విషయం చెప్పాలనుకొంటున్నాను. మీరేం అనుకోకండి... ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ విషయంలో మీరు కొంత జాగ్రత్త వహించవలసి వుంటుందేమో" అన్నారు.

క్షణకాలం విస్మయపడ్డాను.

"నా లోపాలేమైనా వుంటే... చెప్పండి.. సరిదిద్దుకొంటాను" అన్నాను.

'స్టెనో' వైపు చూశారాయన.

"మీకో కాన్‌ఫిడెన్షియల్ రిఫర్స్" అంటూ స్టెనో ఇచ్చాడో కవరు.

తీసి చదివాను.

దానిని చదువుతుండగానే నన్నెవరో కొరడాతో చరిచినట్టు అయిపోయాను. అది పూర్తయ్యే సాటికి నా మోము రక్తహీనమై తెల్లపోయింది.

"మిస్టర్! మూర్తీ... అవన్నీ నిజమని నేను నమ్మానని కాదు.. కానీ ఇలాంటి పిటీషన్లు రావడానికి అవకాశం ఇవ్వకుండా వుండగలిగితే మంచిది. ఉద్యోగ ధర్మం... వ్యక్తిగతేచ్ఛ ఈ రెంటి మధ్య సమన్వయాన్ని నిగ్రహాన్ని సాధించగలిగినవాడే మనం నిజమైన ఇంజనీర్ల మౌతాము."

నేనాయనకు ఎలాంటి సమాధానం చెప్పగల స్థితిలో లేను - నేరం చేయకున్నా - ముద్దాయిలా వుండి పోయాను.

"మా సూపరింటెండెంట్ ఆ తాలూకు ఫైల్సు అన్నీ చూసి నాకు రిపోర్టిచ్చాడు. ఈ విషయంలో నీ చిత్తశుద్ధిని కానీ నిర్ణయాధికారాన్ని గానీ నేను సంశయించటం లేదు. అధికారిగా మాత్రం విచక్షణాధికారం వుండాలనేదే- నా అభిప్రాయం కూడా. అందువల్ల నీవు వేసిన ఆర్డరును ధృవపరుస్తున్నాను" అన్నారాయన.

మరో అరగంటలో సి.ఇ. వెళ్ళిపోయారు. తిరిగి వచ్చి ఆఫీసులో కూర్చున్నాను. రెండు రోజులుగా సి.ఇ.తో గడిపిన క్షణాలలోని ఉత్కంఠ- అభినందనలతో ఆయన పురికొల్పిన ప్రోత్సాహం చల్లగా చల్లారిపోయింది.

నా క్రింది ఇంజనీర్లూ సెక్షను ఆఫీసర్లూ సిబ్బందీ వచ్చారు. సి.ఇ.గారి ఇన్‌స్పెక్షను ప్రశాంతంగా ముగిసినందుకు వాళ్ళ మొఖాలలో ఉత్సాహం తొంగిచూస్తోంది.

లేని నవ్వును మొఖాన పులుముకొని వాళ్ళందరికి కృతజ్ఞతలు చెప్పి పంపివేశాను.

సి.ఇ.గారిచ్చిన ఆ కాన్ఫిడెన్షియల్ రిఫరెన్సును మరొక్కసారి చదువుకొన్నాను.

"వీరనారాయణ తనపై చార్జెస్ డ్రాప్ చేయించుకోవటానికీ-ప్రమోషన్ పొందటా

నికీ నాకు తన మరదలు సీతను తార్చాడట; పట్టపగలే ఆమె నా ఇంటికి వచ్చి పోతోందట. వీరనారాయణను ప్రమోట్ చేస్తూ నేనిచ్చిన ఆర్డర్సు తప్పటని విచారించమని సి.ఇ.కి పేరు పెట్టకుండా ఎవరో పెట్టిన పిటీషనది.

దానిపై నా రిమార్కు కోరుతూ నాకా పిటీషను పంపబడింది

మసిబారిన నిలువుటెత్తు దర్పణం ముందు నిలుచున్నట్టు ఫీలయ్యాను మరోసారి.

చీఫ్ ఇంజనీరుగారి రాక సందర్భంగా ఆఫీసుకు సెలవైనా పెట్టకుండా గైరుహాజరయిన వీరనారాయణ ప్రవర్తనపై ఆరోపణలకు సంబంధించిన ఫైలు నా ముందుకు వచ్చింది.

మూడు రోజుల తర్వాత ఆఫీసుకు వచ్చిన వీరనారాయణ అనేక అనాంతర కారణాల వల్ల తాను ముందు సెలవు కోసం దరఖాస్తు పెట్టుకోలేకపోయినట్టూ-ఇప్పుడు పెట్టుకొంటున్నట్టు, సదరు సెలవును మంజూరు చేయవలసినదిగా మరీ మరీ కోరుతున్నట్టు ఓ కాగితం పడవేశాడు.

దానిపై ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షను వారు ఫలానా రూలు ప్రకారం సెలవు దరఖాస్తు ముందుగా ఆఫీసుకు రావలసి వున్నప్పటికీ-ఇక్కడ అందుకు భిన్నంగా జరిగినట్లుగా మాత్రమే వ్రాసి "తమ ఉత్తర్వుల కొరకు" అంటూ ఫైలు పంపారు.

"ఇదిగో మీ వీరనారాయణ- ఇతడొక ఆషాఢభూతి- ఇసుమంతైనా తన సేవలు ప్రభుతకు చెల్లించకుండా, బొక్కసంలోని సొమ్మును అన్యాక్రాంతంగా తన జీత భత్యాల క్రింద జమచేసికొంటున్న ఘనాపాటి. అతగాడికి అధికారులన్నా, ప్రభుత్వమన్నా ఎనలేని నిర్లక్ష్యం...! ఏం చేస్తారో- ఏం చేసికొంటారో... మీ యిష్టం"


అన్నట్లు వుందా ఫైలులోని క్రింది వారి వైఖరి.

"నేను తాగి తందనాలాడుతూ కాలక్షేపం చేస్తాను- ఆ కారణానికి సెలవు మంజూరు

చేసుకోండి. ఎవరికోసం చేసుకుంటా'రన్నట్లు వుంది వీరనారాయణ సెలవు దరఖాస్తు.

వీరనారాయణ నా ముందో కాగితం ముక్కను పారవేస్తే- ఆ కాగితం ముక్కకు వినమ్రుడినై తలవొగ్గుతానో- లేక కుపితుణ్ణై చించి తగలెడతానో ఆసక్తితో చూడటానికై వేచి వున్నట్లు, ఎలాంటి వ్యాఖ్యా లేకుండా పంపారా ఫైలు నా ముందుకు ఆఫీసువారు.

నేనేం చేయాలి? రూల్సు ననుసరించి వీరనారాయణను సస్పెండ్ చేయుటమా...




లేక సెలవు మంజూరు చేయటమా? వీరనారాయణపై నేనెలాంటి తీ(వచర్య తీసుకున్నా వచ్చిన పిటీషనుకు భయపడినట్లవుతుందేమో! క్షణం ఏదో చేయాలనే కోపం! మరుక్షణం ఏది ఎలా చేయాలో నిర్ణయించుకోలేని స్థితి.

తుపాను గాలికి చెదరిన నావలా మనసు ఊగిసలాట. ఏదో తప్పు చేసినట్లు గిల్టీగా వున్న మనసు.

ఎటూ తెగని ఆలోచనలు.

ఎందుకో... ఎవరో నన్ను చూసి నవ్వుతున్నట్టు-వెక్కిరిస్తున్నట్టు;నాకు తెలియకుండా నా వెనక ఏదో చప్పుడు అవుతూ వుంటే- వెనకకు తిరిగి చూడటానికి అర్థం కాని భయం!

ప్చ్! ఇంతేనా మనుష్యుల్ని అర్థం చేసుకోవటం, వీళ్ళంతా ఎందుకిలా ఆలోచిస్తున్నారు.

నేనే పొరపడ్డానా. వీరనారాయణ పట్ల వుదారంగా వ్యవహరిస్తున్నాననే (భమలో పడి పోలేదు కదా? అతనే నన్ను వంచించాడా! అసలతని పట్ల వుదారంగా వ్యవహరించటానికి
మానవ హృదయాలలో శుక్లపక్షపు వెన్నెలలా అలముకొని వుండే జాలి; తోటి వారికి మంచి చేయాలి అనే తపనా కావా నేను వీరనారాయణ పట్ల ఉదారంగా వుండటానికి కారణాలు?

మరెందుకు... నా మంచితనానికి సమాధి కట్టే ఈ (ప్రయత్నం? ఆ సమాధికి "సీత" అనే దిష్టిబొమ్మను కూడా (వేలాడగట్టారు!

శతాబ్దాలుగా మానవ నాగరికతతో సాగిరాక, రాళ్ళతో, రప్పలతో-రాక్షసజెముదుతో బీభత్సంగా నిలచిపోయిన 'మార్కోడు గుట్ట'ను కూకటి(వేళ్ళతో కూల్చి వేసి నాగరిక (ప్రపంచాన్ని సృష్టిస్తున్నాం- ఈ (ప్రాజెక్టుతో-

కాని-

మన మధ్య అలముకొన్న అసూయ, కక్ష కార్పణ్యాలను మా(త్రం కూల్చలేక పోతున్నాం!

ఆఫీసులో వుండబుద్ధి వేయలేదు- బంగళాకు బయలుదేరాను-

హాలులో కూర్చొని రేడియో వింటోన్న అమ్మ- ఆ వేళకాని వేళలో నేనింటికి రావటం చూచి కొంచెం ఆశ్చర్యపోయింది. నా వరకు నాకు అక్కడ ఆ క్షణాన 'సీత' లేనందుకు ఎంతో "రిలీఫ్"గా వుంది. "నేనిక సీతను చూడలేను-సీత కన్పించకుండా వుంటే ఎంతో బాగుంటుంది" అనిపించింది.

కోటు, బూట్లు విప్పి మంచం మీద వాలిపోయాను.

"అలా వున్నావేం నాయనా" అంటూ అమ్మ వచ్చింది.

"ఏం లేదు... కొంచెం తలనొప్పిగా వుంది"


నూతన యవ్వనం పొందండి! సంతానవంతులుకండి!!
చర్మవ్యాధులు నుండి విముక్తులు కండి!!!



హస్తప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, దాంపత్య సుఖం లేకపోవుట, సంతానము లేకపోవుట, సొరియాసిస్, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, సుఖసంబంధమైన వ్యాధులు, ఫిస్టులా స్త్రీల కుసుమ వ్యాధులకు, చర్మ వ్యాధులకు చికిత్స చేయబడును. పోస్ట్ ద్వారాకూడా చికిత్స కలదు.

క్యాంపులు

ప్రతినెల 1,16 తేదీలలో రాజమండ్రి, హోటల్ అశోకాలో, కోటగుమ్మం వద్ద.
ప్రతినెల 2,17 తేదీలలో కాకినాడ, వీనస్ A/C లాడ్జి, కల్పనాటాకీస్ వద్ద.
ప్రతినెల 3,18 తేదీలలో భీమవరం, షణ్ముఖలాడ్జిలో.
ప్రతినెల 9వ తేదీన ఒంగోలు, హోటల్ పూర్ణిమ లో, బస్టాండ్ వద్ద.
ప్రతినెల 25వ తేదీన ఖమ్మం, హోటల్ కిన్నెర A.C లో. బస్టాండ్ వద్ద.
* ప్రతిక్యాంపులోనూ ఉ॥గం॥10 నుండి రా॥గం॥10 వరకు పై క్యాంపు తేదీలు మినహా మిగిలిన రోజుల్లో డాక్టరు గారు గుడివాడ క్లినిక్‌లో వుంటారు.

40సం॥ల గొప్ప అనుభవం గల ఆయుర్వేద అలంకార
డా॥ డి.మార్కండేయులు
సెక్స్ & స్కిన్ వ్యాధులకు అనువంశిక ఆయుర్వేద వైద్య నిపుణులు
పార్కురోడ్, గుడివాడ-1, ఫోన్స్: 2522 & 2540

అమ్మ ముఖంలో ఏదో ఆందోళన.

"మరేం లేదమ్మా! నా కొంచెం విశ్రాంతి కావాలి. అంటే- నా కోసం ఎవరొచ్చినా... నన్ను లేపవద్దని రంగయ్యకు చెప్పు"

* * *

చీఫ్ ఇంజనీరు వచ్చి వెళ్ళాక నాలోని ఉత్సాహం ఏమయిందో! నిరంతరం నా మనసు చుట్టూ భ్రమించే... కనులలో మెదిలే ఆ ప్రాజెక్టు ఏమయిందో... ఏదో జడత్వం ఆవహించింది నన్ను.

ఆఫీసుకే వెళ్ళబుద్ధి వేయటం లేదు. ఫైల్సు బంగళాకే పంపమని ఆఫీసుకు కబురెట్టి ఇంటి పట్టునే వుండిపోయాను. వచ్చి కట్టలు కట్టలుగా పడిపోతున్న ఫైల్సును చూడబుద్ధి వేయటం లేదు.

ఏవో పుస్తకాలను ముందేసుకుని కాలాన్ని హరించివేయటం ప్రారంభించాను... కాని... కలత నిద్రలోని మనిషికి నిద్పిస్తున్న సన్నని ఫ్యానుగాలి 'రొద'లా అనుక్షణం నా మనసు వెనక ఏదో సవ్వడి.

"బాబుగారూ! "మిట్ట" సెక్షన్ ఆఫీసరు హరిప్రసాదంగారొచ్చారు" అన్నాడు రంగయ్య- విశ్రాంతిగా వాలు కుర్చీలో కూర్చొని ఏదో పుస్తకంలో మునిగిపోయిన నాతో-

ఇహబంధాలకు దూరంగా వున్న నన్ను మళ్ళీ ప్రాజెక్టు అనే విషయ వాసనలలోకి ఆహ్వానిస్తున్నట్లుందా మేలుకొలుపు. కొంత కాలం నా అంతరంగానికి నన్ను వదిలివేసి ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోతే బాగుండుననిపించింది.

'రేపో, మాపో రమ్మను' అనే మాట నోటి వరకూవచ్చి ఆగిపోయింది.

పాపం! "మిట్ట" నుండి పనికట్టుకొని మరీ వచ్చి వుంటాడు. అదీకాక- హరిప్రసాదం అంటే నాకున్న గౌరవం, ఆదరణ వేరు. విధి నిర్వహణలో నాకు నచ్చినవాడు-

'రమ్మను' అన్నాను.

అక్కడో కుర్చీ వేసి-ఆపై వెయిటింగు రూములో వున్న హరిప్రసాదాన్ని పిలిచాడు రంగయ్య.

"తమతో ఎగువమిట్ట టెంపరరీ బ్రిడ్జి విషయం మాట్లాడదామని నిన్ననే వచ్చాను. కాని మీరు రెస్టు తీసుకొంటున్నట్టు రంగయ్య చెప్పడంతో ఈరోజు వరకు ఆగిపోయాను. ఈరోజైనా... అవతల పని అర్జంటవ్వటం మూలంగా..." అంటూ ఈ రోజు తాను నన్ను కలుసుకోవటానికి తీసుకొన్న చొరవ పట్ల క్షమాపణ చెప్పుకొంటూ ప్రారంభించాడు.

సెలవైనా పెట్టకుండా నేనిలా ఆఫీసుకు- క్రింది ఉద్యోగులకు అందకుండా వుండటానికి నాకున్న ప్రత్యేకమైన హక్కేమిటో క్షణం నాకు బోధపడలేదు. ఈ ప్రభుత్వ యంత్రాంగంలో రంగయ్యకూనాకూ వున్న తేడా నిర్వర్తించే విధులలోనే కానీ... నియమనిబంధనలలో కాదుగా!

ఆమాటకొస్తే అధిక జీతం తీసుకొంటూ ఎక్కువ సౌకర్యాలను పొందుతున్న యాజమాన్యానికి తక్కువ పూచీపడడం జరుగుతోంది. ఇది చాలా అన్యాయం.

నిజానికి క్షమాపణ అంటూ చెప్పుకోవాల్సింది నేను. హరిప్రసాదానికి తనకు గత రెండు రోజులుగా నేను దొరకనందుకు క్షమాపణ చెప్పాను-

"అబ్బే! అదేంటిసార్... మీరు చీఫ్ ఇంజనీరుగారి టూర్‌తో శారీరకంగానూ మానసికంగానూ అలసిపోయి వుంటారు. ఆ మాత్రం విశ్రాంతి తీసుకోకుంటే ఎలా...?" అన్నాడు హరిప్రసాదం.


ఎగువమిట్ట టెంపరరీ బ్రిడ్జి వివరాలేవో మాట్లాడి, నా నుండి తగిన ఆదేశాలను తీసుకొని వెళ్ళిపోయాడు హరిప్రసాదం.

అతను వెళ్ళిపోయాక...

'మీరు అలసిపోయారు' అని అతను అన్న మాటలు వైపు నా ఆలోచనలు సాగాయి. శారీరకంగా కాకపోయినా, మానసికంగా అలసిపోయానేమో అనిపించింది.

ఈ 'అలసి' పోవటం అనే మానసిక దౌర్బల్యం పట్ల నాకెలాంటి విశ్వాసమూ లేదు ఈనాటివరకు. ఆమాటకొస్తే అలా అనేవారిపట్ల ఈసడింపు భావం నెలకొని వుంది నాలో- కాని మొదటిసారిగా నేనూ విశ్రాంతి కావాలి అనుకొనటం ప్రారంభించాను అనే విషయం గుర్తించాను.

నాలోని ఈ అలసటకు కారణం?




చీఫ్ ఇంజనీరుగారి ఇన్‌స్పెక్షను మాత్రం కాదు... మరి?

దీనికి కారకులు... ఆకాశరామన్న... వీరనారాయణలు! అవును... ఆకాశరామన్న పిటీషను రూపుదాల్చి ఇన్ని అభూతకల్పనలతో ప్రత్యక్షమై నాపై 'ఇంత' పెంట పోసును గుమ్మరిస్తే...!

ఎవరిమూలంగా, నా నెత్తిన నిందలు వచ్చిపడ్డాయో- ఆ వీరనారాయణ 'అవన్నీ నిజమే అయి వుండవచ్చు సుమీ!' అన్నట్టు ప్రవర్తించాడు.

అయినా వీరనారాయణను నేను క్షమించాను.

ఎందుకు? అవును... వీరనారాయణను నేనెందుకు క్షమించాను?

ఎందుకో అర్థం కాలేదు. కాదు అర్థం అయింది- కారణం- 'సీత'!

ఉలిక్కిపడ్డాను. "సీతేమిటి?"

నా అధికార పరిధిలో "సీత"అనే 'రూలు' లేదు, "సీత" అనే 'ఫైలు' లేదు.

మరి నా ఆలోచనల తలుపులు తెరచుకొని సీత ఎలా ప్రత్యక్షమయింది?

నా ఆలోచనలలో ఎక్కడో లోపం వుంది. నేనూ ఆకాశరామన్నలా ఆలోచిస్తున్నట్లున్నాను. మానసికంగా అలసిపోవటం అంటే ఇదేనేమో... ఆలోచనలు తొట్రుపడుతున్నాయి.

పట్టు బలవంతాన నా ఆలోచనలను దారి మళ్ళించి వీరనారాయణ పట్ల నా ఉదాసీన వైఖరికి కొత్త కారణాలను అన్వేషింప ప్రయత్నించాను. పలు మార్గాల ప్రయాణింప చేసిన నా ఆలోచనలు తిరిగి ఒకే కూడలికి చేరినట్లు వచ్చి వచ్చి - "సీత" దగ్గరకు వచ్చి ఆగిపోతున్నాయి.

నా ఆలోచనలను ఆపివేయడానికి నిశ్చయించుకొని నాందిగా గట్టిగా కనులు మూసుకొన్నాను.

"నిద్రపోతున్నారు లాగుందమ్మా!" అన్న రంగయ్య మాట.

"అయితే... లేపకు...." అంటున్న అమ్మ జవాబు వినిపించాయి. మరెవ్వరయినా అయితే, నిదురలో వున్నాననే వారి భ్రాంతిని చెదరనిచ్చేవాణ్ణి కాదు. కాని... నా అలభ్యత్వం ఆఫీసు పరిజనానికే కాక- చివరకు అమ్మకు కూడానా?

"రంగయ్యా" అన్నాను.

"అయ్యగారు మెలకువగానే వున్నారమ్మా" చిన్నగా వినిపించాయి రంగయ్య మాటలు.

గదిలోకి వచ్చి నా కెదురుగా కూర్చొంది అమ్మ.

"ఈ మధ్య బొత్తిగా బడలికగా కన్పిస్తున్నావు. మనిషివి కూడా నలిగిపోయావు, రాత్రింబవళ్ళు ఒకటే పని. వేళకు తిండి, నిద్ర లేకుంటే ఆరోగ్యం ఏమైనా వుంటుందా"

అమ్మకు నా ఆరోగ్యం గురించి అప్పుడప్పుడు అలా మాట్లాడడం రివాజే! అలాంటి సమయాలలో ఆమెతో నేను ఏకీభవించకపోవడం కంటే- ఏమీ మాట్లాడక




**"I did it at Apple. So can you!"**

*Anita always thought that she needed to have a mathematics background to learn computers. In fact, even when she came to us she was slightly awed by them. And today, she develops software for hospital management.*

**APPLE TRAINING: BECAUSE LEARNING COMPUTERS IS ALL IN THE MIND**

We, at Apple, believe that deep within every student lies a power. The power to create. To excel. To reach his maximum potential. Born of this belief is the essence of our curriculum.

A curriculum that has been developed, and is moderated and evaluated by The National Computing Centre (NCC) U.K. NCC, which was established by the Government of U.K., believes that the mastery of computers is not based on memorising or, for that matter, maths.

It's based on logic development and programming techniques, and not mere languages. And that trains you to view a problem from all perspectives. Plus, you get the urge to learn more and reach your maximum potential. Which is why you get that special edge, in whichever career you choose. (Apple students are working at leading companies like ET & T, TCS, Lipton, Wipro and Hong Kong Bank, to name a few.)

So, join Apple. And, like Anita, you too can bring out the magic in your mind.

We bring out the magic in your mind.

Apple COMPUTER EDUCATION
ACCREDITED TO NCC, U.K

Hurry! New batch added.

* Beside Apsara Theatre, VIJAYAWADA - 2. Ph. 64382
* 3/1 Brodi Pet, GUNTUR. Tel. 33769

FOR NCC'S COMPUTER COURSES FOR GRADUATES AND UNDERGRADUATES MEET OUR COUNSELLORS, MONDAY TO SATURDAY 9 AM TO 7 PM.

Chaitra-B A358 B R


వూరుకోవడం శ్రేయస్కరం.

"నీకు విశ్రాంతి కావాలి... నాలుగు రోజులు సెలవు పెట్టుకో. అలా మన వూళ్ళు వెళ్ళొద్దాము"

"విశ్రాంతా! ఎందుకమ్మా!"

"అలా అనకు నాయనా! మనిషన్నాక... కొంచెం వెసులుబాటు కావాలి. నిరంతరం అలా అలుపు సొలుపు లేకుండా పని చేస్తే... ఈ శరీరం మాత్రం పని చేయొద్దూ?"

ఒక్కసారిగా లేచి కూర్చొన్నాను. ఇన్నాళ్ళకు అమ్మ నాకు దొరికిపోయింది.

"పోనీ నీవన్నట్లే అనుకొందాము. మరి అలాంటి విశ్రాంతి నీకేదీ? అలాంటి విశ్రాంతిని నీకిద్దామనేగా వంట మనిషిని పెడతానంటే 'ససేమిరా' నన్నాకొన్నావు కాదు. ఏభయి ఏళ్ళుగా నీకు లేని విశ్రాంతి, హాయిగా ఫ్యాను క్రింద కూర్చొంటూ దీవులలో విహరించే నాకెందుకు?"

అమ్మను ఆమె మాటలతోనే వల వేసి బంధించాను అనే చిరు గర్వంతో చూచాను.

అమ్మ ఒక నిట్టూర్పు విడిచి-

"నువ్విస్తానంటున్న విశ్రాంతి వుందే అది నా పాలిట అలసట. ఈ ప్రపంచాన్ని చూసి చూసి ఈ కళ్ళలసిపోయాయి అని కళ్ళకు గంతలు కట్టుకొన్నట్లుంది- నీ విచ్చే ఆ విశ్రాంతి నాకు" అంది.

నా చిరుగర్వం చటుక్కున మాయమయింది. ఒక్కొకసారి అమ్మతో మాట్లాడడం, ప్రవాహానికి ఎదురీదడం లాంటిది.

"ఇంతకూ చెప్పవచ్చిన మాట మరచాను. సీత కన్పించి చాలా రోజులయింది. రోజూ కన్పించే పిల్ల కన్పించకుంటే అదోలా వుంది. పోనీ ఒక్కసారి నేనే వాళ్ళింటి వరకూ వెళ్ళివద్దామని వుంది. ఏమంటావు..."

ఏ వ్యక్తిని గురించి నా ఆలోచనలను మళ్ళించుకోవటానికి ప్రయత్నిస్తున్నానో ఆ 'సీత' ప్రత్యక్షమయింది మళ్ళీ.

"చాప క్రింద నీరులా ఈ సీత ఇలా మా అంతరంగాలలోనికి చొచ్చుకొని వస్తుందేమిటి చెప్మా!"

"ఏమంటావు నాయనా..."

నోట మాట మాత్రం అనకుండా... నా అంగీకారం లేకుండా దేవాలయం కైనా వెళ్ళదు అమ్మ.

"ఎందుకమ్మా" అన్నాను.

బహుశా నా సమాధానం అమ్మను నిరాశ పరచి వుంటుంది. ఆ క్షణాన ఆమె మోములోకి చూడడం నాకిష్టం లేదు. నా చూపును మరెటో మరల్చాను.

"అసలే రోగిష్టిమారిదా తోడపుట్టు, ఆవిడ కెలా వుందో ఏమో! పోనీ పాపం ఆవిడనూ, పిల్లను ఓసారి చూచినట్లుంటుంది" అంది అమ్మ.

సాంప్రదాయబద్ధమైన ఆప్యాయత అనురాగాలు అమ్మ మనసులో నుండి తొంగి చూస్తూ వుంటే-

"సీత" అనే సర్పరజ్జువు నన్ను భయ సందేహాలతో వేధిస్తోంది.

"ఇక్కడ వీరందరికీ నేను ఆఫీసర్ని! వీళ్ళందరూ నా చెప్పు చేతలలో వుండాలంటే వాళ్ళ పట్ల మనం కొంత అధికార వైఖరి ప్రదర్శించాలి. వాళ్ళలో ఒక్కరిలా కలిసిపోతే... అలుసైపోతాము. అందుకని వాళ్ళకి దూరంగా వుండడం మంచిది" అన్నాను.

అమ్మ మౌనంగా వుండిపోయింది.

అమ్మను 'మార్కొండు గుట్ట' అనే ఖైదులో పెట్టి - ఆ ఖైదీకి కనీస సదుపాయాలను కూడా కలిగించటం మానివేసిన కఠిన చిత్తుడైన జైలరు పాత్రలా వుంది నా ఉనికి.

అమ్మ మనసు నొచ్చుకుందేమో అనే భావం కలవరపెడుతోన్నా... సీత నుండి దూరంగా వుండాలనుకుంటున్న నా నిశ్చయాన్ని మాటగా చెప్పలేక వూరుకుండిపోయాను.

"లోపల అయ్యగారితో మాట్లాడుతున్నారు" అన్న రంగయ్య మాటలు వినిపించాయి వరండాలో నుండి.

"అదిగో సీత వచ్చింది" అంటూ ఒక్క ఉదుటున లేచి వెళ్ళింది అమ్మ.

పారిపోతున్న నేరస్థుణ్ణి వెంటాడుతోన్న పోలీసులా వుంది 'సీత' నా ప్రాణానికి ఆ క్షణాన.

సీత నాకు కన్పించకుండానో- నేనే సీతకు కన్పించకుండానో వుంటే బాగుణ్ణు- అనిపించింది.

అమ్మా, సీతా ఉత్తరం వైపు వరండాలో కూర్చున్నారేమో... వారి మాటలు కూడా విన్పించడం లేదు. చకచకా బట్టలు వేసికొని ఆఫీసుకు బయలుదేరాను.

"డ్రైవరు లేడు బాబు" అన్నాడు రంగయ్య.

గారేజిలో వున్న జీపును నేనే బయటకు తీసి ఆఫీసుకు బయలుదేరాను.

ఆఫీసులోకి వెళ్ళానో లేదో- మేనేజరు రంగనాథం జూనియరు ఇంజనీరు 'రఘురాం' వచ్చారు.

"మిమ్మల్ని కలుసుకోవటానికి బంగ్లాకు వద్దామనుకొంటున్నాము" అన్నాడు రఘురాం.

"ఏమిటి?" అన్నట్టు చూసాను.

రఘురాం మార్కోడు ప్రాజెక్టు ఏరియాలోని 'గూడెం' సెక్షనుకు ఆఫీసరు. గూడెం మార్కోడు అడవికి చివరి మజిలీ.

"మిమ్మల్ని 'గూడెం'కు ఆహ్వానించడానికి వచ్చారు రఘురాం గారు. ఎల్లుండి... అంటే కార్తిక పూర్ణిమనాడు అక్కడ గిరిజనులేవో ఉత్సవాలు జరుపుకొంటారట-" అన్నారు మేనేజరు రంగనాథం.

"అవును సార్! మీరూ మా సెక్షను కొచ్చి చాలా రోజులయింది. సెక్షను ఇన్‌స్పెక్షనూ పూర్తి చెయ్యాల్సి వుంది కదా... అదీ అవుతుంది. ఆనాడక్కడ గూడెంలోని ఆ ఉత్సవాలూ చూడవచ్చు. అక్కడి జలపాతాన్నంటుకొని వున్న దేవళాలలో జరిగే ఆ సంరంభం... ఆ అమాయక ప్రజలు ఆనందోత్సాహాలు చూడవచ్చు"

రఘురాం ఆహ్వానాన్ని అంగీకరించాలనిపించింది.

"తప్పకుండా వస్తాను... అయితే ఇన్‌స్పెక్షనుకు మాత్రం కాదు. విశ్రాంతికి"

"సంతోషం సార్"

"నేనే కాదు, మన స్టాఫ్ కూడా వస్తారు" అన్నాను రంగనాథం గారి కేసి చూస్తూ.

"చిన్నపాటి పిక్నిక్‌లా బాగుంటుంది" తన సంతోషాన్ని వెలిబుచ్చారు రంగనాథం గారు.

"అయితే, నేను వెంటనే వెళతాను. కావలసిన ఏర్పాట్లు చేయాలిగా, సెలవిప్పించండి" అంటూ లేచాడు రఘురాం.

మరునాటి మధ్యాహ్నానికి గూడెం వెళ్ళాలనుకొన్నవారంతా మూడు జీపులు, రెండు ట్రక్కుల నిండా సిద్ధమయ్యారు!

గూడెంకు 'పిక్నిక్' పట్ల వాళ్ళంతా ఉత్సాహంగా వున్నారు. సజీవ ప్రపంచానికి దూరంగా బ్రతుకు వెళ్ళింపుకొంటున్న జనానికి ఇలాంటి ఆటవిడుపు ఎంతటి అవసరమో వాళ్ళ ముఖాలు చూచాకగానీ స్ఫురించలేదు నాకు.

రంగనాథం వచ్చి — "సార్! మనవాళ్ళు కొందరు తమ కుటుంబాలతో వస్తున్నారు. మీ అమ్మగారిని కూడా తీసికొనివస్తే బాగుంటుందేమో" అన్నారు.

అవును. నాకు తోచిందే కాదు. బంగళాలో ఆమె ఒంటరిగా వుండట మెందుకు.. పైగా అక్కడి దేవళాలు, జలపాతాలు అంటే అమ్మకు ఎంత ఇష్టమో!

అమ్మకు విషయం చెప్పి బయలుదేరమన్నాను. "మీ ఆఫీసు వాళ్ళంతా వెళ్ళే ఆ ప్రయాణంలో నేనెందుకు నాయినా—" అంది.

"అలా కాదు ... ఇలాంటి ఉత్సవాలలో పాల్గొనేటప్పుడు మనం... వాళ్ళు... అంటూ ఏమీ వుండదు. అంతా సరదాగా ఒకే కుటుంబంలా గడపాలి. మన వూళ్ళో కార్తీక పూర్ణిమకు ఏటి ఒడ్డున స్నానాలు చేసి దీపాలు వెలిగించుకొనే లాంటిదే — అనుకో."

"అలాగే... అయితే సీత కూడా రావచ్చుగా ... కబురెడతాను —" అంటూ రంగయ్యను పిలవటానికి లేచి వరండాలోకి వెళ్ళింది.

'సీతెందుకు' అని అమ్మతో ఎలా అనను... అనలేలా అనటానికి అమ్మ తావిస్తేనా?

జీపులు, ట్రక్కులు వాటి వెంట నేనూ, అమ్మా, సీతా వున్న వాన్ బయలుదేరింది. 50 మైళ్ళ ప్రయాణం సాగిపోయినంత సేపు, అమ్మ తన కాలంనాడు, ఓడ రేవు సముద్ర స్నానానికి ఎలా వెళ్ళేవారో, కాపుదు పున్నమికి, భీష్మేకాదశికి మా వూరి ఏటి ఒడ్డున ఎంతటి కోలాహలంగా వుండేదో... మాఘ స్నానాల విలువెంతో... ఇలా చెపుతూనే వుంది సీతతో—

"ఈ ప్రయాణంతో ఆ రోజులు జ్ఞాపకం వస్తున్నాయనుకో" అంటూ గతంలోకి తొంగి చూస్తూనే వుంది అమ్మ.


సాయంత్రానికల్లా గూడెం అనబడే ఆ లోయ ప్రాంతం చేరాము. ప్రకృతి తన యవ్వనాన్ని దాచుకోలేక విరజిమ్ముకొంటోందా అన్నట్లు రంగుల హరివిల్లులా వుందా ప్రదేశం. ఆకాశానికి ఎక్కుపెట్టినట్లున్న ఎత్తైన వృక్షాలు, వింత వింత రంగుల మిశ్రమంతో విరపూచి పొదరిండ్లలా అల్లుకొన్న పూలతలు.

రఘురాం, నా కోసం అక్కడున్న ఫారెస్టు బంగళాను బాగుచేయించి వుంచాడు. దానిలో అమ్మా, నేనూ, సీత. తతిమా వాళ్ళందరికి కొంచెం దూరంలో టెంట్స్ ఏర్పాటుచేశారు.

పున్నమి వెన్నెల విలువెల్లా పులుముకొన్న ఆ వనకన్య వింత సోయగం హృద్యంగా వుంది.

రఘురాంతోపాటు వాళ్ళ స్టాఫ్ — కొందరుగిరిజనులు మాకు స్వాగత సత్కారాలలో నిమగ్నమయి కనిపించారు. ప్రతివారూ వచ్చి "మీకు సదుపాయంగా వుందా సార్?" అని పలుకరించేవారే.

అంతా బాగానే వుంది.



కాని సీతతోపాటు ఆ బంగళాలో వుండడమే ఏదోగా వుంది. ఆ 'పిక్నిక్'కు వచ్చినవాళ్ళందరూ, నాకేసి వింతగా చూస్తూ ... ఆ వీరనారాయణను గురించి, ఆ పిటీషను గురించి, నా వెనక మాట్లాడుకొంటున్నారేమో!

నా అనుమానం కాని, అసలా పిటీషను వ్రాసిన వాడెవ్వడో ఒక్కడే గదా ... అది రహస్యంగా ... కాబట్టి మరో కంటికి తెలిసే ఆస్కారమే లేదు. 'అనవసరంగా వీళ్ళందరిని అనుమానించటం అనవసరం' అని మనసు సరిపెట్టుకోవాలని ప్రయత్నించాను.

కానీ నా ఆలోచనలకు పగ్గాలు లేకపోవటమేకాక, రెషు మెత్తదనం కూడా తోడయినట్లు అదుపుతప్పటం ప్రారంభించాయి.

అసలా అగంతకుడు వీళ్ళందరి మధ్యా మెసులుతూ రుజావులతో సహా తాను వ్రాసిన పిటీషనుకు సాక్ష్యాధారాలను సేకరిస్తున్నాడేమో? అదే నిజమైతే సీత నాతోపాటు ఈ బంగళాలో వుండటం ఎంత సబబు?

అమ్మతో ఎలాగో సర్దిచెప్పి సీతను టెంట్స్‌లోకి బదిలీ చేయటానికి సంకల్పించి వాళ్ళున్న గదిలోకి వెళ్ళాను—

అపాటికి రాత్రి 11 గంటలు దాటిపోయింది. 50 మైళ్ళ రాలు రప్పల ప్రయాణానంతరం అలసిపోయి నిద్రాదేవి ఒడిలో ఒదిగిపోయారులా వుంది. అమ్మా - సీతా మంచి నిద్రలో వున్నారు.

మినుకు మినుకు మంటున్న ఆ దీపపు కాంతిలో కన్పించిన దృశ్యం నా ఆలోచనలను చెల్లాచెదురుచేసింది. ఒదిగి ప్రక్కనే పడుకొన్న సీతపై తన చేతి నుంచి నిద్రిస్తోంది అమ్మ.

'నా రక్షణలో వున్న ఈ అమాయకురాలిని నా నుండి ఎవరు వేరుచేయగలరు?' అన్నట్లుందా తీరు.

అవును. నా ఆలోచనలు నాని కాని ... అసలు సీత దోషి ఎలా అవుతుంది? ఎందుకవుతుంది? ఎవరో చేసే దుష్ప్రచారానికి బాధ్యత సీతకు అంటగట్టడంలో న్యాయమెంత?

క్షణ కాలం సీతకేసి నా దృష్టి సారించాను. ఆ సన్నని దీపపు కాంతిలో సీత ఆకాశంలో నల్లని మేఘాల మాటున సుదూరంలో మినుకు మినుకు మంటున్న నక్షత్రపు కాంతిలా అన్పించింది. నల్లని కురులు అల్లిబిల్లిగా చెదరి, తెల్లని ఫాల భాగాన్ని కప్పివేస్తుండగా ఎంతో అమాయకంగా నిద్రిస్తోంది.


చిన్నగా వెనక్కి తిరగబోయాను. కాలికేదో తగిలి చిన్నపాటి శబ్దమయింది. చటుక్కున కళ్ళు తెరచి, లేచింది - సీత.

తొట్రుపడిపోయాను. ఏమీ మాట్లాడక అలాగే వుండిపోయాను కొన్ని క్షణాలు.

"మంచినీళ్ళు కూజా మీ గదిలో కిటికీలో వుంచాను" అంటూ, నా కాలికి తగిలి దొర్లిన గ్లాసును తీసి తొలిచి మంచినీళ్ళు అందించింది — సీత.

అమ్మకు మెలకువ రానందుకు నా మనసు కుదటపడ్డట్లనిపించింది. మౌనంగా మంచినీళ్ళ గ్లాసుతోనే నా గదిలోకి తిరిగి వెళ్ళిపోయాను.

** ** **




రాత్రి ఎంతసేపటికోగాని నిద్ర పట్టింది కాదు. తెల్లగా తెల్లవారి మెలకువ వచ్చింది. అప్పటికే రఘురాం అమ్మను, సీతను జీపు మీద ఏటి జలపాతం దగ్గర వదలివచ్చి నా కోసం సిద్ధంగా వున్నాడు.

"అమ్మగారు తెల్లవారు జామునే స్నానం చేయాలి అన్నారు. మీ కెలాగూ ఆలస్యమవుతుందని వారిని అక్కడ వదలివచ్చాను. తతిమా మన వాళ్ళంతా అక్కడ స్నానాలు చేస్తున్నారు. మీరూ బయలుదేరితే వెడదాం సార్!"

లేచి మొఖం కడుక్కోవటం ముగించి బయలుదేరాను.

అక్కడికో మైలు దూరం వుంటుంది జలపాతం. అంటే మార్కోడు అడవి అంతటితో చివరి మజిలీ నందుకొంటుంది. అక్కడొక పెద్ద లోయలోకి పడిపోతుందా నది. ఆ లోయ నంటిన ఓ కొండ చెరియను తొలచి కట్టబడి వున్నాయి చిన్న చిన్న దేవాలయాలు. ఏనాటివో అవి. అందులో విగ్రహాలు విడిగా లేవు. ఆ గోడలకే తొలచి వున్నాయి. పూర్తికాని ఆకృతులు మానవ నాగరికత శైశవ దశలో ప్రావిర్భావం చెందిన శిల్ప కళా విశేషాలేమో!

ఈ దైవ చింతన... ఆరాధనా భావం మానవుణ్ణి ఎన్ని యుగాలుగా వెంటాడుతున్నదో!

రోడ్డు జల పాతానికి పైన కొంచెం దూరంగా ఆగిపోతుంది. అక్కడి నుంచి దిగి, కాలిబాటన లోయలోనికి రావాలి. ఆ లోయ లోనికి దిగి వస్తూ వుంటే ఆ కన్పించే ఎత్తైన మద్ది చెట్లు, బూరుగ వృక్షాలు ఆకాశపు ఆధిక్యాన్ని ప్రశ్నించడానికన్నట్టు నిటారుగా నిలిచి వుంటాయి. అనంతమైన ఆ వృక్ష సంపద; అదో పెద్ద వృక్ష విశ్వ విద్యాలయంలా ప్రత్యక్ష మయింది.

అపరిచిత సాంధువులకు స్వాగత వచనాల్లా పక్షుల వింత వింత కూజితాలు. కిలకిల రావాలు, అదో అపూర్వానుభూతి!

లోయ 'పాదా'నికి దిగితే కాని జలపాతం పూర్తిగా ప్రత్యక్షమవ్వదు. అంతటి ఎత్తు నుంచి ఝరి వేగంతో ఆ లోయలోకి పడి పోతున్న, ఆ జలపాతం ఆ కొండ కోనల్లో ధ్వనించి, ప్రతిధ్వనిస్తుంటే, మానవాళి మనుగడకు, ఆ నదీమతల్లి తాను పొందులోన్న ప్రసవ వేదనలా వుంది. ఆ జలధారలు సుడులు తిరిగి, నురగలై పొంగి పొరలి, చిన్నగా ప్రశాంతంగా పొంగి తిరిగి గంభీరంగా సుదూర తీరు భూముల కేసి సాగిపోతున్న ఆ దృశ్యం - ఏ మహా ఋషి పుంగవుడో, తపోగ్ని జ్వాల నుంచి చల్లబడి, శాంతించి, కరుణామయుడై సాగిపోతున్నట్టు గోచరిస్తోంది.

దిగువ స్నానాలు ముగించి బట్టలు ఆర పెట్టుకొంటున్నారంతా. అప్పటికే అమ్మా, సీతా స్నానాలు ముగించి ప్రక్కనున్న దేవాలయంలోకి వెళ్ళారట.

"స్నానం చేస్తారా సార్" అడిగాడు రఘురాం.

ఎప్పుడో లోకనాథం మాస్టారి వీధి బడిలో చదువుకుంటున్న రోజులలో రాత్రిళ్ళు మేస్టారి ఇంటిలోనే చదువుకుని అక్కడే పడుకొనేవాళ్ళం. ఆ రోజుల్లో మాస్టారు తెల్లవారు ఝామున నిద్రలేపి ఏటి ఒడ్డుకు తీసుకొని వెళ్ళి స్నానాలు చేయించేవారు. ఆ శిష్య కోటిలో ఒకణ్ణిగా, కార్తీక స్నానాలు, మాఘ స్నానాలు ఎన్నోసార్లు చేశాను.

ఆ అలవాటు తప్పిపోయి చాలా రోజులయింది. తాను స్నానం చేస్తానని రఘురాం నీటిలోకి దిగాడు. ఒడ్డునే వున్న రాతిపై కూర్చొని ప్రవాహాన్ని పరిసరాలను చూస్తూ కాలం గడిపి వేసాను. ఆ తర్వాత అలా దేవాలయం కేసి దారి తీసాను.

మొదటి దేవాలయం ద్వారం వద్ద సీత కన్పించింది. తడిసి వున్న పొడవాటి తన కురులను తువ్వాలుతో తుడిచి, ఆరబెట్టుకుంటోంది. మొహానికంతా అడ్డంగా పడి వున్న కురులడ్డుకోగా నన్ను చూడలేదులా వుంది. అలానే కొంచెంగా వంగిన భంగిమలో వుండిపోయింది.

ఎర్రని సిందూరం లాంటి పట్టుచీర ఒంటిపై నిండుగా వుంది; గుర్తు పట్టాను ఆ పట్టు చీర అమ్మది. పోయినసారి మద్రాసులో సెంట్రల్ ఇరిగేషన్ కమీషన్ వారి మీటింగ్‌కు వెళ్ళినప్పుడు కొన్నాను.

'నాకెందుకు నాయినా! వున్న పట్టుచీరలు చాలవూ" అంటూ అమ్మ ఆ చీరెను కట్టనేలేదు.

అమ్మ కోసం పరికించాను. లోపలెక్కడో వుందిలా వుంది. లోపలికి వెళ్ళాలంటే ద్వారానికి అడ్డుగా సీత.

అలా చూస్తూ వుండిపోయాను!

జట్టుంతా ఒక్క తల విదిలింపుతో వెనక్కు వేసికొంటూ ఎదురుగా నిలిచి వున్న నన్ను చూసి వులిక్కి పడింది సీత.

నేనూ చిన్నపాటి జలదరింపుతో సర్దుకొన్నాను. "మీ అమ్మగారు లోపల వున్నారు. మిమ్మల్ని స్నానం చేసి రమ్మన్నారు. ఇదిగోండి తువ్వాలూ, బట్టలూ" అంటూ రాతి ద్వారబంధం ప్రక్కనే వున్న 'బ్రీఫ్'లో నుంచి తీసింది.

"స్నానమా?"

"అవును కార్తీక పూర్ణిమ పర్వదినం"

"కాని, చలి... చన్నీళ్ళ స్నానం...

"మీకు అలవాటేనటగా. అమ్మగారు చెప్పారు. ప్రవాహ జలంలో సంవత్సరానికి కొక్కసారైనా స్నానం చేయాలట. ఆరోగ్యానికి మంచిది."

నా సమాధానానికి ఎదురు చూడకుండా తువ్వాలు పంచె నా చేతిలో పెట్టింది - సీత

ఏదో చెప్పబోయాను.

చిన్న చిరునగవు మోముతో - "స్నానం చేసి రండి లేకుంటే మీ అమ్మగారు బాధపడతారు-" అంది సీత.

మరో మాట మాట్లాడడానికి నాకవకాశం లేకపోయింది.

సీత అక్కడ నుంచి వెను తిరిగిపోవడంతో.

వెనక్కు తిరిగి ఏటి రేవు దగ్గరకొచ్చాను. "స్నానం చేస్తారా. రండి. నీళ్ళు చల్లగా లేవు హాయిగా వుంది" కుత్తుక నీళ్ళలో వుండి రఘురాం పిలిచాడు.

నీళ్ళలోకి దిగాను.

ఏదో చక్కలిగింత. అదో విధమైన గగుర్పాటు. అర్థంకాని హాయి! "అవును సంవత్సరానికొకసారైనా ప్రవాహ జలంలోస్నానం చేయాలి."

రఘురాం నాకు రెండు బారల దూరంలో నీళ్ళలో మునుగుతూ తేలుతూ ఏవో కబుర్లు చెపుతూనే వున్నాడు.

ఇక్కడో బృహత్తరమైన హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు కట్టవచ్చు సార్.. కావలసినంత ఎలక్ట్రిసిటీ.

స్నానం ముగించి ఒడ్డుకొచ్చి బట్టలు మార్చుకొన్నాను.

"తనివి తీరడం లేదు సార్? మరి కొంచెంసేపు స్నానం చేయాలని పిస్తోంది" అంటూ రఘురాం ఈదుకొంటూ నీళ్ళలోకి వెళ్ళిపోయాడు.

నీటి ఒడ్డుకు సీత వచ్చింది.

తువ్వాలుతో సెనవేసి కొప్పు చుట్టుకొని వుంది. నా చేతిలోని తడి తువ్వాలు తీసికొని "మీరు దేవాలయంలోకి వెళ్ళండి. అమ్మగారు ఎదురు చూస్తున్నారు" అంటూ, నీళ్ళలో తువ్వాలును పిండడం ప్రారంభించింది.

"అదలా వుంచండి. రంగయ్య వచ్చి తీసుకొని వస్తాడు." "ఫరవాలేదు లేండి" తువ్వాలును పిండేసి ఒడ్డుకొచ్చింది.

తడిసిన ఆమె పాదాలు లేత పద్మాల్లా వున్నాయి. నొసట సన్నకుంకుమరేఖ ఎర్రగా, జడలంతా కప్పుకొన్న చీరకు తళుకులా వుంది.

తువ్వాలుతో తలవెనుక చంద్రాకృతిలో చుట్టుకున్న తలకట్టుతో దారి తప్పిన ఈ లోయలో చిక్కుకుపోయిన ఏ వనదేవతలానో వుంది సీత.

ఏటి ఒడ్డున "వెలిగించి వదిలివేయబడిన" కార్తీక దీపంలా వుంది సీత.

"అమ్మగారు రమ్మంటున్నారు బాబూ?" రంగయ్య పిలుపు విని కదిలానక్కడ నుంచి.

జలపాత ధ్వని విచిత్రాలాపనలా వుంది.


వెనక్కి తిరిగి చూసాను. తడిబట్టల బ్రీఫ్‌తో రంగయ్య, ఆ వెనక సీత వస్తున్నారు. మధ్య మధ్య ఆగి చుట్టూ వున్న కొండ చరియల్ని, ఆ చరియల్ని అంటుకొని ప్రాకుతోన్న లతలను చూస్తూ నడుస్తోంది సీత.

ప్రకృతిని చూచి సీత పరవశిస్తోందో, సీతను చూసి ప్రకృతి అబ్బురపడిపోతోందో అర్థం కాలేదు.

దేవాలయంలోకి వచ్చాం.

"స్నానం చేసావా...ఏమో చేయవేమో అనుకున్నాను" అమ్మ కనులలో తృప్తి మెదిలింది.

సగం సగం మలచబడ్డ ఆ విగ్రహాలను చూస్తూ వుండిపోయాము. అప్పటికే అమ్మ




పూజ దీపారాధనా పూర్తిచేసిందిలా వుంది. అగరొత్తుల వాసనా, కర్పూరపు పరిమళం సెనవేసికొని వస్తున్నాయి.

"ఏమో అనుకున్నాను కాని- ఎంత ప్రశాంతంగా వుందనుకొన్నావు ఈ దేవాలయం.. అచ్చు మన "వేణుగోపాలస్వామివారి కోవెలను దర్శించినట్టుందనుకో" అంది అమ్మ.

"తీర్థం తీసుకోవాలి మీరు" అమ్మ సీతకు తీర్థాన్ని ఉద్ధరిణతో "పాదోదకం పావనం శుభం" అంటూ యిచ్చింది.

సీత వినయ స్మిత నయనాలతో తీర్థాన్ని కళ్ళకద్దుకుని సేవించి మస్తక సేచనం చేసింది.

"కావాలంటే ఆ గ్లాసెడు కొబ్బరి నీళ్ళూ త్రాగేస్తాను. కాని అలా కళ్ళకద్దుకోవడం లాంటి ఆ పనులన్నీ చేయడం మాత్రం నా వల్ల కాదు" అన్నాను.

"అలా అనకు నాయనా! ఈ చదువులు చదివినంతమాత్రాన భగవద్దూషణ చేయాలా?"

ఈ చదువు నన్నావహించి నాలోకి భక్తిరసాన్ని హరించి వేసిందని అమ్మ అనుమానం.

లేకుంటే చిన్ననాట పుసులూరులో వుండగా ఆంజనేయ గుడి చుట్టూ నే చేసిన ప్రదక్షిణలు, చిన్న గుడి భజన బృందంతో నే నెరపిన చెలిమి, మా బాబాయితో కలిసి మల్లిఖార్జునాలయానికి ప్రతి నిత్యం తరలివెళ్ళి అమ్మగారి కుంకుమను, అయ్యగారి విభూతిని ధరించటం లాంటి భక్తి తత్పరత నాలో లుప్త మవ్వడానికి కారణం మరేమిటి- ఆమె ప్రశ్న.

"పోనీ ప్రసాదమన్నా తీసికో" కొబ్బరి చిప్పను నా చేతిలో వుంచింది.

"దేవాలయ దర్శనం మొత్తంలో నాకిష్టమైన ఘట్టం ఇదే" అన్నాను కొబ్బరిచిప్పను తీసికొంటూ.

అమ్మ నమ్మే భగవంతుణ్ణి ఏదో అని అమ్మను ఉడికిస్తూ చిన్నవాణ్ణయిపోవడం నాకు చాలా సరదా!

"చాల్లే ఊరుకో అబ్బాయ్—"

కొబ్బరిచిప్పను రాతి ద్వారానికేసి పగలగొట్టాలనే నా ప్రయత్నంలో చిప్ప బెసికి అరచేయి లోపల భాగం చిట్లింది.

"అబ్బా!"

"ఏమయింది?" ఆదుర్దాగా ప్రశ్నించింది అమ్మ.


"మరేం లేదు. కొంచం చర్మం చిట్లింది"

"కొంచెం ఏమిటి నాయనా... రక్తం అలా కారుతుంటేను"

ఏం చేయాలో తోచక అమ్మ కంగారుపడిపోతోంది.

చేతిరుమాలు బ్రీఫ్‌కేసులో వుండిపోయింది. రంగయ్య బయట ఎక్కడో వుండిపోయాడు ఆ బ్రీఫ్‌తో.

'అయ్యో! రక్తం కారిపోతోంది' చటుక్కున తన తల కట్టుకున్న తువ్వాలు లాగివేసి అమ్మ చేతిలో మిగిలిన తీర్థంతో ఓ వైపు తడిపి చేతికి చుట్టింది సీత.




పురివిప్పిన నెమలి పింఛంలా నల్లని కురులు నేల వరకు జీరాడాయి.

అమ్మా సీతా నా గాయంకేసి ఆదుర్దాగా చూస్తూ వుంటే- ఆశ్చర్యంగా సీత కురులకేసి క్షణ కాలం చూస్తూ వుండిపోయాను.

రక్తం ఆగిపోయింది.

''పాపం కదా అని స్నానం చేసి గుడిలోకి వస్తే మీ దేవుడు చేసిన అఘాయిత్యం చూడండి'' అన్నాను.

''దైవ దూషణ కూడదు అంటే వినవు కదా!'' అమ్మ విసుక్కున్నంతగా అంది.

''పోనీలెండి! ఈ జరిగిన దానికి దేవునిదే బాధ్యత అంటున్నారుగా... అంటే అసలు దేవుని ఉనికిని ఒప్పుకుంటున్నారన్నమాటే కదా!'' అంది సీత అమ్మతో

ఉలిక్కిపడ్డట్టుచూసాను సీతకేసి.

నా భగవన్నిరసనలో నుండి భగవంతుణ్ణి వెలికితెచ్చిన సీతను అలా చూడాలని పించింది.

విశాలమైన ఆ కళ్ళు, ఎర్రని ఆ చిన్న పెదవులు, వాటిపై వెన్నెలలా వున్న ఆ చిన్న దరహాసం... పాలరాతి విగ్రహంలా ఎక్కడి నుండో భువిపై జారిపడిన కళాఖండంలా వుంది సీత.

ఆశ్చర్యంతో మొదటిసారిగా సీతను ఆసాంతం చూసాను.

రఘురాం...రంగయ్య వచ్చారు.

''ఏమిటి సార్! ఏమయింది?'' ప్రశ్నించాడు రఘురాం నా చేతిని, తువ్వాలు కట్టును చూస్తూ!

''ఏమీ లేదు. కట్టుపాటి గాయం కాదు'' అన్నాను తువ్వాలు వూడదీస్తూ.

చిన్న రక్తపుచారిక వుంది. అంతే!

''మధ్యాహ్నం నుండి ఇక్కడ వుత్సవాలు ప్రారంభమవుతాయి. మనం ప్రస్తుతానికి బంగళాకు వెళ్ళి సాయంత్రం రావచ్చు'' అన్నాడు రఘురాం.

అంతా బంగళాకు తిరిగివెళ్ళాం.

బంగళాకు తిరిగి వచ్చిన కొద్ది క్షణాలకే నల్లని మబ్బులు చుట్టూ లేచాయి. మరికొంత సేపటికి సన్నగా ప్రారంభమయ్యాయి చినుకులు.

అలా చిన్నగా మొదలయిన చినుకులు వర్షంగా మారిపోయాయి. మధ్య మధ్య తళుక్కుమంటూ మెరుపులు, గర్జించే మేఘాలు. వర్షం కుండపోతగా తయారయింది.

''ఇంకేం ఉత్సవాలు జరుగుతాయ్!'' అంది అమ్మ ఆకాశానికేసి చూస్తూ!

ఆకాశానికి చిల్లులు పడ్డట్టు జల ధారలు. రయ్యిమంటూ వర్షపు రొద. ఆకాశం, భూమి ఒకటైనట్లు మంచుపొగ లాంటి వర్షం.

ఎత్తయిన ఆ ప్రదేశం నుండి వర్షాన్ని చూస్తుంటే ప్రకృతిలో వున్న బీభత్సం కన్నుల ముందు ప్రత్యక్ష మౌతోంది. రివ్వు రివ్వుమంటోన్న వర్షపు హోరులో... ఫెళ ఫెళ మంటూ పిడుగు పాటులా ఉరుములు, ఎక్కడో ఏ వృక్షమో కూకటి వేళ్ళతో సహా ప్రళయ గర్జన చేస్తూ కూలిపోతున్న ధ్వని. వర్షపు నీరు వరదలై, ఏరులై, పాయలై, ఆ కొండ చెరియల నంటి లోయలోకి జారి పోతూ సహస్ర జల పాతాల్లా ప్రత్యక్ష మౌతున్నాయి.

ఆగకుండా... ఒకటే వర్షం!

''నాకు కార్తీక పూర్ణిమ... ఉపవాసం! వద్దంటే వినకుండా తానూ వుంటానం టోంది సీత...... నీకొక్కడికే భోజనం. వంట కూడా అయిపోయింది-''

వర్షాన్ని చూస్తూ బంగళా వరండాలో కూర్చొన్న నా దగ్గర కొచ్చింది చెప్పింది అమ్మ.

ఉపవాస వ్రతం లాంటిది కాదు కాని... ఇలాంటి వర్షం రోజున భోజనం చేయటం నాకూ ఇష్టం వుండదు...... ''మంచి కాఫీ అరగంట కరగంటకూతాగుతూ, ఏ చక్కని పుస్తకమో చదువుకొంటూ వర్షాన్ని అనుభవిస్తూ వుండిపోవాలని పిస్తుంది'' అన్నాను—

''అచ్చు... మీ తాతగారిపోలికే నీది... ఆయన గారూ అంతే... కాకుంటే కాఫీలు ఆనాడు లేవనుకో... వర్షం వస్తే చాలు వరండాలో కుర్చీ వేయించుకుని దుప్పటి కప్పుకుని, భారత, భాగవతాలు చదివి వినిపించుకొనేవారు.''

మా సంభాషణ ఎక్కడవిన్నదో- కాఫీ కప్పుతో ప్రత్యక్షమయింది సీత.

''అబ్బే! ఏదో ప్రసంగవశాత్తు అన్నాను - అంతే-''

''పరవాలేదు! మంచి కాఫీనే... తాగండి. మళ్ళీ చల్లారిపోతుంది-'' అంది సీత.

తళుక్కు మని మెరిసిందో మెరుపు. అమ్మ లోపలకు వెళ్ళి పోయింది. మెరుపు

నంటి పెట్టుకొని వచ్చే ఉరుమంటే అమ్మకు భయం.

ఫెళ ఫెళ మందో ఉరుము.

సీతకూ భయమే లాగుంది. కళ్ళు గట్టిగా మూసికొని మొహం అదోలా పెట్టింది.

"ఉరుములంటే భయమా?" ప్రశ్నించాను. సీత సమాధానం చెప్పలేదు. అవునని భావాన్ని స్ఫురింపచేసే చిరునవ్వు నవ్వింది.

"అయితే, లోపల అమ్మ దగ్గరకు వెళ్ళండి-"

ఖాళీ కాఫీ కప్పును తీసుకొని పోతూ "మీరు మాత్రం ఈ ఈదురు గాలిలో ఎందుకు... అసలే ప్రొద్దున చన్నీళ్ళ స్నానం చేసారు కూడా... లోపలకు రండి..." అంది సీత.

ఆ రోజంతా కురిసింది వర్షం. ఎడ తెరిపి లేని వర్షం. భూనభోంతరాళాలను దద్దరిల్ల జేసిన వర్షం. ఆకాశం భూమీ కలసి పోయినట్లయిన వర్షం.

వెయ్యెత్తితే అందేట్లు ఆత పత్రాల్లా ఆకాశాన్ని ఆవరించి వర్షించాయి మేఘాలు. ఆ మార్కొండు గుట్టను నాన్చివేయనున్నట్టు - ఆ జలధారలతో ఆ లోయను ముంచెత్తనున్నట్టు ఒకటే వర్షం!

సాయంత్రం ఎప్పుడయిందో - పగలు రాత్రిగా ఎప్పుడు మారిపోయిందో గుర్తించలేనంతటి వర్షం.

వరండా అంతా చిమ్మ చీకటి.

"బయట గాలికి దీపం నిలిచేలా లేదు... ఈ చీకటిలో ఎందుకు... లోపలికి రండి" అంది సీత.

సీతకు తిరిగి నేనెలాంటి జవాబూ యివ్వలేదు.

ఇలాంటి చీకటిలో ఒంటరిగా కూర్చోవటం... అలా కూర్చొని అంతరాంతరా లలో ప్రత్యక్షమయ్యే పూర్వ సంఘటనల జ్ఞాపకాలను నెమరు వేసికోవటం నాకు చాలా ఇష్టం.

సీత లోపలకు వెళ్ళిందిలా వుంది.

రయ్యమంటున్న గాలి సవ్వడిలో తల లూపుతున్న పొడుగైన చెట్లు నసక నసగ్గా శివమెత్తి చిందు లేస్తున్నట్టు కన్పిస్తున్నాయి.

"మీ అమ్మగారు రమ్మంటున్నారు"— వచ్చి పిల్చింది సీత. లేచి లోపలకు వెళ్ళాను. గదిలో టేబులు మీద లష్టరు లాంపు వెలుగుతోంది. ప్రక్కనే మంచం మీద దుప్పటి కప్పుకొని అమ్మ. దీపం ముందు తెరచిన పుస్తకం. సీత చదివి విన్పిస్తోందిలా వుంది.

"ఒక్కడివే ఆ చలి గాలిలో ఎందుకు నాయినా?" అంది అమ్మ. టేబులు ముందున్న కుర్చీలో కూర్చొన్నాను. నా కెదురుగా సీత నిల్చునే వుంది. ఈ ఒక్క దినంలో ఎంత మార్పు! సీత సాన్నిధ్యం నాకు భరింపరాని స్థితి నుండీ...... ఆమోద స్థితికి మారిపోయింది. ఏ ఆకాశ రామన్నో మరో పిటీషను క్రొత్త ఆరోపణలతో తయారు చేసి పంపవచ్చునే తలంపు పట్ల నాకు నిర్లక్ష్యం ఏర్పడిపోయింది. ఆకాశ రామన్న ఊరకుక్కలాంటి వాడు. మొరుగుతూనే వుంటాడు. దాన్ని ఖాతరు చేయవలసిన అవసరం నాకు లేదు అనే భావం నాకు తెలియకుండానే సన్నాహించింది.

"చలి ఎక్కువగా వుంది. ఆ కిటికీ తలుపులు వేస్తావా అమ్మా!" అంది అమ్మ సీతతో. కిటికీ తలుపులు మూసి వచ్చి, ఏదో అనుమానం వచ్చిన దానిలా అమ్మ నుదిటిపై చేయి వుంచి - "అబ్బా ; జ్వరం కాలిపోతూంది-" అంది సీత.

"జ్వరమా-" అంటూ అమ్మ దగ్గరకు వెళ్ళాను.

"ఏదో ఒళ్ళు కొంచెం వెచ్చబడినట్లుంది. మరేం కంగారు లేదు" అంది అమ్మ.

"కొంచెం వెచ్చబడటమేమిటి కాలిపోతోంటేను" అన్నాను మంచం ప్రక్కనే వున్న స్టూలు మీద కూర్చొంటూ.

అదేం పెద్ద జ్వరం కానట్లు మాట్లాడటానికి అమ్మ ప్రయత్నిస్తున్నా ఆమె మాటల్లో చిన్నపాటి వణుకూ, తడపాటు — కన్పిస్తూనే వున్నాయి.

"ఏమిటోనమ్మా! వయసు మీరి వస్తున్నా నీవు మాత్రం ఈ చన్నీటి స్నానాలు, ఉపవాసాలు మానవు" అన్నాను.

"చన్నీటి స్నానాలు మానితే కుదుటపడిపోతాయా ఆరోగ్యాలు. ఇది వచ్చే పొద్దా - పోయే పొద్దా?"

అమ్మ మాటలలో నిస్సహాయత ధ్వనించింది. ఏం చేయాలో తోచలేదు. కనీసం అమృతాంజనమైనా దొరకదు. నిజంగా అడవిలో నిలచినట్లుంది. రాత్రి 8 గంటలే అయినా ... ఎంతో పొద్దుపోయినట్లుంది.

కిటికీ దగ్గరకు వెళ్ళి బయటకు చూస్తూ నిలబడ్డాను. నల్లని కాటుక రాసిలా చీకటి ... చల్లని ఈదురుగాలి. చినుకులు పడుతూనే వున్నాయి. తెల్లవారితే గాని తిరిగి ప్రాజెక్టు ఏరియాకు వెళ్ళటం కష్టం.

మాతోపాటు డిస్పెన్సరీ డాక్టరుగారు రాలేదు! "ఈ జ్వరం ఎంతసేపుంటుంది నాయినా... మరో ఘడియకు అదే తగ్గుతుంది. లేచి భోజనం చెయ్! పాపం! సీత కూడా పొద్దుటి నుండి ఉపవాసం" అంది అమ్మ.

అమ్మకు ఒంట్లో బాగాలేదంటే, నా మనసు మూగగా, దిగులుగా వుంటుంది.


సీత డైనింగు టేబులున్న గదికేసి వెళ్ళింది.

"నా కాకలి లేదమ్మా! ఆ అమ్మాయిని తినమను" అన్నాను.

"అదేమిటి... అలా అనకు... ఒక పూట తినీ, తినకా వుంటే ఆరోగ్యం పాడవుతుంది" అని స్వరాన్ని తగ్గించి, "నేనూ, నీవూ తినకుంటే సీత భోంచేస్తుందా... అసలే బిడియస్తురాలు" అంది.

అవునేమో ననిపించింది. లోపలకు వెళ్ళాను. "మీరు ఏమీ అనుకోవద్దు — నాకు ఆకలిగా లేదు. పైగా అమ్మకలా వుంటే ఏదోలా వుంటుంది. భోజనం చేయలేను. నేను మానానని మీరు మానవద్దు. మీరు భోజనం చేయండి" అన్నాను.

సీత నా కేసి చూడలేదు. నా నుండి ఇలాంటిదేదో వినటానికే సిద్ధమయిన దానిలా మౌనంగా ఏదో చేస్తూ వుండిపోయింది.






"నేను అమ్మ దగ్గరుంటాను. మీరు భోజనం చేసి రండి" వెనక్కు తిరగబోయాను.

"ఉండండి... పోనీ కొంచెం మజ్జిగైనా తీసుకోండి" గ్లాసులో పోసి ఇచ్చింది.

ఆ క్షణాన ఏదీ తీసుకోవాలని లేదు... కానీ అదైనా తీసుకోకుంటే సీత నొచ్చుకొంటుందేమో అనిపించి గ్లాసు తీసుకున్నాను.

"పోనీ మనం తిరిగి ఈ రాత్రే ప్రాజెక్టుకు వెళ్ళిపోతే అమ్మగారిని డాక్టరుకు చూపించవచ్చు కదూ?" అంది సీత.

"కాని ... వాతావరణం బాగాలేదు. ఈ వర్షానికి దారంతా పాడయిపోయి వుంటుంది. ఈ చీకటిలో ప్రయాణించటం కష్టం. తెల్లవారితేనే..."

కాని సీతకు వెంటనే వెడితే బాగుండు అనిపిస్తోందిలా వుంది. నా జవాబుకు నిరుత్సాహంగా చూసింది.

"మీరు అమ్మగారి దగ్గరకు వెళ్ళండి - నేనివి అన్నీ సర్ది వస్తాను."

"మీరు భోజనం చేయటం మాత్రం మానకండి" అన్నాను.

"అలాగే చేస్తాను. మీరూ నాకో పని చేసిపెట్టాలి"

ఏమిటన్నట్లు చూశాను.

"మీరు నాకంటే అన్ని విధాలా పెద్దవారు. నన్ను 'మీరు' అనకండి."

"కొత్తవాళ్ళను నీవు" అనటం నా కలవాటు లేదు."

"అలా అయితే ఈ ప్రపంచంలో ఒకరి కొకరు అంతా కొత్తవారే. మరో విధంగా ఆలోచించగలిగితే అంతా పాతవారే" తల వంచుకొని మాట్లాడింది సీత.

సీత అన్నదేదో నా కర్థమవ్వలేదు —"మీరంటున్నదేమిటో నా కర్థం కాలేదు" అన్నట్లు వుండిపోయాను.

"నన్ను 'నీవు' అని సంబోధించండి చాలు" అంది.

అమ్మ వున్న గదికి తిరిగివచ్చాను. అమ్మ కళ్ళు మూసుకొని మగతగా పడుకొని వుంది. చప్పుడు చేయకుండా మంచం పక్కనున్న కుర్చీలో కూర్చున్నాను.

మరో కొద్ది నిమిషాలకు సీతా వచ్చింది, పమిటచెంగుకు చేతులు తుడుచుకొంటూ.

సీత భోజనం చేసి వుండదు అనిపించింది.



అమ్మ కనులు తెరచి "భోజనాలయ్యాయా?" ప్రశ్నించింది. అయ్యాయన్నట్లు తలూపాను. లేదంటే అమ్మ వూరుకోదు. తానే లేచి వస్తానంటుంది.

ఇక సీతనూ నేనేమీ ప్రశ్నించలేదు. ప్రక్క గదిలో నా బెడ్ పరచి, దుప్పట్లు సరిచేసి వచ్చి మీరు పోయి పడుకోండి. వారి దగ్గర నేనుంటాను' అంది సీత.

వెళ్ళమన్నట్లు మౌనంగా చూసింది అమ్మ. వెళ్ళి పక్క మీద వాలాను. బయట గాలి సవ్వడి చేస్తూనే వుంది. మనసేం బాగు లేదు. అమ్మ ఆరోగ్యం సడెన్‌గా ఇలా అయిందేమిటి? ఆమె మోములోని నిస్సహాయత ఆ స్వరంలోని నిస్పృహ నన్ను కలవరపరుస్తున్నాయి. మనసులో చలిగాలిలా తలపులు జాలువారుతుండగా ఎప్పుడు నిద్రపట్టిందో మగతగా నిద్రపట్టింది.

తెల్లవారుజాము మూడు గంటలయి వుంటుంది. గది గుమ్మం ముందు నిలబడి — "ఏమండీ!" అని పిలిచిన సీత కంఠస్వరానికి చటుక్కున లేచాను — 'ఏమిటి' అంటూ.

"మీ రొక్కమాటిలా రండి ... అమ్మగారి పరిస్థితి..." భయం భయంగా నిన్పించాయి సీత మాటలు.

ఒక్క ఉదుటున అమ్మ మంచం దగ్గరకు వెళ్ళాను. అమ్మ మగతలాంటి నిద్రలో వుంది.

"అమ్మా... అమ్మా..." పిలిచాను. పలక లేదు. ఒంటి మీద చెయ్యి వేసి కుదుపుతూ పిలిచాను. కొంచెం పెద్దగా కళ్ళు తెరచి ఏదో మాట్లాడబోయింది. కానీ మాట పెగిలి రాలేదు. కొన్ని క్షణాలు అలాగే చూచి కళ్ళు మూసుకొంది.

జ్వరంతో ఒళ్ళు కాగిపోతోంది.

వణికించే చలిలాంటి భయం నన్నావరించింది.

"రాత్రి చాలాసేపటివరకు నేను మెలకువగానే వున్నాను. కాళ్ళు పీక్కుపోతున్నాయన్నారు. పిసుకుతానంటే — నీవు కాళ్ళు పట్టడమేమిటంటూ వద్దన్నారు. నేనే బలవంతం చేసి కొబ్బరి నూనె రాచాను. పాపం ఎంత బాధపడ్డారో. అయినా మిమ్మల్ని లేపవద్దన్నారు. రాత్రి ఒంటి గంటకు కొంచెంగా నిద్రపట్టిందిలా వుంది... ఆ నిద్రలో కూడా ఏవో పలవరిస్తూనే వున్నారు..." సీత చెపుతూన్న మాటలు వింటుంటే నా మనసు ఆలోచనారహితమయింది.

"ఓ అరగంట నుండి ఆమెగారి స్థితి చూస్తే భయంగా వుంది. వెంటనే ప్రయాణానికి ఏర్పాటుచేయండి" అంది సీత.

బయట వర్షం ఆగిపోయి వుంది. ఆకాశం మాత్రం మేఘావృతమయ్యే వుంది.. అప్పుడో చినుకు అప్పుడో చినుకు రాలుతోంది.

బయట కొచ్చి రఘురాం వాళ్ళు వున్న టెంట్స్ కేసి బయలుదేరాను. చీకటిగా వుంది. కనులు పొడుచుకున్నా ఏమీ కనపడడం లేదు. కొంచెం దూరం వెళ్ళి 'రంగయ్యా!' అంటూ పెద్దగా కేకవేశాను.

"బాబూ!" జవాబు వచ్చింది.

రంగయ్య వచ్చి "ఇదేమిటయ్యా, ఇంతటి చీకటిలో" అన్నాడు.

"అమ్మకు ఒంట్లో బాగాలేదు. వెంటనే రఘురాంను, వ్యాన్ డ్రైవర్‌ను పిలుచుకొనిరా."

"అమ్మగారికా! అయ్యో, మీరు పదండి. వెంటనే వాళ్ళను పిలుచుకొస్తాను."

రంగయ్య వెళ్ళాడు.

తిరిగి వచ్చేసరికి సీత వరండాలో నిలబడి వుంది. చేతిలో లష్టరు లాంపుతో చీకటిలో వస్తోన్న నాకు వెలుగు కన్పించటానికి లాంతరు నెత్తిపట్టుకొని వుంది.

మరో పదిహేనునిమిషాలలో రఘురాం, డ్రైవరు, మరికొందరు ఆఫీస్ స్టాఫ్ వచ్చారు.

వెంటనే ప్రాజెక్టు హాస్పిటలుకు వెళ్ళాలి. ఈ చీకటిలో డ్రైవ్ చేయగలవా?" ప్రశ్నించాను డ్రైవర్ని.

"చేస్తాను సార్!" అన్నాడు.

వాన్‌లో నేను, రఘురాం, సీత, రంగయ్య బయలుదేరాం. అమ్మను మధ్య సీటులో బెడ్డు పై పడుకోపెట్టాము. సీత ఆమెను ఆనుకొని కూర్చొంది. అరగంటలో అంతా సిద్ధమై బయలుదేరాము.

వ్యాన్‌ను జాగ్రత్తగా, చిన్నగా నడుపుతున్నాడు డ్రైవరు.

# మానవ కాలుష్యం




ఆ మహానగరంలోకి రైలు మీద ప్రయాణం చేస్తూ,
చూస్తే, గోడల నిండా కనిపించే వివాదాల
రాతలు నా చూపుల్ని ఆపుచేసి, ఏవో నల్లని కిరణాల్ని
నా మీదికి విసురుతూ వుంటాయి! మసి బొగ్గుతో
రాసిన ఆ రాతలు నా మనసు మీదికి బదిలీ అవుతుంటాయి!

రైలు స్టేషనులో వచ్చే పోయే స్త్రీ పురుషుల రాపిడి
చూస్తే, 'ఇది మన లోకమేనా క్రిక్కిరిసి
క్రిక్కిరియకుండా తప్పించుకుపోయే ఆకారాల నుంచి
వేడి నిట్టూర్పులూ జలుబూ దగ్గూ గురగరలూ
ఎలా గంతులేస్తున్నాయో' అని విస్తుపోయి, పరుగెడతాము!

స్టేషన్ వెయిటింగు రూము టాయిలెట్ వైపు నడిస్తే,
ఎంత సువాసనల సబ్బులు అరుగుతున్నా,
ఎంతగా నాఫ్తలీను వుండలు కరుగుతున్నా, ఏదో
మాటల్లో చెప్పలేక, వెనక్కు వచ్చేస్తాము!

నల్లని తారు రోడ్డు మీద లాలాజలం బొట్లు బొట్లుగా
రాలుతూంటే, సందేహిస్తూ నడుస్తాము!
జరదా పాన్ పిప్పిని మోస్తూ ఎర్రగా చూసే
కాంక్రీటు తొట్టి నన్ను హెచ్చరిస్తుంది,
'దారి తప్పిపోకుమా అసలే ఇది మయసభ' అంటూ!

మహానగరం వద్ద సెలవు తీసుకుని, మామూలు పట్టణం
చేరుకుంటాము, పది రోజుల తరవాత!
స్టేషనులో దిగి, ఆవలి ప్లాటు ఫారం మీదికి వెడుతూంటే,
రైలు పట్టాలు చెడ్డీ విప్పుకుని, నన్ను భయపెడతాయి!

— డాక్టర్ మిరియాల రామకృష్ణ

వర్షం మూలంగా దారంతా ఛిద్రంగా వుంది. పైగా చీకటే ఒకటి రెండు చోట్ల దారి కడ్డంగా ఏవో చెట్లు విరిగి పడిపోయాయి. అటువంటి చోట్ల రఘురాం, రంగయ్య, డ్రైవరు దిగి వాటిని పక్కకు లాగి దారి చేశారు. ఈ అడ్డంకుల మూలంగా ప్రయాణం ఆలస్యమయింది. తెలవారుతుండగా ప్రాజెక్టు డిస్పెన్సరికి చేరి, డాక్టర్ని నిద్ర లేపాము.

డాక్టరు అమ్మను పరీక్ష చేసి, ఏవో ఇంజెక్షన్లు ఇచ్చారు. అమ్మతో పాటు సీతా డిస్పెన్సరీలోనే వుండి పోయింది.

"అమ్మ పరిస్థితిని గురించి" ప్రశ్నించాను డాక్టర్ని.

ఆందోళనగా వున్న నా మోములోకి సాలోచనగా చూసి "ఏమీ అర్థం కావటం లేదు. బి.పి. చాలా తక్కువగా వుంది. ఇంజెక్షన్లు ఇచ్చాను. రెస్పాన్సు రావచ్చు. మరో రెండు గంటల తరువాత ఒక నిర్ణయానికి రాగలను" అన్నాడు.

ఆయన మాటలు నాలో ఆందోళనను ఎక్కువ చేశాయి.

"మీరు కంగారు పడకండి. మరేం లేదు, పెద్ద వయసు కదా"

డాక్టరు గారి మాటలు వృత్తిపరమైన ధైర్య వచనాలని అర్థమయిపోయింది.

అమ్మ మంచం ప్రక్కనే కూర్చొని వున్న సీత మోము పీక్కుని పోయి వుంది. తొమ్మిది గంటల కల్లా ఆఫీస్ స్టాఫ్ చాలా మంది వచ్చారు అమ్మను చూడడానికి. నర్సులు వాళ్ళ నందరిని 'రోగికి గాలి కావాలి' అంటూ పంపించి వేస్తున్నారు.

అనుకొన్న దాని కంటే కొంచెం ఆలస్యంగా ఇంజెక్షన్సుకు రెస్పాన్సు వచ్చింది. పది గంటలకు అమ్మ కనులు తెరచి చూసింది.

"మరేం లేదు. మీకు నీరసం ఎక్కువై స్పృహ తప్పింది. హాస్పిటల్‌కు తీసుకొని వచ్చాం" చెపుతోంది సీత.

అమ్మ కొంచెం కదలి, లేవటానికి ప్రయత్నించింది.

"కదలకండి, మీకు పూర్తి విశ్రాంతి కావాలి" అన్నారు డాక్టరు.

అమ్మ నా కేసి, సీత కేసి మార్చి మార్చి చూసింది. అమ్మ అలా చూస్తున్నప్పుడు నా మోములో ఎలాంటి ఆందోళనా లేనట్లు కన్పించడానికి ప్రయత్నించాను.

"మీరు మొహాలైనా కడుక్కున్నట్లు లేదు కదూ. నాకేం పరవాలేదు. మీరు వెళ్ళి స్నానాలు చేసి..." ఆయాసంతో అమ్మ మాట్లాడలేకపోయింది.

డాక్టరు గదిలోకి వచ్చి ఆయనతో మాట్లాడాను.

"మరో గంటలో కావలసిన 'ఇన్వెస్టిగేషన్స్' పూర్తి అవుతాయి. ఈలోగా మీరు బంగళాకు వెళ్ళి రండి" అన్నారాయన.

బంగళాకు వచ్చాను. రంగయ్య వేడినీళ్ళు కాచి నా కోసం ఎదురుచూస్తున్నాడు. స్నానం ముగించాను. అలసి పోయినట్లు నిస్సారంగా వుంది. పడక కుర్చీలో అలా కూలబడిపోయాను.

"అయ్యగారూ! టిఫిన్ తెచ్చాను!"

"టిఫినా!"

"అవునండి. మీరు రాత్రి కూడా భోజనం చేయలేదట. వేడి నీళ్ళు పెట్టి, టిఫెను, కాఫీ తెచ్చి రెడీగా వుంచమని నన్ను ప్రొద్దునే పంపారు సీతమ్మగారు!"

నిన్నటి నుండి సీత కూడా ఏమీ తినలేదనే విషయం స్ఫురించింది. "రంగయ్యా హాస్పిటల్‌కు వెళ్ళి అమ్మ దగ్గర నీవుండి, సీతను నాళ్ళింటికి పంపు. ఈ లోగా నే వస్తాను" అని రంగయ్యను పంపివేశాను.

* * *

నేను పంపిన తంతిని మూడవ నాడందుకొన్న బాబాయి పునులూరు నుండి నాల్గవ నాటికల్లా మార్కోడు గుట్ట వచ్చిపడ్డారు.

వస్తూనే మగతగా పడి వున్న అమ్మను చూసి కన్నీటిలో మునిగిపోయారు. అప్పటికి అమ్మ స్థితి ఇలా వుంది అని చెప్పటానికి వీలు కాకుండా వుంది. కొన్ని గంటలు స్పృహలో వుంటుంది, మరి కొన్ని గంటలు మగతలో వుంటుంది. డాక్టరు గారు మందులు, ఇంజక్షన్‌లూ వాడుతూ వున్నారు. మరి అవన్నీ ఏమౌతున్నాయో, ఆయన మౌనంగా వుంటున్నారు తప్ప ఏమీ మాట్లాడడం లేదు.

"నాయనా! ఇక్కడొద్దు . పెద్దాసుపత్రికి తీసికెళదాం" అన్నారు బాబాయి. బాబాయి అనే వరకు నాకా విషయం తోచలేదెందుకో.

డాక్టరుగారితో ప్రస్తావించాను.

"నేనూ అదే విషయం చెపుదామనుకుంటున్నాను. అక్కడైతే వసుపాయా లెక్కువ. స్పెషలిస్టు వుంటారు" అన్నారు డాక్టరు.

బాబాయి వచ్చిన సాయంత్రం అమ్మ కనులు తెరచి బాబాయిని చూసి మౌనంగా కళ్ళ నీళ్ళు పెట్టుకొంది.

"ఏముంది వదినా! ఏదో కొంచెం సుస్తీ. మనం పెద్దాసుపత్రికి వెళదాం. రేపీ పాటికి సులువిస్తుంది" ధైర్యం చెప్పాడు బాబాయి.

అమ్మ అతి కష్టం మీద మాట్లాడింది.

"వద్దయ్యా! మన వూరు వెళదాం"

"అలాగే, కొంచెం నెమ్మదించగానే అలాగే వెళదాం"

"నాకు నెమ్మదించడం... ప్చ్" అమ్మ ఏదో చెప్పాలని ప్రయత్నించి, మళ్ళీ ఎందుకో విరమించి కనులు మూసికొంది.

మరునాటి ఉదయం ఎనిమిది గంటలకల్లా ప్రయాణానికి సిద్ధమయ్యాం. దూర మైనప్పటికీ జనరల్ హాస్పిటల్‌కే వెళ్ళాలని నిర్ణయించాము. అమ్మ ప్రయాణ బడలిక తట్టుకోవడానికి, ఏవో ఇంజెక్షన్లు ఇచ్చారు డాక్టరు గారు. ఏవో కొన్ని మందులు కూడా తీసుకొచ్చాడు బాబాయి డాక్టరు గారి వద్ద దారి మధ్యలో వాడడానికి.

కారులో వెనుక సీటులో అమ్మను పడుకోపెట్టడానికి వీలుగా ఏర్పాట్లు చేసి బయలుదేరబోతుండగా "సీత ఏది?" అని ప్రశ్నించింది అమ్మ.

మేము బయలుదేరపోయే సమయానికి సీత వుంటే బావుణ్ణు అనుకొంటూ వున్నాను నేను కూడా.

రంగయ్య సీత కోసం వెళ్ళాడు.

"మనం వెళుతున్నామని తెలిసి వుండదు" అంది అమ్మ.

8-30 గంటల కల్లా మనం బయలుదేరాలి. ఆ పై మంచిది కాదు. రాహుకాలం వస్తుంది" అన్నారు బాబాయి.

సీత కోసం వెళ్ళిన రంగయ్య తిరిగి రాలేదు.

"సీతెవరు?" బాబాయి ప్రశ్నించారు.

"అమ్మ స్నేహితురాలు" అన్నాను.

రంగయ్య రాక కోసం అసహనంగా ఎదురుచూస్తున్నాం.

"సీత రాలేదా?" అమ్మ ప్రశ్నలో వేదన లాంటి ధ్వని.

"అబ్బాయి కబురంపాడు. వస్తూ వుండాలి" అంటున్నాడు బాబాయి అమ్మ దగ్గరగా వెళ్ళి.

"కృష్ణమూర్తీ! ఒక్కసారి నీవు వెళ్ళి నేను రమ్మన్నానని చెప్పు నాయనా సీతతో"

"అలాగే" అంటూ బయలుదేరబోయాడు బాబాయి.

అమ్మ మాట శిరోధార్యం బాబాయికు. ఆయనలా పెరిగాడు. అమ్మ తన 15వ ఏట అత్తవారింట అడుగుపెట్టే నాటికి బాబాయి 7 ఏళ్ళ వాడట. ఒక తల్లి వెంట బిడ్డలా, పెద్దక్క వెంట చిన్న తమ్ముడిలా అమ్మ దగ్గర పెరిగాడాయన.

మా నాన్నగారి మాట సుగ్రీవాజ్ఞ బాబాయికి- అమ్మ చెబుతూ వుండేది. "ఆయనగారి ఎదుటేనాడయినా తల ఎత్తి మాట్లాడి ఎరుగునా మా కృష్ణమూర్తి! సాక్షాత్తూ లక్ష్మణస్వామి మా కృష్ణమూర్తి" అనేది అమ్మ.

సీత కోసం బయలుదేరిన బాబాయిని ఆపాను. "మీవెళ్ళటం ఏమిటి బాబాయి. కాకుంటే మరొకరిని పంపిద్దాం" అంటూ.

అంతలో రంగయ్య వచ్చాడు.

వస్తూనే నన్ను ప్రక్కకు పిలిచి "సీతమ్మ గారు కనపడలేదు బాబూ! వీర నారాయణగారు మళ్ళీ తాగినట్టున్నారు. నానా గొడవగా వుంది ఇల్లంతా" అన్నాడు.

"సీత కనపడకపోవడం ఏమిటి?"

"ఆరి అక్కగారిని అడిగాను... ఆమెగారూ చెప్పారు కాదు. కిటికీలో నుండి చూసి 'సీత లేదు' అనేసి వెళ్ళిపోయారు లోనికి.

ఆశ్చర్యం వేసింది. అనుమానమూ వేసింది. వీర నారాయణ మీద కోపం పెల్లుబికింది.

కిరాతకుడు!

"నేనొస్తాను! వెళదాం పద!" అన్నాను రంగయ్యతో.

"వద్దండి" వారించాడు రంగయ్య.


"కాదు రంగయ్యా! సీతను చూడకుండా అమ్మను బయలుదేరతీయటం సాధ్యం కాదు"

"అయినా సరే... బాబూ! నా మాట వినండి. మీరు అక్కడికి వద్దు" రంగయ్య ఏదో సంశయిస్తున్నాడు.

"అసలు విషయం ఏమిటి" అన్నట్లు చూశాను రంగయ్య కేసి.

వీరనారాయణ గారి పెద్ద పిల్లవాడు వీధి మలుపుల్లో కన్పిస్తే అడిగాను.

"సీత పిన్నిని కొట్టి గదిలో తాళం వేశాడు నాన్న అమ్మనూకొట్టాడు-" అని

ఏడుస్తూ చెప్పింది అబ్బాయి. ఇలాంటి పరిస్థితిలో మీరెళ్ళడం మంచిది కాదు. పైగా తాగి తాండవ మాడుతూ ఇంట్లోనే వున్నాడు వీర నారాయణ'' అన్నాడు రంగయ్య.

కోపంతో నిలువెల్లా కంపించి పోయాను అవతల ''ప్రయాణపు తొందర'' వేగిర పెడుతోంది.

''సీత రాలేదమ్మా! ఏదో పని తొందరలో వుందిట'' చాల మామూలుగా చెప్పాను అమ్మతో

''సీత రాలేదా!'' అమ్మ మాటలు గొణిగినట్లు నిస్సహాయంగాను, మ్మ లేనట్లునూ వున్నాయి.

బయలు దేర మన్నట్లు డ్రైవరుకు సౌంజ్ఞ చేసాను. సీత కనబడకుండా బయలు దేరడం అమ్మ కెంతో వెలితిగా వున్నట్లనిపించింది. గత మూడు దినాలుగా అమ్మ మంచాన్ని అంటి పెట్టుకొని రాత్రిం బవళ్ళు వుండి పోయిన సీతకు అమ్మను మాడకుండా తీసికొని వెళ్ళడం న్యాయమని పించలేదు. సీత ఈ మూడు దినాలలో వాడి పసనై పోయింది. ఆ పెదవులపై దరహాసాన్ని మాకు ధైర్యంగా కన్పించటం కోసం నిలపెట్టుకొని వుండి పోయింది. అంతే! అక్కడి నుండి స్పృహలో వున్న వేళ అమ్మ బలవంతచేయటాన వెళ్ళింది. ఇంటికి అమ్మను వదలి.

స్నేహానికి వయోభేదాలతో నిమిత్తం లేదనటానికి అమ్మ సీతలే ఉదాహరణలు. వాళ్ళ మధ్య స్నేహం, ఆదరాభిమానలు ఈనాటివి కాదేమో అనిపించింది నాకు. ఏనాటి జన్మాంతరాల మిగిలి పోయి ఈ జన్మలో మళ్ళీ పోల్చుకొని పెనవేసి కొన్నవేమో అన్పించింది.

*　　　　*　　　　*　　　　*

ఏకాదశి పర్వదినాన తెలతెల వారు తుండగా చెంత కూర్చొని అమ్మతో బుట్టు 'భోజి' మామయ్య గజేంద్ర మోక్షం పారాయణ ముగిస్తూ వుండగా ఆ రాత్రి తెల్లవార్లూ తనచుట్టూ మూగి వున్న తన బంధుశ్రేణినంతా చివరి క్షణంలో ఒక్కసారి తేరపార చూసి తన అరవయేళ్ళ జీవిత యాత్రనుఒక్క దీర్ఘ నిశ్వాసంతో పరిసమాప్తం చేసికొని దాటిపోయింది అమ్మ.

గొల్లు మన్నారంతా!

బాబాయి ''వదినా'' అంటూ కుమిలి పోతూ, నేలబటి దొర్లి పోయారు. ఆయన్ను పట్టుకోవడం కష్టమై పోయింది అక్కడి వారికి. భోజి మామయ్య తెల్లని గుడ్డను నిలువెల్లాకప్పి తల వైపు దీపపు ప్రమిది వుంచి ''వెళ్ళి పోయింది అక్క... వెళ్ళి పోయింది.'' అంటూ బావురు మన్నారు.

నేనిందంతా గమనిస్తున్నానో లేదో... అక్కడ ఏం జరుగుతున్నదో... ఏమో అచేతనంగా సర్వమూ స్తంభించి పోయినట్లుంది నాకు.

అయినా ఆ దీపం వెలిగించాను. అయి పోయింది. అంతా తెల్ల వారి పోయింది. తెల్ల వారే సరికి పుసులూరులో వున్న ఆ బాల గోపాలం సముద్రంలా పొంగి మాయింటి ముందున్నారు.

''దొడ్డయిల్లాలు! తన కాలాన్ని చెల్లించుకొని వెళ్ళి పోయింది'' అంటున్నారు.

''ముక్కోటికి శాంతమ్మక్కయ్య వస్తుంది వస్తుంది అనుకొన్నాము. ఇలా వస్తుంది అనుకోలేదు'' వాపోతోంది సావిత్రి పిన్ని.

''నా కళ్ళ ముందు కాపరానికొచ్చింది. ఈ యింటికి గంపెడు దుఃఖాన్ని కడుపులో దాచుకొని ఈ యింటి గౌరవాన్ని తల దాల్చి బతికింది. నాలాంటి వాళ్ళంతా యింతటి ఆయుష్షు పోసి కొని బతుకుతుండగా... తాను దాటి పోయింది-'' అంటూ 90 ఏళ్ళ వృద్ధు వియ్యమ్మ చిననాయనమ్మ కళ్ళ నీళ్ళు పెట్టుకొంటోంది.


పెద్ద అరుగు మీద గోడకు వాలి పోయిన నా కక్కడి దృశ్యాలు కన్పించడం మాని వేశాయి. కనుల ముందు గతంలోని స్మృతులూ, రూపాలు, సంఘటనలు దృశ్య మౌతున్నాయి.

నా మూడు సంవత్సరాల నాటి బాల్యం,

దురదృష్టం నాన్నను తీసుకొని పోగా పుట్టింటి వారు రమ్మని పిలిచినా కాదని పుసులూరి లోనే వుండి పోయింది అమ్మ. అదంరికీ తలలోని నాలుకలా మెసలుతూ పసి కందునైనా నా పై ప్రాణాన్ని పెట్టుకొని జీవితాన్ని నెట్టు తీయటానికే సిద్దపడింది. బాబాయి అమ్మకు పెద్ద కొడుకులా చిన్న తమ్ముడిలా బాసటగా నిలిచాడు.

అమ్మనిత్తైక లక్ష్యం... నా భవిష్యత్తు!

లోకనాథం మాష్టారి వీధి బడికి పంపడానికి స్నానం చేయించి, బట్టలు వేసి, నొసట

# భవిష్యత్ నిర్ణయ కేంద్రము

మూడు దశాబ్దముల అనుభవముతో, 16000 మంది పైన జాతకుల సంతృప్తితో నడపబడుచున్న ఈ కేంద్రమునకు మీ పుట్టుక తేదీ పంపి మీ విద్య, వృత్తి, వివాహ, జీవిత అభివృద్ధి, బిడ్డలు, ఆర్థికత్వము, వ్యాపారము, రాజకీయము, ఆరోగ్యము, ఆయువు మొదలగు వివరములు పొందండి. వివరములు తెలుగు లేక ఇంగ్లీషులలో జపాను సంఖ్యా శాస్త్రము, అమెరికా సంఖ్యా జ్యోతిష పమ్మేళనా శాస్త్రము, మన జ్యోతిష శాస్త్రముల ననుసరించియు, ఈ కేంద్ర అనుభవములను బట్టియు పంపబడును. ప్రతి వారికి తదుపరి ఉత్తర ప్రత్యుత్తరములకు నిర్ణీత సంఖ్య తెల్పబడును. విషయ వివరణ ఈ క్రింద నుదహరించిన రేట్లనుబట్టి మనియార్డరుగాని, బ్యాంక్ డ్రాఫ్టు రూపములోగాని డైరెక్టర్ గారి పేరుతో పంపగోరెదము.


వివరములు

| | | | |
|---|---|---|---|
| 1) జీవిత కాల భవిష్యత్ | Rs.25-00 | 5) వివాహ కాలము | Rs.10-00 |
| 2) వ్యాపారాభివృద్ధి | Rs.25-00 | 6) రాజకీయాభివృద్ధి | Rs.10-00 |
| 3) దశాబ్ద జాతక వివరణ | Rs.15-00 | 7) 3 ప్రశ్నలు | Rs.5-00 |
| 4) ఒక సం. నెలవారీ వివరణ | Rs.10-00 | | |

వ్యక్తులు కలిసిగాని, పోస్టుద్వారాగాని సంప్రదించండి.

డైరెక్టర్: యస్.ఆర్. మోహనరావు B.Sc.(Ag)

భవిష్యత్ నిర్ణయ కేంద్రము, సీతారామపురం, 33-14-12/F విజయవాడ - 520 004.




తిలకం దిద్ది, చేతికి పలక యిచ్చి అలా నా మోము కేసి చూస్తూ వుండి పోయేది అమ్మ, సజలాలయిన తన కళ్ళతో–

ఆనాటి ఆమె తీపికల ఉజ్వల భవిష్యత్తు! నన్ను బడిలో దించి రావడానికి ఎత్తుకొని బాబాయి తీసుకొని వెళుతూ వుంటుంటే "నాయినా! కృష్ణ మూర్తీ, కొట్టవద్దని మాస్టారికి చెప్పు... జాగ్రత్త... వాడసలే దడుసు కొంటాడు... మాస్టారికి చెప్పు..." అంటూ ఎలుగెత్తిన అమ్మ.

హైస్కూలు చదువుకు రోజూ ప్రక్కనున్న పెదనందిపాడు వెళ్ళి వస్తున్న రోజులలో, సాయంత్రం నేను తిరిగి వచ్చే వేళకు చెరువు మరగొమ్ము దగ్గరకు మా బాబాయిని ఎదురుపంపి, తాను పెద్ద అరుగు ప్రక్కన నిలచి, నా రాక కోసం నిరీక్షించిన అమ్మ!

నా కాలికి ఎదురు దెబ్బ తగిలినా విలవిల లాడిన అమ్మ! తన మనసు, కర్మ బుద్ధి ఆశలు, ఆశయాలు, ఈషణ, ప్రాణం సర్వమూ నాకై భద్ర పరచి, నెచ్చించిన అమ్మ ఏది... ఎక్కడ ఏమై పోయింది? అంతటి జీవితేచ్ఛ ఏమయి పోయినట్లు!

తోట పొలంలో రెండు చింతల మధ్య పేర్చబడిన కట్టెలలో కట్టెపోయింది. కట్టెలానే కాలిపోయింది.

ఆ మహత్తరమైన వ్యక్తి మా మధ్య నుండి మళ్ళీ కన్పించనంత దూరం తరలిపోయింది. నిస్సహాయంగా, అచేతనంగా మిగిలిపోయామంతా!

"లే! నాయనా! జీవన లీల అంటే. ఇది సృష్టి ధర్మం జాతస్య మరణం ధృవం. ఇది ఆగని, ఆగకూడని జీవన కార్యక్రమం. పోయినవారి కోసం నిరంతరం దుఃఖించి ప్రయోజనం లేదు. పండిన ఆకులు ఒకటి తరువాత మరొకటి...... అంతే!"

ఒంటరిగా తోట పొలంలో జమ్మిచెట్టు కింద కూర్చొని వున్న నాతో అన్నారు 'భోజి' మామయ్య.

ఆనాటికి అమ్మ పోయి పదమూడు రోజులు. కర్మకాండ అంతా పూర్తయింది. బంధువులంతా ఎటు వారటు వెళ్ళిపోయారు. ఇంట్లో నేను, బాబాయి, పిన్ని మాత్రమే మిగిలాం! ఇల్లంతా బావురు మన్నట్లుంది. దేవుని గదిలో వెలిగే ఆ చిన్ని దీపాన్ని చూస్తుంటే, దాని ముందు కూర్చొని సన్నగా ఏదో పాడుకొంటూ దీపారాధన చేసుకొనే అమ్మ కన్పించినట్లున్న... భ్రాంతి! పెరటిలోకి వెళితే అమ్మను జ్ఞాపకం చేసే తులసి కోట! తోట్ల పొలం దగ్గర కొస్తే పాలేరు" లక్ష్మడు అమ్మను తలచుకొని చేయెత్తి దండం పెట్టటం... ఎక్కడ చూచినా అమ్మను గురించిన ప్రసంగం... ఆమె జ్ఞాపకాలు.

అమ్మ లేని ఆ వూరును నేనెరుగను!

అమ్మ లేని ఆ వూరును భరించలేకపోయాను.

"బాబాయ్! మార్కోడు వెళతాను-" అన్నాను.

"సెలవు యింకా వుంది కదూ!"

"ఉంది... కాని నేనిక్కడ వుండ లేకపోతున్నాను. సెలవు రద్దు చేసుకొని వెళ్ళాలనుకొంటున్నాను."

"అక్కడా వుండలేనేమో! పోనీ మరో చోటకు బదిలీ చేయించుకో"

"లేదు బాబాయి...... నేను కోరుకునే కర్తవ్యాలలో –ఆ మార్కోడు ప్రాజెక్టు నిర్వహణ ఒకటి. అక్కడికే వెళతాను."

బాబాయి కాదనలేదు.

మరునాడే ప్రయాణ మయ్యాను. బాబాయి నాతో బయలుదేరారు. పెదనంది పాడు బస్సు వరకూ వస్తారనుకొన్నాను. గుంటూరు వరకూ వచ్చారు.

స్టేషన్‌లో, "నాకూ టికెట్టు కొను-" అన్నారు.

కించిదాశ్చర్యంగా చూశాను.

"అవును... నేనూ వస్తున్నాను- నీతో!'

"పొలం పనుల రోజులు కదా...

"అవును చాలా ముఖ్యమైన పనులున్నాయి... కాని అంతటి కంటే ఎక్కువ కర్తవ్యాన్ని మిగిల్చిపోయింది. మీ అమ్మ..."

"ఏమిటి?" అన్నట్లు చూచాను.

"ఆ సీత ఎవరో... మీ అమ్మకు బహిర్ ప్రాణం, ఆ అమ్మాయికి కన్పించి కృతజ్ఞతలు చెప్పుకోవాలి"

గుచ్చుకున్న జ్ఞాపకం వచ్చింది సీత!

అమ్మకు అప్తురాలు! అమ్మ విశ్వక్షమిణ పట్ల మార్కోడులో తల్లడిల్లేది ఆమే! అమ్మ స్మృతి... సీత రూపం మెదిలాయి మనసులో.

భుజం మీద చేయి వేసి బాబాయి చెప్పారు.

"జనరల్ హాస్పటల్‌లో మీ అమ్మను చేర్పించిన నాటి రాత్రి... ఏవో మందుల కంటూ నీవు బయటకు వెళ్ళావు. మీ అమ్మకు కొద్దిగా స్పృహ వచ్చింది. ఆ కొద్ది క్షణాలలో మీ అమ్మ సీతను గురించి చెప్పింది."

"ఏమని?"

"చెప్పిన మాటలూ వాడిన భాష చాలా తక్కువే... కాని! ఆ సీత తనకూ.. మనకూ..... జన్మ జన్మల బంధువన్నట్లు చెప్పింది. అంతకంటే మరెంతో ధ్వనించింది మీ అమ్మ. అందుకు ఆ అమ్మాయిని చూడాలని...... ఆమెతో మాట్లాడాలని బయలుదేరాను-" అన్నారు బాబాయి.

రైలు కింకా టైముంది. ఆలోచించాను.

బాబాయి రావడం వలన లేనిపోని అలజడేమో! సీత నా బంగళాకు రావడం...... లేక మేము వాళ్ళింటికి వెళ్ళటం పట్ల నీర నారాయణ ఎలా ప్రవర్తిస్తాడో! అయినా అమ్మతోటిదే సీత— అమ్మ లేదు...... సీతా లేనట్లే...... అనిపించింది.

"సీతతో మాట్లాడవలసినదేముంది బాబాయ్?" ప్రశ్నించాను.

"ఆమెకు కనీసం కృతజ్ఞతైనా చెప్పుకోవాలి."

"సీతకు కృతజ్ఞతేగా... ఎప్పుడో, ఎక్కడో సీత నాకు తటస్థ పడితే పడవచ్చు... అప్పుడు నేనే చెపుతాను...... లేకుంటే జవాను రంగయ్యతో కబురంపుతాను; చాలు ఇందు నిమిత్తం నీవు రావటం అనవసరం......"

బాబాయి తెల్లబోయారు.!

"అదేమిటి రా నాయినా! మీ అమ్మకు అంతటి ఆత్మీయురాలు ఆమె నలా అంటిపెట్టుకొని అంతటి సేవ చేసింది... ఆ అమ్మాయి మనకిక ఏమీ కాదు... 'లేదు' అనుకోవటం న్యాయమా......" అన్నారు.

"అమ్మకు...... నీకు తెలియని విషయాలు కొన్ని వున్నాయి... మనం చెప్పుకోవాలనుకొనే కృతజ్ఞత ఆమెకు కంటకంగా పరిణమించే ప్రమాదముంది—" అంటూ ఆకాశ రామన్న పిటీషను అప్పటి సంఘటనల గురించి క్లుప్తంగా చెప్పి - ఆ నేపథ్యంలో బాబాయి తన ప్రయాణం విరమించటం మంచిదన్నాను.

మౌనంగా వుండిపోయారు బాబాయి.

ఎలాగైతేనేం అతి కష్టం మీద బాబాయిని వెనక్కు ప్రయాణం చేయించగల్గాను. తిరిగి వెళుతోన్న బాబాయి మోములో 'సీత పట్ల కృతజ్ఞతా భారాన్ని తీర్చుకోలేక పోతున్నామనే "అసంతృప్తి" కనిపించింది.

*   *   *

'మార్కోడు'కు తిరిగి వచ్చానన్న మాటే కాని బంగళాలో క్షణం వుండలేక పోయాను. అక్కడి ప్రతి వస్తువూ అమ్మను జ్ఞాపకం చేశాయి. ఆఫీసుకు వెళ్ళి ఫైళ్ళలో తల దూర్చి నన్ను వెంటాడుతున్న జ్ఞాపకాల ఏకాంతాన్ని నెట్టి వేయటానికి ప్రయత్నించాను.

ఆఫీసు మేనేజరు రంగనాథం వచ్చి అమ్మపోయినందుకు విచారాన్ని వెలిబుచ్చారు. అలాగే ఒక్కరొక్కరే ఆఫీసు స్టాఫ్, సబ్ డివిజనల్ ఆఫీసర్లు... సెక్షన్ ఆఫీసర్లు.

రాత్రి చీకటి పడే వరకు ఆఫీసులో వుండిపోయి బంగళాకు తిరిగి వచ్చాను. వరండాలో వున్న రంగయ్య ఎదురొచ్చి, చిన్న గొంతుకతో "బాబుగారూ సాయంత్రం ఆరు గంటల కవగా సీతమ్మగారు వచ్చి, మీ కోసం కాచుకొని కూర్చొన్నారు..." అన్నాడు.

"సీత వచ్చిందా!"

ఏదో అర్థం కాని వివరిత భావంతో త్రుళ్ళుపడ్డాను. నాకాళ్ళా వరండాలోనే ఆగిపోయాయి. సీత వున్న హాలులోకి పోలేనేమో అనిపించింది. సీత రాకుండా వుంటే - కనీసం ఒకటి రెండు రోజుల తర్వాత వచ్చి వుంటే బాగుండేది అనిపించింది. అమ్మ లేకుండా సీతనే నాడూ నేను చూడ లేదు. అమ్మ నీడ వంటి వుండే సీత, ఈనాడు ఒంటరిగా...... ఆమెతో నేనేమి మాట్లాడేటట్లు మనసు విషాదంగా త్రొక్కిసలాడింది.

భోజనం కారియర్ తెస్తానంటూ వెళ్లాడు రంగయ్య. హాలులోకి అడుగు పెట్టాను. అక్కడ చిరు చీకటిగా వుంది. లైటు స్విచ్ వేశాను. టేబుల్ ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చొని, టేబుల్ పై తల ఆన్చి కూర్చొని వున్న సీత లైటు వెల్గ్గానే తల ఎత్తి నన్ను చూసి లేచి అలాగే నా మొహంలోకి వెర్రిగా చూస్తూ వుండిపోయింది.

సీత నెలా పలుకరించాలో... ఏమనాలో అర్థం కాలేదు నాకు.నాకు తెలియకుండానే నా కంఠం రుద్ధమయింది.

అలా చూస్తున్న ఆమె కనులు సజలాలయ్యాయి. కన్నీటితో నిండిపోయాయి. వర్షింప నున్న మేఘాలయి... మరు క్షణంలో సీతే వర్షిస్తున్న మేఘ మయింది. వస్తున్న దుఃఖాన్ని, ఉద్వేగాన్ని ఆపుకోలేక, వెక్కి వెక్కి కుర్చీలో కూలబడిపోయింది.

నాకు... సీతకు మధ్య వుండే అమ్మ ఆ క్షణాన్నే మమ్మల్ని ఒంటరిగా వదలివేసి వెళ్ళిపోయినట్లనిపించింది.

నాకూ దుఃఖం కట్టలు తెంచుకొంది.

కొన్ని క్షణాల తరువాత తేరుకొన్నాను. సీతను ఓదార్చాను "అమ్మ చాలా యోగ్యురాలు... చాలా గొప్ప ఆదర్శమైన జీవితాన్ని గడిపింది. తన బాధ్యతలను సక్రమంగా తీర్చుకొని దాటిపోయింది-" అన్నాను.

సీత పమిట చెరగుతో కన్నీళ్ళు తుడుచుకొని లేచి నిలువ బడింది. ఆమె కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయి. మొహమంతా పీక్కుపోయి నీరసంగా వుంది.

"ఆమె గారు పోతారనుకోలేదు...... ఆత్మబలంతో మరికొన్నాళ్ళుంటారను కొన్నాను—...... కాని యిప్పుడనిపిస్తోంది తాను పోతాననే విషయం ఆమె గారికి ముందే తెలుసునుకొంటాను... తాను తీర్చుకోవలసిన బాధ్యతలు మిగిలిపోతున్నట్లు బాధగా మాట్లాడారు......" అంది సీత.

సీత కేసి కొంచెం విస్మయంగా చూశాను.

"అవును... మీ గురించే... వారు బాధపడేవారు-"

"నా గురించా......? ఎందుకు... నా పట్ల అమ్మగా కొన్ని జన్మల పెట్టు తన బాధ్యతలను నెరవేర్చుకొంది. నాన్నో వ్యక్తిగా సంఘంలో గౌరవ ప్రతిపత్తులతో జీవించటానికి కావలసిన యోగ్యతలను సాధించి పెట్టారు. ఆ బాధ్యతా నిర్వహణలో తన్ను తానే మరచి, అలసి పోయారామె—"

"కాని......" సీత తల ఎత్తి నావైపోకసారి చూచింది. నేనూ చూశాను. తన దృష్టిని తిప్పేసుకొంటూ-

"పని ధ్యాసలో పడితే వేళకు తిండి మరచిపోతారు మీరు,

"మీకు చన్నీళ్ళు పడవు,

ఉప్పు కారాలతో నిండి వుండే హోటలు భోజనం చేయలేరు మీరు-

మీకుగా ఏదీ కావాలని కోరుకోవటానికి మొహమాటపడ్తారు. అనుక్షణం మీ అవసరాలను కనిపెట్టి తీర్చగలవారేరీ?

ఉద్యోగ బాధ్యతలతో సతమతమై ఏ అర్ధరాత్రికో- అపరాత్రికో అలసిపోయి తిరిగి వచ్చే మీకు తియ్యటి మమతతో ఆదరించి అలసట తీర్చేదెవరు?

'మీకు నేనున్నాను' అంటూ ఓ మధుర దరహాసాన్ని అందించే తోడేది మీకు?–

ఇదే మీ అమ్మగారి బాధ!"

సీత మాట్లాడడం ఆపివేసింది. సీతకేసి చూచాను. పైట చెరగును పూర్తిగా కప్పుకొని ఒదిగి నిలబడి వుంది సీత.

"అమ్మ నా గురించి ఇంత చెప్పిందా!"

"అవును చెప్పారు. ఇంకా ఎంతో చెప్పారు నాతో... కానీ ఏం ప్రయోజనం! వేటిని నిర్వర్తించలేని అనర్హురాలితో చెప్పారు"

సీత గొంతు విషాదంతో బొంగురు పోయింది.

ఆమె కనుల నుండి టపటప మంటూ కన్నీటి బొట్లు రాలిపోయాయి.

"ఆలస్యమయింది, వస్తాను" బయలుదేరింది సీత.

ఎందుకో సీతను మరి కొంచెం సేపు ఆగమందామనుకొన్నాను.

కాని సీత వెళ్ళిపోయింది.

రంగయ్య వచ్చాడు క్యారియరు తీసికొని.

"అమ్మగారి చీరె అమ్మాయిగారి దగ్గరే వుండిపోయిందట, ఇచ్చారు" అంటూ ఓ ప్యాకెట్టు ఇచ్చాడు.

ప్యాకెట్టు విప్పాను. కర్ణువిపెట్టు ఎర్రచీరె!

"గూడెం దేవాలయం"లో సీత కట్టుకొన్న చీరె.

* * * * *


సీతకు అమ్మకు మధ్య పెరిగిన పరిచయం, వారి మధ్య నెలకొన్న రాగానురాగాలు, సీతకు ఇచ్చిన చనువు, స్థానము, సీత అమ్మ ఎడల ప్రదర్శించిన తీరు తెన్నులు, అన్నింటిని సమీక్షించి సింహావలోకనం చేసికొన్నాను. నేటి వరకు నేను గుర్తించలేనిదేదో స్ఫురించింది. ఆ సంఘటన వెనకాల అమ్మ అంతరంగం... ఆమె నా కోసం అనుభవించిన వ్యథ అర్థమయ్యాయి.


నా ప్రమేయం లేకుండానే నా ఆలోచన నిండా 'సీత' నిండిపోయింది. అలాకాదు, నా ఆలోచనలలోకి సీతను నింపిపోయింది అమ్మ.

"పోనీ... నెలకింతని జీతమివ్వండి... జీవితాంతం మీ ఇంట్లో భోజనం చేస్తూ మీ ఇంటిలోనే వంట చేస్తూ వుండిపోతాను" అందోమారు సీత అమ్మతో.

ఆ మాటల వెనకాల వున్న మమతతో కూడిన విజ్ఞాపనను గుర్తింపలేకపోయాను - ఆనాడు.

"ఓ తియ్యటి మాటనూ ఓ మధుర దరహాసాన్నీ అందించే తోడెవ్వరు మీకు..."






అని ప్రశ్నించింది ఈనాడు.

దాటిపోయిన అమ్మ ఆత్మబలం, సీత అంతః కరణమ్ము వశ పరచుకొని జయించాయి.

ఒక నిర్ణయానికొచ్చాను.

*   *   *   *   *

మూడవ నాటికల్లా 'పిన్ని', 'భోజి' మామయ్యలతో ఉరుకులు పరుగులుగా వచ్చి వాలారు బాబాయి.

"మరోమారు మార్కొడు ప్రయాణం వుంటుందనుకోలేదు. నీ జాబు చూసి ఎంత సంబరపడిపోయామో" అన్నారు బాబాయి.

పిన్ని తృప్తిగా నా మోము కేసి చూసి "మంచిది నాయనా... చివరకు ఓ మంచి నిర్ణయం చేశావు" అంది.

రాత్రి పొద్దుపోయేవరకు బాబాయి, భోజి మామయ్య, పిన్ని తర్జన, భర్జనలు చేశారు.

"అబ్బాయి మాటలను బట్టి చూస్తే... అంతా సుభావంగా వున్నట్టే తోస్తోంది. కనీసం ఆ అమ్మాయితోనైనా సూటిగా మాట్లాడినట్టు లేదు... పోనీ ఆ అమ్మాయికి కబురెట్టి చూస్తేనో..." అన్నారు బాబాయి.

"అదేమిటండి... కబురెట్టడం లాంటిది జరిగితే వాళ్ళ బావకో... అక్కయ్యకో అయితే బాగుంటుంది!" అంది పిన్ని.

"అలా కాదు... కృష్ణా! మనమే వారింటికి వెళదాం! అది సాంప్రదాయం... పద్ధతిను!" అన్నారు మామయ్య.

"అవును. అదే బాగుంటుంది" అనుకొన్నారు.

ఉదయాన్నే దుర్ముహూర్తం వెళ్ళగానే సీతా వాళ్ళింటికి వెళ్ళటానికి నిర్ణయం జరిగింది.

"రంగయ్యా! ఉదయం నీవు ఇక్కడకు రావటానికి పూర్వమే ఓ సారి సీతమ్మ వాళ్ళ బావగారితో ఇంజనీరుగారి బాబాయి, పిన్ని, మామయ్యగారు వాళ్ళింటికి 8 గంటలకు వస్తున్నట్టు చెప్పిరా!" అన్నారు బాబాయి.

"అలాగే బాబూ!" అన్నాడు రంగయ్య.

తెల్లవారుజామునే లేచారు పిన్నివాళ్ళు. ఎవరో తరుముకొస్తున్నట్టు స్నానాలు ముగించారు.

"లేలే... నీవూ స్నానం ముగించు" అంది పిన్ని.

"ఏమిటమ్మా... ఎవరో తరుముకొస్తున్నట్లు- ఈ హడావుడి"


# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.

## నెం. 1422

## మచిలీపట్నం - 521 001

కృష్ణాజిల్లాలో రైతాంగం, చేనేత పనివారు, ఉద్యోగులు, బలహీనవర్గములవారు పరపతి పొందుతున్న బృహత్తర సహకార సంస్థ
1. డిపాజిట్లపై యితర బ్యాంకులకన్న 1/2% అధిక వడ్డీని పొందండి. 2. డిపాజిట్లపై ఇన్సూరెన్సు రక్షణ కల్పించబడినది. ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌వారి పరిమితులకు లోబడి. 3. రిటైర్ అయిన ఉద్యోగులకు, రిటైర్ కాబోయేవారికి, వ్యవసాయదారులకు, వ్యాపారస్తులకు మరియు ఇతరులకు ఎన్నో ఆకర్షణీయమైన పథకాలు కలవు.

మరియు ఆడిట్ క్లాసిఫికేషనులో 'ఎ' క్లాసు పొందిన బ్యాంకు

## రేపటి కోసం నేడు పొదుపు చేయండి!

కృష్ణాజిల్లాలో 49 బ్రాంచీలు కలవు

సేవింగ్స్ అకౌంటుపై 5 1/2 శాతం, కరెంటు అకౌంటుపై 1/2 శాతం వడ్డీ లభించును

డిపాజిట్లపై అమలులో వున్న వడ్డీ రేట్లు:

| | |
|---|---|
| 46 రోజుల నుండి 1 సం. లోపు | 8 1/2% |
| 1 సం. నుండి 2 సం. లోపు | 9 1/2% |
| 2 సంవత్సరములు అంతకు పైబడి | 10 1/2% |

వివరములకు సమీపము నందు గల మా బ్రాంచి మేనేజరును సంప్రదించండి

రాజీవ్ శర్మ, ఐ.ఎ.ఎస్.,
కలెక్టరు/చైర్మన్

గారపాటి గంగారావు, బి.ఎ.బి.ఎస్., ఐ.డి.ఎ.పి.ఎ. (జపాన్)
జనరల్ మేనేజర్

"అంతేలేరా! ఈ సుఖదుఃఖాలు, శుభాశుభాలు తరుముకొస్తున్నట్లే వస్తాయి" అన్నారు భోజి మామయ్య. ఆయనగారప్పటికే స్నానం, జపం ముగించి సిద్ధంగా వున్నారు.

లేచి పండ్లు తోముకొనే ప్రయత్నంలో వున్నాను.

తెల తెలవారుతోంది.

రంగయ్య ఆదుర్దాగా వచ్చాడు.

"చాలా అన్యాయం జరిగిపోయింది బాబూ! వీరనారాయణ గారి ఆడారు పోయారు" అన్నాడు.

అంతా నిర్విణ్ణులమయ్యాం.

"నారాయణ! నారాయణ!" అన్నారు భోజి మామయ్య.

"మూడు రోజుల నుంచీ బరువుగానే వుందంట. డాక్టరుగారు మందులు వాడినా లాభం లేకపోయింది. రాత్రి రెండు గంటలకు ప్రాణం పోయిందట" భారంగా చెప్పాడు రంగయ్య.

బాబాయి, పిన్ని బిక్క మొహాలతో వుండిపోయారు.

నా ఆలోచనలు సీత మీదకు వెళ్ళాయి. 'సీత ఎంతటి దురదృష్టవంతురాలు!'

"పాపం! ఈ కష్ట సమయంలో... నా అన్నవారెవరైనా వున్నారో లేరో... అలా వెళ్ళి వద్దాం" అంటూ మామయ్య, బాబాయి రంగయ్యను తీసికొని వెళ్ళారు.

ఆ స్థితిలో సీతను చూడలేననిపించింది. ఇంటి వద్దే ఆగిపోయాను. మరో గంట తరువాత మామయ్య తిరిగి వచ్చారు.

"అసలే ఆమెది అంతంత మాత్రం ఆరోగ్యంట. దానికి తోడు ఆరునెలలుగా గుండె సెరిగిపోయిందట. పాపం అంతా పసి కూనలు... గీ మంటున్నారు. అయ్యవారి నట్టిల్లులా వుంది ఆ ఇల్లు. ఆ శవాన్నైనా బయటకు పంపగలడో... లేడో ఆ ఆసామి..." అన్నారు మామయ్య.

ఆఫీసు మేనేజరు రంగనాథం గారి కోసం కబురెట్టాను.

వచ్చారాయన.

"ఇటువంటి సమయాలలో వారి నాదుకోవటానికి ఏదైనా డబ్బు మంజూరు చేయవచ్చునా?"

"లేదండి... ప్రభుత్వోద్యోగి మరణిస్తే ఆ కుటుంబానికి ఇవ్వవచ్చు కాని... కుటుంబ సభ్యులు పోతే అలాంటి సదుపాయం లేదు" అన్నాడాయన.

మరిప్పుడెలా?

"పాపం! కష్టంలో వున్నాడు... ఎలాగో ఆదుకోవాలి గదండి. ఆఫీసు స్టాఫంతా చందాలు వేసికొని జరగవలసిన కర్మకాండ జరిపిస్తాం!" అన్నాడు రంగనాథం.

"అయితే... ఇదిగోండి... మీరక్కడ వుండి పూర్తి చేయించండి" నా వంతుగా రెండు వందల రూపాయిలు తీసి ఇచ్చాను.

మధ్యాహ్నం రెండు గంటలకు అన్నీ ముగింపు చేయించి వచ్చారు బాబాయి.

"ఈ రోజు వాళ్ళింటికి ఓ శుభం కోసం వెళ్ళాలనుకొన్నాం... కాని మరెందుకో వెళ్ళ వలసి వచ్చింది... ప్చ్!" బాధపడ్డారు బాబాయి.

"అంతేరా! కృష్ణా! విధి బహు విచిత్రమైంది" వ్యాఖ్యానించారు మామయ్య.

"అయిదుగురో... ఆరుగురో పిల్లలు... దిక్కులేని పక్షుల్లా ఒకటే ఏడుపు... వాళ్ళను సముదాయించుకోలేక సతమతమౌతోంది సీత. ఇక ఆ దౌర్భాగ్యుడు... భర్త గుండెలు పగిలేలా ఒకటే రోదన"

వీరనారాయణ భార్య మరణం పట్ల రోదించాడా! దౌర్భాగ్యుడు... కాదు కఠినుడు. ఆమె మరణానికి సగం కారణం అతడే అనిపించింది.

మూడవ రోజు ఆఫీసులో "ఆఫీసు వాళ్ళు వసూలు చేసినదంతా ఆరు వందల దాకా అయింది సార్" అన్నారు రంగనాథం గారు.

"మరేమైనా తక్కువయింది..."

"లేదండి... మిగిలినదంతా వీర నారాయణకు ఇచ్చాం"

నాల్గవనాడు సాయంత్రం పది, పదిహేను రోజులు సెలవు కావాలంటూ వచ్చి కలిసాడు వీరనారాయణ. ఆఫీసులో వీరనారాయణను చూడడం ఇది రెండవసారి. అతనంటే అసహ్యం పేరుకుపోయింది నాలో.

"నమస్కారం సార్!" అన్నాడు వస్తూనే చేతులెత్తి.

క్రిందటి సారీ ఇలాగే చేతులెత్తి నమస్కరించాడు. అమాయకుడనుకున్నాను. వయ వంచకుడని తేలిపోయింది.

మౌనంగా అతని సెలవు దరఖాస్తుపై మంజూరు చేసినట్లు వ్రాసి ట్రేలో పడవేసి ఫైల్సులోకి తలదూర్చాను. అతనితో మాట్లాడడం నాకిష్టం లేదు. అలా మౌనంగా వుండిపోతే, అతడే తిరిగిపోతాడని నా భావం.

కాని అతడు తిరిగి వెళ్ళిపోలేదు.

అతడక్కడున్న ప్రతిక్షణం నా మీద ఓ సాంఘిక బాధ్యతను మోపుతోంది. అతడు వెళ్ళిపోతే బాగుణ్ను!

అతను కదలలేదు.

తలెత్తి చూశాను, అతని కళ్ళవెంట ధారాపాతంగా కన్నీళ్ళు. మనిషి పీక్కుపోయి, రూపే మారిపోయి వున్నాడు.

గంభీరంగా వుండలేకపోయాను.

అతనిపట్ల నా భావాలేవైనా... కష్టాలలో వున్నాడు. సాటి మనిషి. అంతే కాదు.. సీత అక్కకు భర్త!

"అయాం వెరీ సారి... వీరనారాయణా... మకు కలిగిన కష్టానికి చాలా విచారిస్తున్నాను. మనం చేయగల్గింది ఏముంది... అంతా..." ఇంకా ఏదో అనబోయాను.

"మా దురదృష్టం మాది... కానీ మీరు ఈ కష్ట సమయంలో చేసిన మేలు మరచిపోలేను... సార్!" అన్నాడు.

"అబ్బే... మేము చేసిందేముంది!"

"అలా అనకండి... చాలా చేశారు... మీ బాబాయిగారు అక్కడ వుండి సర్వమూ నిర్వహించారు. నన్నెంతో వూరడించి ధైర్యం చెప్పారు. ఆ రోజు మా యింటికి పెద్ద దిక్కైనారు" అంటూ బాబాయిపట్ల ఎంతో మర్యాదగా మాట్లాడాడు వీరనారాయణ.

వీరనారాయణ పట్ల నాకున్న వ్యతిరేక భావం పల్చబడిపోయింది. అతనికి కృతజ్ఞత తెలుసు!

మరోమారు తన కృతజ్ఞతలు చెప్పుకొని సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు వీర నారాయణ.

* * *

"మేమిక్కడ ఇంకా ఎందుకు... మరి కొన్ని దినాల తర్వాత మరో మారు వస్తాము" అన్నారు బాబాయి, భోజి మామయ్య.


"మీ ఇష్టం" అన్నాను.

ఆ మరునాటికి వాళ్ళ తిరుగు ప్రయాణం నిశ్చయమయింది.

"ఓసారి ఆ అమ్మాయిని పలకరించి, పరామర్శించి వస్తాను" అంటూ పిన్ని రంగయ్యను తీసుకొని సీత దగ్గరకు వెళ్ళింది.

పిన్ని సీత వద్దకు కేవలం పరామర్శకు వెళ్ళింది అని నేననుకోలేదు.

* * *





మొదటిసారిగా రెండు సంవత్సరాల క్రితం నేను మార్కొండు వచ్చిన నాటి నాలోని ఉత్సాహం, దీక్ష సడలిపోయాయి. ఎంత సహజమైనా 'అమ్మ' మరణం నన్ను కుదిపి వేసినా...

సీతను నా అంతరంగంలో ప్రవేశ పెట్టింది అమ్మ. సీత నాలో ఎన్నెన్నో ఆశల మణి దీపాలను వెలిగించింది.

కాని సీత నిర్ణయం నన్ను చీకటిలో నిలిపివేసింది.

"దిక్కు లేని ఈ అయిదుగురు పిల్లల్ని ఏం చేయమంటారు? తల్లి కోసం కళ్ళు కాయలు కాచేటట్లే ఈ పసికందుల్ని వదలి నిర్దాక్షిణ్యంగా ఎలా వారికి దూరంగా జరిగిపోను?" అని కన్నీళ్ళు పెట్టుకొందిట సీత సిన్నితో

"ఆ పిల్లలే కాదు.. ఈ సీతా దురదృష్టవంతురాలే... అదృష్టం తనకు తానై దగ్గరకు వచ్చిన నాడే ఇలా జరగాలా...!" అని నిట్టూర్చింది సిన్ని.

బాబాయి, భోజి మామయ్య, సిన్ని వెళ్ళిపోయారు. తిరిగి వెళ్ళిపోయే ముందు సిన్ని సీత పట్ల కొంచెం నిరస భావాన్ని వెలిపుచ్చింది. మా అంతటి వారు కోరినప్పుడు సీత త్యాగం పేరిట కాదనడం సిన్నికి తృప్తి నివ్వలేదు.

సీత 'తృణీకరించింది' అని సిన్ని భావించింది.

కాని... నాకా భావన లేదు. నాకు సీత తెలుసు; సీత మనసు తెలుసు. ఆమెలోని సౌజన్యమూర్తి తెలుసు.

సీత ఆ పసి కూనల జాలి కౌగిళ్ళలో కరిగిపోయి తన్నూ తన భవిష్యత్తునూ వాళ్ళ కర్పించుకొంది. మరేం చేయగలదు?

ఇకదంతే! సీత ఏమౌతుంది? ఆమె భవిష్యత్తేమిటి...? ఏమీ ఆలోచించలేక పోయాను.

చివరిసారి సీత నన్ను కలిసినప్పుడు అమ్మ జ్ఞాపక చిహ్నంగా అమ్మ ఫోటో ఒకటి అడిగినట్లు గుర్తు. అమ్మ ఫోటో ఒకదానిని అమ్మ కంచి పట్టు చీరతో పాటు రంగయ్య కిచ్చి సీతకు పంపాను.

ఇహ నాకు మార్కొండుతో పని లేదు. ఆ ప్రాజెక్టును నా నేతృత్వ పర్యవేక్షణలో పూర్తి చేయించగలననే విశ్వాసం విచిత్రంగా నా నుండి తొలగిపోయింది. అక్కడిక నా నునికే నాకు బాధగా వుంది.

దురాశాపరుడయిన జూదరి, గెలుచుకొంది కాక పెట్టుబడి కూడా పోగొట్టు కున్నట్టు, నాలోని ఉత్సాహం మొదలంటా నశించిపోయింది.

చీఫ్ ఇంజనీర్ గారిని కలుసుకొని మార్కొండు నుంచి బదిలీ యివ్వమని అడగడానికి హైదరాబాద్ వెళ్ళాను. ఆయన చాలా బిజీగా వున్నారు. రాత్రి పది గంటలకు కానీ దొరికారు కాదు. అదీ బంగళాలో...

నా మానసిక స్థితిని గూర్చి చెప్పకొని తక్షణమే బదిలీ కావాలన్నాను.

ఆయన అవునూ అనలేదు. కాదూ అనలేదు. ప్రశాంతమైన తన దృక్కులను నాపై సారించి-

"మూర్తీ! మనం ఇంజనీర్లం... నిరంతరాన్వేషణ, కృషి, పట్టుదల — వీటి మీదనే మన మనస్సులు లగ్నమవ్వాలి. మనం గడపవలసినది వ్యక్తిపరమైన జీవితం కాదు. సంఘ పరమైన జీవితం; సుఖ దుఃఖాలు మన వ్యక్తి గతానికే పరిమితం కావాలి. రేపు జీవిత సంధ్యలో నిలబడి 'మనం తోటి వారి కోసం ఏమి చేశాము' అని ప్రశ్నించుకుంటే కనీసం మనకైనా తృప్తికరమైన సమాధానం కావాలి కదూ!" అన్నారు.

చీఫ్ ఇంజనీర్‌గారి మాటలు నాలో కరిగిపోతున్న చైతన్యాన్ని మళ్ళీ పునర్జీవింప జేశాయి.

"మనం దేని నుంచీ పారిపోకూడదు. ముఖ్యంగా మన విధి నిర్వహణ నుంచీ... అలా పారిపోవడం మొదలయితే.. అసంతృప్తి... ఓటమి మనలను వెంటాడుతాయి"

ఆయన నాకు 'గీతాబోధ' చేశారనిపించింది.

మౌనంగా ఆయనకేసి చూస్తూ వుండిపోయాను.

ఆయన నా మోములో ఏమి చూశారో తృప్తిగా నావైపే చూస్తూ వుండిపోయారు కొన్ని క్షణాలు.

తెల్లవారు ఝామున ఫ్లయిట్‌లో ఆయన విదేశాలకు ప్రభుత్వం వారి పనుపున ప్రయాణమయి వెళ్ళారు. నేను ఏరోడ్రోముకు వెళ్ళి, ఓ పూల మాలను వేసి అందరితో పాటు వీడ్కోలు చెప్పాను. విమానం ఎక్కబోతూ నాకేసి నవ్వుతూ చూశారాయన.

ఆ కనులలో ఎంతటి వెలుగు.

ఏరోడ్రోము నుంచి హోటల్ గదికి వెళ్ళి మార్కొండు తిరుగు ప్రయాణానికి సామాన్లు సర్దుకుంటున్నాను.. అశనిపాతంలా రేడియో వార్త వచ్చింది... చీఫ్ ఇంజనీర్‌గారెక్కిన విమానం ఆకాశంలో విస్ఫోటించుకొని కూలిపోయిందట. ప్రయాణీకు లందరూ మరణించారు.

దిగ్భ్రాంతితో నిశ్చేష్టుడనయ్యాను. రెండు గంటల క్రితం నిలువెల్లా కన్పించిన ఆ నవ్వు మోము. త్రుటిలో మాసిపోయిందా!

* * *

మార్కొండు తిరిగి వచ్చేశాను. జీపు తీసికొని ప్రాజెక్టంతా కలయ తిరిగాను. ఆ కారడవినీ, మిట్ట పల్లాలనూ ఒడ్డొరిసి పారే ఆ నదీమ తల్లినీ, శోభాయమానమైన ఆ ప్రకృతినీ చూస్తూ, పక్షుల కిలకిలా రావాలు వింటూ, నా విధి నిర్వహణలో మునిగి పోయాను.

అగాధమైన లోయల్లో నిర్ఝరులై కొదమ సింహాల్లా దుమికే ఆ జల పాతాలలో కలసి పోయాను.

ఆ తరువాత 'సీత' నా స్మృతి పథంలో ఏనాడో క్షణ కాలమే మెదిలేది.. అదీ ఓ స్మృతిగా ఓ కథగా

(సమాప్తం)